بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్
**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

*Weekly* **BADAR**
**Qadian**

www.akhbarbadrqadian.in

సంపుటి: **8**
సంచిక : **10-11**
వార్షిక చందా 600/-రూ॥

**09-16 మార్చి 2023 క్రీ, శ. 16-23 షహబాన్ 1444 హి,ఖ. 09-16 అమాన్ 1402 హి, శ.**

**పవిత్ర ఖుర్ఆన్ బోధనలు**

وَآخَرِينَ مِنْهُمْ لَمَّا يَلْحَقُوا بِهِمْ ۚ وَهُوَ الْعَزِيزُ الْحَكِيمُ ○ ذٰلِكَ فَضْلُ اللّٰهِ يُؤْتِيهِ مَنْ يَشَاءُ ۚ وَاللّٰهُ ذُو الْفَضْلِ الْعَظِيمِ ○ (سورة جمعہ:4تا5)

**అనువాదం:** వారిలో నుండే ఇంత వరకు వారితో కలియని ఇతరుల వైపు కూడ (ఇతనిని పంపును) అతడు శక్తి మంతుడు. వివేక వంతుడు. ఇది అల్లాహ్ అనుగ్రహము. దానిని అతడు కోరినవానికి ప్రసాదించును. అల్లాహ్ చాలా గొప్ప అనుగ్రహము గలవాడు. (జుమా 4-5)

**అహ్మదియ్యా వార్తలు**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ۔

## అహ్మదియ్యా జమాఅత్ యొక్క పది బైఅత్ నిబంధనలు

### బైఅత్ నిబంధనలు

**1.** సమాధి అయ్యే వరకు 'షిర్క్' (అల్లాహ్‌కు భాగస్వాములు చేయుట) నుండి దూరముగా నుందునని బైఅత్ చేసిన వాడు ప్రతిజ్ఞ చేయవలెను.

**2.** అబద్ధము, వ్యభిచారము, చెడుచూపు, ప్రతి దుష్కార్యము, దౌర్జన్యము, అన్యాయము, అవినీతి, ఉపద్రవము, ఎదురు తిరుగుదనము, ప్రతి వ్యసనము మొదలగు దుష్కార్యములకు దూరముండి కామోద్రేకాలకు లొంగక వుండును.

**3.** అల్లాహ్ అతని ప్రవక్త ఆదేశాల మేరకు క్రమబద్ధముగా ఐదు సమయముల ప్రార్థనలు (నమాజ్) సలుపును. సాధ్యమైనంత వరకు తహజ్జుద్ ప్రార్థన సలుపుటకు, నబియే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పై దురూద్ పంపుటకు, ప్రతి రోజు తమ పాపముల క్షమాపణ యాచించుటకు, సంసిద్ధుడై సహృదయముతో అల్లాహ్ వరములను స్మరించుచు, ప్రశంసించుచు, స్తుతించుచు ప్రతి రోజును గడుపును.

**4.** అల్లాహ్ ప్రాణులకు సాధారణముగా, ముస్లిములను ప్రత్యేకముగా కామోద్రేకములకు లోనై నాలుకతో గాని, చేతులతో గాని, మరే విధముగా గాని పీడించదు.

**5.** సుఖ దు:ఖాలలో, ఇబ్బందులలో, సౌభాగ్యములో ఆపదలలో గాని, జీవిత ఒడుదొడుకులలో గాని, అల్లాహ్‌నే నమ్ముకొని అతని ఇష్టానుసారము జీవించును. అతని మార్గము నందు అవమానము, కష్ట నష్టములకు సిద్ధమైవుండి, ఆపదలు సంభవించినపుడు వెనుకాడక ముందుకు సాగును.

**6.** ఇస్లాం విరుద్ధ ఆచార వ్యవహారములకు దూరముగా నుండి పవిత్ర ఖురాన్ ఆదేశాలను పూర్తిగా పాటించును. అల్లాహ్ ప్రవక్త ఆదేశాలను తమ జీవిత సూత్రాలుగా చేసికొనును.

**7.** అహంకారము, గర్వమును పూర్తిగా వీడి, వినయ విధేయత, సత్ప్రవర్తన, సహనము దీనత్వమునవలంభించి జీవించును.

**8.** తమ ప్రాణము, సంతతి, సంపత్తి, ప్రీతి పాత్రుల కంటే ధర్మమును, ధర్మ గౌరవ మర్యాదలను ఎక్కువగా అభిమానించును.

**9.** అల్లాహ్ ప్రీతి కొరకు, అల్లాహ్ సృష్టించిన ప్రాణుల ఎడల సానుభూతి కలిగి వుండును. అల్లాహ్ ప్రసాదించిన బహుమతుల, శక్తుల ద్వారా సాధ్యమైనంత వరకు మానవాళికి లాభము చేకూర్చును.

**10.** కేవలము అల్లాహ్ ప్రీతి కొరకు నాతో సోదర భావము కలిగి మరణించు వరకు వినయ విధేయతను ప్రదర్శించును. ఈ బాంధవ్యము ఇతర బంధాలలో కానరాని విధముగా ఉన్నత స్థాయి నందుకొని వుండును.

( ఇష్తిహార్ తక్మీలె తబ్లీఘ్, 12 జనవరి 1889 క్రీ.శ )

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## విషయ సూచిక


| అంశం: | పుట |
|---|---|
| బైఅత్ నిబంధనలు | 01 |
| సంపాదకీయం | 02 |
| జుమా ప్రసంగం | 03 |
| హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవిత చరిత్ర, దేవునిపై గల నమ్మకం మరియు దుఆల ఆమోదిత దర్పణంలో. | 10 |
| హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యత, పవిత్ర ఖుర్ఆన్ ఆధారముగా. | 15 |


## ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి అసాధారణమైన ప్రేమాభిమానాలు:

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి అందరి కంటే ఎక్కువ అభిమాని. హుజూర్ (అ)కు తమ ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ ముసఫ్తా సల్లల్లాహు అలైహి వసల్లం గారి పట్ల ఉన్నటు వంటి ప్రేమాభిమానాలకు ఉదాహరణలు గత 1400ల సంవత్సరంలో మరెక్కడ కూడ మనకు కనిపించవు.

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ఉపన్యాసాలలో, రచనలలో, పద్యాలలో , గధ్యాలలో, వారి ప్రతి కదలికలో, వారి ప్రతి వ్యవహారంలో, వారి మాటలలో, వారి చేతలలో, వారి కూర్చోవడంలో, వారి నిలబడడంలో, వారి అన్నపానియాల సేకరణలో, వారి మేల్కొవడం, నిద్రించడంలో, వారి ప్రతి అక్షరంలో, వారి ప్రతి పదాలలో నుండి మనకు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పట్ల ఉన్న ప్రేమకు చెందిన సువాసనయే వస్తుంది.

తమ ప్రియతమ నాయకుని పట్ల ఉన్న ప్రేమను హుజూర్ (అ) ఇలా తెలిపారు.

వ జికురుల్ ముస్తఫా రూహున్ లి ఖల్బి
వ సార లిముహ్‌జతి మిస్‌ల త్తఅమీ

అనగా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి జ్ఞాపకం నా మనస్సు యొక్క అంతర్మకం. వారి స్మరణ నా అహారం. ఇవి లేకుండా నేను ప్రాణాలతో ఉండలేను.

యా హిబ్బి ఇన్నక ఖద్ దఖల్‌త ముహబ్బతన్
ఫీ ముహ్‌జతీ వ మదారి కీ వ జనానీ

అనగా ఓనా ప్రియతమ నాయకుడా! ఓనా అభిమానమా! అభిమానం ప్రకారంగా చూసినచో మీరు నా శరీరంలో, నా ప్రాణంలో కలిసిపోయారు. నా ప్రాణాలలో, నా ఆలోచనలలో, నా మనస్సులో కేవలం నీవు మాత్రమే ఉన్నావు.

మిన్ జిక్‌రి వజ్‌హిక యా హదీఖత బహజతీ
లం అఖుల్ ఫీ లహ్‌జిన్ వ్వలా ఫీ ఆని

అనగా: ఓ నా సంతోషమా! ఆనందమైన తోట నీ జ్ఞాపకంతో ఒక్క క్షణం, ఒక్కసారి కూడ ఖాళిగా లేదు.

శ్రోతలారా! ప్రవక్తలు అతిశయోక్తిగా మాట్లాడరు. ఇది ఖచ్చితమైన నిజం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎన్నడు కూడ ఒక్క క్షణం కోసం కూడ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జ్ఞాపకంను విడవలేదు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మంనకు ప్రపంచంపై ఆధిక్యతను చేకూర్చు డ్యూటి ఉన్న వారు, అందుకోసం ఆ మార్గంలో తమ సర్వస్వంను అర్పించిన వారు, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానంను, వారి జ్ఞాపకంను ఎలా మర్చి పోగలరు?. హుజూర్ (అ) మరల ఇలా తెలిపారు.

ఇన్ని అమూతు వలా తమూతు ముహబ్బతీ
యుద్‌రా బిజిక్‌రిక ఫీ త్తురాబి నిదాయీ.

అనగా :నేను ఒక రోజు మరణిస్తాను. కాని నా ప్రేమ మాత్రం ఎన్నడు మరణించదు. నేను చనిపోయిన తరువాత కూడ నా సమాధిలోని మట్టి నుండి కూడ నీపై ఉన్న ప్రేమ పిలుపులు వెలువడుతూనే ఉంటాయి.

ఫార్సీ పద్యపు అనువాదం:

నా తల అహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పాదాల దూళికి అంకితం. నా మనస్సు అనుక్షణం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు త్యాగమవుతుంది. వారి మార్గంలోనే నా ప్రతీ అణువణువు కూడ అంకితం. ఎందుకనగా నేను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అంతర్గత సౌందర్యాన్ని చూశాను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రేమాభిమానాలలో, విధేయతలో అంకితమైపోయారు. ఈ కారణం చేతనే వారి (అ) ఆగమనంను ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆగమనంగా పేర్కొనడం జరిగింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

"ఒకవేళ ఎవరైన పరాయి వ్యక్తి వచ్చినచో పౌరుషం పొడుచుక వస్తుంది. కాని వారే స్వయముగా వచ్చినచో మరి ఇంకా పౌరుషం ఎందుకు?. దీని ఉదాహరణ ఎలా ఉన్నదనగా, ఒక వ్యక్తి ఒక అద్దంలో తన ముఖమును చూసుకున్నప్పుడు అతని ప్రక్కన అతని భార్య ఉన్నచో ఆమే ఆ అద్దములో కనిపించే ముఖమును చూసి పరదాను వేసుకుంటుందా?. అతడు పరాయి పురుషుడు అనే భావన ఆ మహిళకు కల్గుతుందా?. అందుకే పరదాను ధరించాలని భావిస్తుందా?. లేక పరాయి పురుషుడు తన ఇంటికి వచ్చాడని, తన భార్యను చూస్తున్నాడని ఆ భర్తకు పౌరుషం పొడుచుకు వస్తుందా?. రాదు. అలా ఎన్నడు భావించదు. ఎందుకనగా ఆ అద్దంలో ఆ భార్యభర్తల రూపాలే ప్రతిబింబాలుగా కనిపిస్తుంటాయి. ఆ ప్రతిబింభాలను ఎవ్వరు కూడ పరాయి రూపాలుగా, వ్యక్తులుగా భావించరు. వారిలో ఎలాంటి మార్పు ఉండదు.

మసీహ్ మౌవూద్ ఆగమనం కూడ ఇలాగే ఉంటుంది. వారు పరాయి వ్యక్తి కాదు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు భిన్నమైన వ్యక్తి ఏ మాత్రం కాదు. ఎలాంటి నూతన బోధనలను, ఎలాంటి నూతన ధర్మశాస్త్రాన్ని వారు తీసుకొని రాలేదు. నిజానికి చెప్పదలచినచో వారు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి ప్రతిరూపంగా వచ్చారు. కావున వారి ఆగమనం హుజూర్ (స) ఆగమనంగానే భావించవచ్చును. ఈ కోణంలో వారి అవతరణ వలన ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎలాంటి పౌరుషం కలుగదు. పైగా హుజూర్ (స) వారిని తమతో కలుపుకున్నారు. కావున వారు నా సమాధిలో సమాధి చేయబడుతారు అనే వాక్యములోని ఆంతర్యం కూడ ఇదే. ఈ విషయం పరస్పర సమ్మేళనంను గూర్చి తెల్పుతుంది. "

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 281, ప్రచురణ ఖాదియాన్ 2003)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ పద్యములో ఈ విధముగా తెలిపారు:

స అద్‌ఖులు మిన్ ఇష్‌ఖీ బిరవ్‌జతి ఖబ్‌రిహీ
వమా తఅలము హాజ స్సిర్ర మా తారికల్ హుదా

అనగా నేను నా అమితమైన అభిమానపు శుభముల వలన ఆధ్యాత్మిక పరంగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమాధిలో ప్రవేశించాను. కాని ఓ మార్గదర్శకపు శత్రువులారా! నీకు ఈ రహస్యమును గూర్చి ఏ మాత్రం తెలియదు.

శ్రోతలారా! సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అమితమైన ప్రేమాభిమానాలను కనబర్చినారు. అంతేగాకా తమ జమాఅత్ సభ్యులకు కూడ స్వచ్ఛమైన అభిమానాన్ని పెంచుకోవాలని బోధించారు. హుజూర్ (అ) గారు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని స్వచ్ఛతతో అనుసరించినప్పుడే మోక్షం లభిస్తుందని తెలిపారు. కేవలం ఒకసారి కాకుండా పదే పదే ఈ విషయాన్ని గూర్చి గుర్తుచేస్తూ వచ్చారు. తమకు లభించిన ఈ స్థాయి, కీర్తి ప్రశంసలన్నియు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుసరణ వలనే లభించాయని, తమ వద్ద ఉన్న ఏదియును తమది కాదని అవి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్ల గారివే అని కూడ తెలిపారు.

(మన్సూర్ అహ్మద్ మస్రూరు గారు, సంపాదకులు బదర్ వార పత్రిక)

# జుమా ప్రసంగము

**అల్లాహ్ తాలా ఆర్థిక త్యాగాలకు ఎంతటి ప్రాధాన్యతను కల్పించినాడనగా, దేవుని ప్రీతిని పొందునదే నిజమైన పుణ్యకార్యమనబడును. దేవుని ప్రీతిని పోందుటకే వాటిని ఆచరించవలెను. తమ ప్రియమైన వస్తువులను అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు మరియు మానవ జాతి పట్ల సానుభూతిని పొందుటకు ఖర్చుచేసిప్పుడే అవి సత్కార్యములుగా పరిగణించబడుతాయి.**

**తహ్‌రీకే వఖ్ఫే జదీద్ యొక్క 65వ సంవత్సరపు మధ్య కాలంలో అహ్మదియ్య జమాఅత్ సభ్యులు తమ వంతుగా ఒకకోటి ఇరవై రెండు లక్షల పదిహేను వేల ఫౌండ్ల త్యాగాన్ని సమర్పించారు.**

**అల్లాహ్ తాలా మార్గంలో తమ ప్రియమైన సంపదయే ఆమోదించబడుతుంది.**

**బిట్‌కాయిన్ వ్యాపారం వంటివి కూడ నా దృష్టిలో జూదంతో సమానమే.**

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తరువాత ప్రారంభించబడిన ఖిలాఫత్ వ్యవస్థలో కూడ అల్లాహ్ తాలా ప్రతి ఖలీఫా కాలంలో ఆర్థిక త్యాగాలను సమర్పించువారిని అందిస్తూ వస్తున్నాడు.**

**ఈ త్యాగాలు చేయువారు తమ అవసరాలను ప్రక్కన పెట్టి ఉన్నత స్థాయిలో త్యాగాలను చేయుటకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి వారిలో పురాతన అహ్మదీయులు ఉన్నారు, నూతన అహ్మదీయులు ఉన్నారు.**

**అల్లాహ్ తాలా మార్గంలో చేయబడిన ఈ త్యాగాలు కేవలం ఈ ప్రపంచంలోనే ప్రయోజనాలను చేకూర్చడమే గాకుండా రాబోయే పరలోకంలో కూడ మరణించిన తరువాత ప్రయోజనాలను చేకూర్చుతాయి.**

**ఆలోచన విధానంను అనుసరించి ఉంటుంది. ప్రపంచీకులు ఒక విధముగా ఆలోచిస్తారు, కాని ఒక ధార్మిక వ్యక్తి మాత్రం అల్లాహ్ తాలా మార్గంలో ఖర్చు చేయడం వలనే అతని అనుగ్రహాలు కురుస్తాయి అని అర్థం చేసుకుంటాడు.**

**వఖ్ఫే జదీద్ యొక్క 66వ సంవత్సరం యొక్క ప్రకటన. ప్రపంచవ్యాప్తముగా ఉన్నటు వంటి అహ్మదీయుల త్యాగాల స్ఫూర్తితో కూడిన విశ్వాస ఘట్టముల ప్రస్తావనలు.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 06 జనవరి 2022, (06 సులహ్ 1402 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔
صِرَاطَ الَّذِينَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّينَ ۔

లన్ తనాలుల్ బిర్ర హత్తా తున్‌ఫిఖూ మిమ్మా తుహిబ్బూన వమా తున్‌ఫిఖే మిన్ షైఇన్ ఫ ఇన్నల్లాహ బిహి అలీమ్ (ఆలే ఇమ్రాన్: 93)

ఈ సూక్తి యొక్క అనువాదం ఇలా గలదు. మీకు ప్రీతికరమైన వస్తువులను ఖర్చుచేయనంత వరకు మీరు ఎలాంటి పుణ్యమును పొందలేరు. మీరు ఖర్చు చేయు ప్రతీ దానిని అల్లాహ్ బాగుగా ఎరుగును. ఈ సూక్తిని విశ్లేషిస్తూ ఒక చోట హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. " మీ ప్రియమైన వస్తువులను మరియు ధనమును అల్లాహ్ మార్గములో ఖర్చు చేయనంత వరకు మోక్షమార్గము వరకు చేర్చునట్టి నిజమైన పుణ్యమును మీరు ఏ మాత్రం పొందలేరు."

(ఫతహ్ ఇస్లాం, రూహానీ ఖజాయిన్ సంపుటి 3, పుట 38)

మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. " మీకు అత్యంత ప్రియమైన ధనమును మానవ సానుభూతిని పొందడం కోరకు ఖర్చు చేయనంత వరకు మీరు నిజమైన పుణ్యమును ఏ మాత్రం పొందలేరు. "

(ఇస్లామీ ఉసూలుకీ ఫిలాసఫీ, రూహానీ ఖజాయిన్ సంపుటి 10, పుట 358)

కావున అల్లాహ్ తాలా ఆర్థిక త్యాగానికి ఈ మేరకు ప్రాధాన్యతనిచ్చాడు. దేవుని ప్రీతిని చేకూర్చునట్టి నిజమైన పుణ్యము, దేవుని ప్రీతిని పొందడానికి చేయునట్టిదై ఉండాలి. అది తమ ప్రియమైన వస్తువులను దేవుని ప్రీతి కొరకు, మరియు మానవ సమాజం పట్ల సానుభూతి కొరకు ఖర్చుచేయనంత వరకు పుణ్యముగా పరిగణించ బడదు. అప్పుడే ఈ పుణ్యము మోక్షమునకు ఆధారముగా నిలుస్తుంది. మరొక చోట హుజూర్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. ఒకరి ఆవు అనారోగ్యమునకు గురైనప్పుడు, అమ్మడానికి వీలు లేనప్పుడు దానిని దేవుని మార్గంలో సమర్పిస్తున్నాను అని సమర్పించడం లేదా ఎవరేని బిచ్చగాడు వచ్చినచో అతనికి ఎండినపోయిన రొట్టెలు, ఇంట్లో ఉన్నటు వంటి ఎవరు తినని రొట్టెలను ఇవ్వడం వంటివి పుణ్యముగా పరిగణించబడదు. ఎందుకనగా అవి అతనికి పనికి రావు కదా!.

అల్లాహ్ తాలా మార్గంలో వారి వారి ప్రియమైన ధనము మాత్రమే స్వీకరించ బడుతుంది. ఆ తరువాత వారు త్యాగం చేసి అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ప్రయత్నిస్తారు.

ఇదే నిజమైన పుణ్యము. ఈ విషయమే నిజమైన మానవ సానుభూతిని గూర్చిన సరైన అవగాహనను కల్పిస్తుంది. దీని ద్వారా ఇతరుల కోసం మన మనస్సులో ఎంత బాధ ఉన్నది కూడ అర్థమవుతుంది. మనలో ధార్మిక సేవ కొరకు ఎంతటి ఉత్సాహం ఉన్నది తెలుస్తుంది. ఈ విషయంలో మన మనోభావాలు ఎలా ఉన్నాయి ? అనే విషయం కూడ తెలుస్తుంది.

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 19, ఎడిషన్ 1984)

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక చోట ఈ విధముగా తెలిపారు: "ప్రపంచంలో మానవుడు ధనమును ఎక్కువగా ప్రేమిస్తాడు. అందుకే స్వప్నాల అర్థం అనే పుస్తకంలో ఒకవేళ ఏ వ్యక్తి అయినా తన గుండెకాయను తీసి ఇతరులకు దానం చేస్తున్నట్లుగా కల చూసినచో దాని అర్థం ధనమును త్యాగం చేయడం. ఈ కారణం చేతనే నిజమైన నిష్టాపరత మరియు విశ్వాసంలను పొందడం కోసం ఇలా తెల్పడమైనది. లన్ తనాలుల్ బిర్ర హత్తా తున్‌ఫిఖూ మిమ్మా తుహిబ్బూన (ఆలే ఇమ్రాన్: 93) అనగా నిజమైన పుణ్యమును మీరు మీ అత్యంత ప్రియమైన వస్తువులను త్యాగం చేయనంత వరకు పొందలేరు. ఎందుకనగా దేవుని ప్రాణుల పట్ల సానుభూతిని కల్గియుండడం, ఉత్తమముగా వ్యవహరించుటకు చాలా ధనమును ఖర్చు చేయవలసి ఉంటుంది. మానవ జాతి, దేవుని ప్రాణుల పట్ల సానుభూతి చూపడంను విశ్వాసం యొక్క రెండవ భాగంగా పేర్కొనవచ్చును. ఇది లేకుండా విశ్వాసం సంపూర్ణము మరియు పటిష్టము కాజాలదు. మానవుడు త్యాగాలు చేయనంత వరకు ఇతరులకు ఎలా ప్రయోజనాన్ని చేకూర్చగలడు. ఇతరులకు ప్రయోజనాన్ని చేకూర్చడం కోసం, సానుభూతి చూపడం కోసం తప్పకుండా త్యాగం చేయవలసి ఉంటుంది. ఈ సూక్తిలో లన్‌తనాలుల్ బిర్ర హత్తా తున్‌ఫిఖూ మిమ్మా తుహిబ్బూన్ లో కూడ ఈ త్యాగాన్ని గూర్చిన బోధనలను, మార్గదర్శకాలను తెల్పడం జరిగింది.

కావున ధనమును అల్లాహ్ తాలా మార్గంలో ఖర్చు చేయడం కూడ మానవుని భాగ్యంగా, నిష్టాపరతకు ప్రామాణికముగా, చిహ్నంగా చెప్పుకోవచ్చును. అబూబకర్ రజియల్లాహ్ తాలా గారి జీవితంలోకేవలం అల్లాహ్ కొరకు అంకితం మైన ప్రామాణికం, చిహ్నం, ఎంత గొప్పగదిగా ఉండేదనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు

అలైహి వసల్లం గారు ఒక అవసరంను తెలియజేయగా వారు రజి తమ ఇంట్లో ఉన్న సామాగ్రినంతయును తీసుకవచ్చి అప్పగించారు. ”

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 95-96, ఎడిషన్ 1984)

కావున త్యాగానికి మరియు తమ ప్రీతికరమైన ధనమును సమర్పించుటకు గల ప్రామాణికానికి ఇది చాలా ఉన్నతమైన ఉదాహరణ. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు స్థిరపర్చినారు. ఆ తరువాత అనుచరులు కూడ తన శక్తి సామర్థ్యం మేరకు, తమ తమ స్థోమతలకు అనుగుణముగా త్యాగపు ప్రామాణికాలను నెలకొల్పినారు.

ఆ తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి కాలమును కూడ మనం చూసినచో హుజూర్ (అ) గారి మిషన్ పూర్తి చేయడం కోసం అనగా లిటరేచర్ ప్రచురించడం కోసం, ఇస్లాంను వ్యాపింప జేయడం కోసం, అత్యంత ఆధర్శవంతమైన ఉదాహరణను హజ్రత్ హకీం మౌలాన నూరొద్దీన్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి గారు నెలకొల్పినారు. ఈ క్రమంలోనే వారు రజి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఇలా వ్రాసారు. ఈ విషయాన్ని స్వయముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారే తెలిపారు. “ నేను మీ మార్గంలో అంకితమైపోయాను. నా వద్ద ఉన్న ఏదియును నాది కాదు. అవన్నియు మీవే. హజ్రత్ పీర్ వ ముర్షిద్ నేను ఎంతో విధేయతతో విన్నవించునదేమనగా, నా సిరి సంపదలన్నియు ఒకవేళ ధార్మిక ప్రచురణ కొరకు ఖర్చు చేయబడినచో నేను నా లక్ష్యాన్ని చేరుకున్న వాడిని అవుతాను. ” మరల ఇలా వ్రాసారు. “....నాకు మీతో ఫారూఖ్‌తో పోలికలు గలవు. సర్వస్వంను నేను ఈ మార్గంలో ఖర్చు చేయుటకు సిద్ధముగా ఉన్నాను. నా మరణం సత్యవంతుల మరణం కావడం కోసం నా కోసం మీరు దుఆలు చేయండి.”

(ఫతహ్ ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 36)

అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనేక మంది అనుచరులు రజి కూడ వారు తమ తమ స్థోమతలకు అనుగుణముగా త్యాగాలు చేసేవారు. ఎలాంటి త్యాగాలు చేశారనగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాటిని గూర్చి వారు త్యాగాలను చూసి నాకే ఆశ్చర్యమేస్తుంది, వీరు ఇంతటి త్యాగాలను ఎలా చేయగలిగారు? అని తెలిపారు. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి లక్ష్యంను అనగా ఇస్లాంను వ్యాపింప జేయునట్టి లక్ష్యంనకు సహాయకులుగా మారుటకు చేశారు. వారు మానవజాతి పట్ల సానుభూతిని కల్గియున్నారు. వారికి కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్య దాసుని జమాఅత్‌లో పాల్గొనడం కోసం త్యాగాలు చేశారు. ధర్మశాస్త్రమును ఆచరింపజేయడం కోసం తమ వంతుగా బాధ్యతలను నెరవేర్చినారు. ఈ త్యాగాల స్ఫూర్తి జమాఅత్ సభ్యులకు ఎంతగా రుచించినదనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరువాత ఏర్పాటు చేయబడిన ఖిలాఫత్ వ్యవస్థలో కూడ ప్రతి ఖలీఫా కాలంలో త్యాగాలను చేయుచు వస్తున్నారు. తమ అవసరాలను ప్రక్కన పెట్టి త్యాగాలను చేయుటకు ప్రాధాన్యతను ఇస్తున్నారు. వారిలో పురాతన అహ్మదీయులు కూడ ఉన్నారు. నూతన అహ్మదీయులు కూడ ఉన్నారు. వారి త్యాగపు ఉదాహరణలను కూడ నేను మీ ముందు ప్రస్తావించుతాను.

మొత్తానికి జనవరి మాసపు మొదటి జుమా ప్రసంగం కావున ఈ రోజు యొక్క జుమా ప్రసంగంలో సాధరణముగా వఖ్ఫే జదీద్ యొక్క నూతన సంవత్సరపు ప్రకటన చేయడం జరుగుతుంది.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు గారు 1957లో ఈ తహ్రీఖ్‌ను ప్రారంభించారు. దీని ద్వారా గ్రామాలలో ఉన్నటు వంటి అహ్మదీయులకు జమాఅత్ శిక్షణ ఇవ్వడం కోసం మరియు గ్రామాలలో ప్రచారం చేయడం కోసంఈ తహ్రీఖ్‌ను ప్రారంభించారు. ప్రారంభంలో ఇది కేవలం పాకిస్తాన్ వరకే పరిమితమై ఉండేది. కాని నాలుగవ ఖలీఫా కాలంలో ఈ తహ్రీఖ్‌ను విస్తరింపజేస్తూ ప్రపంచ దేశాలన్నింటిలో విస్తరింపజేశారు. అభివృద్ధి చెందిన దేశాల నుండి చందాను ప్రోగు చేసుకొని ఆఫ్రికన్ దేశాలలో శిక్షణ మరియు ప్రచారం కొరకు ఖర్చు చేయవలెనని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారు తెలిపారు. ఈ పరంపరయే నేటికి కొనసాగుచున్నది. ఈ చందాల మొత్తంను ఆఫ్రికా మరియు ఇతర పేద దేశాలలో ఖర్చు పెట్టడం జరుగుతుంది. జమాఅత్ సభ్యులు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన పోటిపోటిగా ఈ చందాలలో భాగస్వాములవుతున్నారు. అంతమాత్రమున ఆఫ్రికా మరియు ఇతర అగ్రదేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాల వారు ఇందులో భాగస్వాములు కావడం లేదని భావించకూడదు. వారి త్యాగాలు కూడ వారి ఆదాయం, పరిస్థితులకు అనుగుణముగా ప్రశంసనీయముగా ఉన్నాయి. కాని పెరుగుచున్న ఖర్చులను మాత్రం ధనిక దేశాల వారే పూర్తి చేయవలసి ఉంటుంది. అభివృద్ధి చెందిన దేశాల చందాల నుండే పూర్తి చేయడం జరుగుతుంది. అన్ని చోట్ల ఈ త్యాగాలు చేయువారు హదీసే ఖుదిసీలో పేర్కొన ఆ విషయాన్ని ఎంతో అర్థం చేసుకొని, అవగాహనతో ఉన్నారు. ఆ హదీస్‌లో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా ఇలా తెలిపాడు: ఓ ఆదము కుమారులారా! నీవు నీ ఖజానను నా వద్ద ప్రోగుచేసుకొని నిశ్చింతగా ఉండుము. నిప్పు అంటుకునే భయం లేదు, నీళ్ళలో మునిగిపోయే భయంలేదు, దొంగతనం జరిగే అవకాశమే లేదు. నా వద్ద దాచుకున్న ఖజానను నేను నీకు అన్నిటికంటే ఎక్కువ అవసరం ఉన్న రోజున పూర్తిగా తిరిగి ఇచ్చి వేస్తాను.

(కంజూలుల్ ఆమాల్, సంపుటి 6, పుట 352, హదీస్ సంఖ్య 16021, ప్రచురణ మొఅస్ససతు రిసాలతు బెహ్‌రూత్ 1985)

కావున అల్లాహ్ తాలా మార్గంలో చేయబడిన త్యాగం కేవలం ప్రపంచంలోనే ప్రయోజనాన్ని చేకూర్చడమే గాకా, తదుపరి జీవితంలో మరణించిన తరువాత కూడ ప్రయోజనాన్ని చేకూర్చుతుంది.

అల్లాహ్ తాలా ఖుర్ఆన్ కరీంలో ఈ విధముగా తెల్పినాడు. వమా తున్ఫిఖూ మిన్ ఖైరిన్ యువఫ్ఫ ఇలైకుం వ అన్తుం లా తుజ్‌లమూన్ (బఖ్రాహ్: 273)మీలో ఎవరైతే మీ ధనమును ఖర్చు చేస్తుంటారో ఆ ఖర్చు వారికి పూర్తి స్థాయిలో తిరిగి ఇవ్వబడుతుంది. మీపై ఎలాంటి దౌర్జన్యం చేయబడదు. కావున అల్లాహ్ తాలా వాగ్దానం చేసినప్పుడు దానిని నెరవేర్చుతాడు. అందుకు ఉదాహరణలను అతడు మనకు ఈ ప్రపంచంలో కూడ చూపిస్తాడు. తద్వార పరలోకంలోకూడ అల్లాహ్ తాలా అనుగ్రహాలకు వారసులం కాగలము అనే నమ్మకాన్ని కల్పించుతాడు. అంతేగాని ప్రాపంచిక సంస్థల వలే కాదు. అనగా వ్యాపారంలో ధనమును పెట్టుబడి పెట్టినచో నష్టం వచ్చింది. లేదా కొంత కాలమే లాభాన్ని ఇస్తుంది. కేవలం ప్రపంచంలోనే ప్రయోజనాన్ని చేకూర్చుతుంది. కాని పరలోక జీవితానికి ఎలాంటి హామి ఉండదు. ఒక విధముగా చూసినచో కొన్ని వ్యాపారాలు కొంత కాలం లాభాలను చేకూర్చిన తరువాత ఆయా వ్యాపారాలను నిర్వహించు వారే వాటి లాభాలను దోచుకుంటున్నారు. పెట్టుబడి పెట్టిన పేద ప్రజలు మునిగిపోతారు, వారి ములధనం మునిగిపోతుంది. నేడు మనం ఈ దృశ్యాలనే చూస్తున్నాము, వింటున్నాము. బిట్ కాయిలను గాని మరియు క్రిప్టో కరెన్సీని గాని పెట్టుబడిపెట్టిన వారి కొన్ని కోట్ల బిలియన్ డాలర్లు మునిగి పోతున్నాయి. వాటిని నడిపించేవారే ఆ ధనాన్ని మింగివేస్తున్నారు. అన్ని ముగిసిపోతున్నాయి. మొత్తానికి ఈ వ్యాపారం అనగా బిట్ కాయిన్ వంటి ఇతర వ్యాపారాలన్నియు నా దృష్టిలో ఒక జూదం లాంటివి.

కాని మొత్తానికి అల్లాహ్ తాలా ఏ విధముగా తన కోసం త్యాగాలు చేయువారికి అనుగ్రహిస్తాడు అని చూసినచో అందుకు చాలా అద్భుతమైన దృశ్యాలు మనకు కనిపిస్తుంటాయి.

నేను ముందుగా తెల్పినట్లుగా ఇప్పుడు కొన్ని ఉదాహరణలను తెల్పుచున్నాను. ఇలాంటి ఉదాహరణలను చూసినచో అవి త్యాగాలు చేయువారికి ప్రపంచంలో ప్రయోజనాన్ని చేకూర్చినట్లే అక్కడ వారి విశ్వాసాన్ని కూడ పటిష్టం చేస్తుంది. ఉదాహరణకు లైబీరియాకు చెందిన ఒక ఉదాహరణ ఇలా గలదు. అక్కడి బూమి కౌంటి జమాఅత్‌కు చెందిన ఘటన ఇది. అక్కడి మౌల్వీ గారు ఇలా వ్రాసారు. వఖ్ఫేజదీద్ చందా వసూలు చేయు క్రమంలో నూతన అహ్మదీయుల గ్రామమైన ఫోంబా జమాఅత్‌కు నేను వెళ్ళాను. అక్కడి ప్రాంతీయ ఇమాంను కలిసాను. ఆ తరువాత సామూహిక కార్యక్రమాన్ని నిర్వహించగా అనేక మంది గ్రామ సభ్యులు ఆ కార్యక్రమములో పాల్గొన్నారు. సభ్యులు వఖ్ఫే జదీద్ చందా ప్రాధాన్యతను, శుభములను కూగ వారికి నచ్చజెప్పాను. కార్యక్రమము తరువాత సభ్యులతో కలిసి వారి ఇళ్ళలోకి వెళ్ళి వ్యక్తిగతంగా చందాలు వసూలు చేశాము. ఒక యువకుడు ఆ సమయంలో తన ఇంటికి వెళ్ళాడు. అతని ఇంట్లో ఏమియు లేదు. ఆ యువకుని తల్లి ఇప్పుడు చందా ఇవ్వలేమని, తరువాత సమయంలో చందా చెల్లిస్తామని చెప్పి, క్షమాపణలు కోరింది. మరల ఇలా తెలిపారు. మేము తిరిగి వచ్చాము. కొంత సమయానికి ఆ యువకుడు పరుగెత్తుకుంటూ వచ్చాడు. ఆపై ఇలా అన్నాడు. 250 లైబీరియన్ డాలర్లు నా వద్ద ఉన్నాయి. నా తండ్రిగారు నాకు స్కూల్ ఫీజు కోసం ఇచ్చాడు. నేను ఆ డబ్బును చందాలో చెల్లిస్తున్నాను. తద్వారా మా ఇల్లు కూడ ఈ తహ్రీక్ యొక్క శుభముల నుండి దూరం ఉండకూడదని ఆశ. మరల ఇలా అన్నారు. మరికొన్ని రోజుల తరువాత ఆ యువకుడే నా సెంటర్‌కు వచ్చాడు. ఆపై ఇలా అన్నాడు. మీరు వెళ్ళిపోయినా రెండు రోజులకే నాకు నా బంధువులలో నుండి ఒకరు నా స్కూల్ అవసరాలను తీర్చడం కోసం 2500 లైబీరియన్ డాలర్లను పంపించాడు. కావున నేను ఆ నగదు నుండి నా ఫీజును చెల్లించాను. అంతేగాకా ఇతర అవసరాలకు చెందిన వస్తువులను కూడ కొనగోలు చేశాను. మరల ఇలా తెలిపాడు. అల్లాహ్ తాలా నాకు నా త్యాగానికి 10 రెట్లు ఎక్కువ ఫలితాలను అందించాడు.

అల్లాహ్ తాలా ఈ విధముగా మనస్సులలో విశ్వాసాన్ని, నమ్మకాన్ని పెంచుతున్నాడు. అల్లాహ్ తాలా ఇక్కడ అనుగ్రహిస్తున్నప్పుడు తరువాత పరలోకంలో కూడ అనుగ్రహిస్తాను అని వాగ్దానం చేసినప్పుడు అతడు ఇన్షా అల్లాహ్ ఆ వాగ్దానాన్ని పూర్తి చేయును. అక్కడి కోసమే ఈ లెక్కలు జమా అవుతున్నాయి.

మరల ఘని కనాకరికి చెందిన ఒక ఉదాహరణ: అక్కడి ప్రాంతానికి చెందిన మన్సాయ అనే ఒక జమాఅత్ ఉన్నది. అక్కడి మిష్నరీ ఇలా తెలిపారు. వఖ్ఫే జదీద్‌కు చెందిన వారోత్సవాలను నిర్వహించాము. మస్జిద్‌లో జమాఅత్ సభ్యులకు ఒక్కొక్కరికి చందా వఖ్ఫే జదీద్ యొక్క ప్రాధాన్యతను, శుభములను గూర్చి తెలుపుచూ, ఈ శుభప్రదమైన తహ్రీక్‌లో భాగస్వాములు కావాలని ప్రోత్సహించాము. గ్రామానికి చెందిన మరియు మస్జిద్‌కు చెందిన ఇమాం కొన్ని రోజుల క్రితమే అహ్మదియ్యత్‌ను స్వీకరించిన అబూబకర్ కుమారా గారు ఇలా అన్నారు. ముందుగా నేను చందాను చెల్లిస్తాను, ఎందుకనగా మనమే ఇతరులకు ఆదర్శముగా నిలవాలని అన్నారు.

ఇప్పుడు ఈ పరిస్థితి. అంతేగాని స్వయముగాతహ్రీక్‌లో భాగస్వాములు కాకున్న కూడ ఇతరులను భాగస్వాములను చేయాలని కాదు. స్వయముగా ఇలా అన్నారు. కావున ఆ తరువాత వారు తమ జేబులోని 10వేల ఘనీ ఫ్రాంక్‌లను చందాలో చెల్లించారు. ఆ తరువాత వారు కలవడానికి వచ్చారు. మరల వారు ఇలా తెలిపారు. నేను ఆ చందాలను చెల్లించాను. కాని కొంత సమయం తరువాతే నా మిత్రుడు ఒకరు నాకు 15 లక్షల ఫ్రాంక్‌లను బహుమతులగా చెల్లించారు. మరల ఇలా అన్నారు. నేను చేసిన ఆ త్యాగం వలన అల్లాహ్ తాలాయే నాకు ఇంతగా అనుగ్రహించాడు అని అర్థం చేసుకున్నాను. మరల ఇలా తెలిపారు. ఇప్పుడు నేను గతంలో కన్న ఎక్కువ చందాను క్రమబద్ధముగా చందాలను చెల్లిస్తున్నాను. ఇది అల్లాహ్‌తాలా నూతన అహ్మదీయులతో వ్యవహరిస్తున్న విధానం ఇది. అనగా నా మార్గంలో ఖర్చు చేసినచో ఈ లోకంలో కూడ అనుగ్రహిస్తాను, పరలోకంలో కూడ అనుగ్రహిస్తాను అని చేసిన వాగ్దానంను ఇన్షా అల్లాహ్ పూర్తి చేయును.

మరల కేమ్రాన్‌కు చెందిన ముఅల్లిమ్ గారు ఇలా వ్రాసారు. ఒక అహ్మదీయ యువకుడు తహ్రీకే జదీద్ చందా కోసం గ్రామాలకు నాతో పాటు పర్యటనకు వచ్చేవాడు. నిరుద్యోగుడు. అందుకే వారు తహ్రీకే జదీద్ చందాలో కేవలం ఒక వెయ్యి సైఫాలను చందాగా చెల్లించారు. ఆపై ఉద్యోగం చేయడం కోసం దుఆలు చేయండి, నేను ఇంకా అధికముగా చందాలను చెల్లిస్తాను అని అన్నారు. ముఅల్లిమ్ గారు ఇలా అన్నారు. మంచిది! నేను కూడ దుఆలు చేస్తాను. నీవు కూడ నీ ఉ ద్యోగం కోసం దుఆలు చేయుము. అల్లాహ్ తాలా కొంత కాలం తరువాత అతని దుఆను ఆలకించాడు. ఒక నెల తరువాత యు.ఎన్.ఓకు చెందిన ఒక సంస్థలో డ్రైవర్‌గా పని దొరికింది. ఆ విధముగా వారు వఖ్ఫే జదీద్‌లో 10వేల సైఫా చందాలను చెల్లించాడు. నేను క్లిష్ట పరిస్థితులను చూసినందున అల్లాహ్ తాలా అందుకు బదులుగా అల్లాహ్ తాలా నా ఆధాయంలో వృద్ధిని చేశాడు.

తంజానియాకు చెందిన అమీర్ గారు ఇలా వ్రాసారు: ఒక జమాఅత్‌కు చెందిన ఒక మహిళ ఇలా తెల్పింది. ఒకరోజు ఆ మహిళ ఇంటి సరుకులను కొనుగోలు చేయడానికి బాజారుకు వెళ్ళారు. దారిలో ముఅల్లిమ్ గారు కలిసారు. వారు వఖ్ఫే జదీద్ చందాను గూర్చి తెలిపారు. ఆ చందాను చెల్లించాలని ప్రోత్సహించారు. అందుకు నేను ఇప్పుడు నా వద్ద కేవలం 2000ల సిల్లాంగ్‌లు మాత్రమే ఉన్నాయి. బాజారు నుండి సరుకులు కొనుగోలు చేద్దామని వెళ్ళుతున్నాను అని చెప్పారు. ఆపై అందులో నుండి ఒక వెయ్యి షిల్లాంగ్‌లను చందాలుగా చెల్లించాను. మిగిలిన వెయ్యి షిల్లాంగ్‌లతో ఇంటి సరుకులను కొనుగోలు చేద్దాం అని అనుకున్నాను. మరల ఇలా తెలిపారు. అంతలోనే ఒక మహిళ నన్ను వెనుక నుండి పిలిచింది. ఆమే గతంలో నా నుండి 5వేల షిల్లాంగ్‌లను అప్పుగా తీసుకున్నది. చాలా కాలం గడుస్తుంది. కాని తిరిగి ఇచ్చేందుకు సిద్ధముగా లేకుండెను. కాని ఆ మహిళయే నన్ను పిలిచి ఇది నీ వద్ద నుండి నేను అప్పుగా తీసుకున్నాను. కావున చెల్లిస్తున్నాను అని చెప్పి నాకు ఆ 5 వేల షిల్లాంగ్‌లను ఇచ్చింది. ఆ తరువాత ఆ మహిళ మరల ముఅల్లిమ్ గారి వద్దకు వచ్చి ఇలా విన్నవించుకున్నది. చందా శుభముల వలన అల్లాహ్ తాలా నాకు అనుగ్రహించినందున నేను మరల ఇంకో వెయ్యి షిల్లాంగ్‌లను చందాగా చెల్లిస్తున్నాను అని చెల్లించారు.

లైబీరియాకు చెందిన ముఅల్లిమ్ గారు ఇలా తెలిపారు. అక్కడ గాంటా అనే ఒక జమాఅత్ ఉన్నది. ఆ జమాఅత్ సభ్యురాలు ఆయిషా గారు ఉన్నారు. ముఅల్లిమ్ గారు వారి ఇంటికి వెళ్ళారు. వఖ్ఫేజదీద్ తహ్రీక్‌లో పాల్గొనమని ప్రోత్సహించారు. అందుకు వారు ప్రస్తుతం నా వద్ద డబ్బులు లేవు. మీరు కొంత సమయం వేచి ఉండండి. మీరు మా ఇంటి నుండి ఖాళి చేతులతో వెళ్ళకుండా ఎంతో కొంత చందాగా చెల్లిస్తాను అని అన్నారు. ఖాళి చేతులతో వెళ్ళకూడదనే చింతన కూడ ఉన్నది. కావున ఆయిషా గారు త్వరగా ప్రక్క వారి నుండి 100 లైబీరియన్ డాలర్లను అప్పుగా తీసుకవచ్చి చందాగా చెల్లించారు. ముఅల్లిమ్ గారు ఇలా తెలిపారు. నేను ఇంకా వారి ఇంటి నుండి బయటికి రాకముందే ఆ మహిళ ఫోన్‌కు ఒక మెసేజ్ వచ్చింది. వారికి తెలిసిన వారు ఒకరు వారి అకౌంట్‌లో ఆన్‌లైన్ ద్వారా కొంత నగదును పంపించారు. అందుకు ఆ మహిళ ఇలా అన్నారు. ఇప్పుడు నేను మీకు 100 లైబీరియన్ డాలర్లను చందాగా చెల్లించినందుకే ప్రతిఫలముగా అల్లాహ్ తాలా వెంటనే నాకు ఈ నగదును అనుగ్రహించాడు.

మరల ఘనీ కనాకరీకి చెందిన ముబల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసారు. జమాఅత్‌కు చెందిన ఒక సభ్యుడు సయీదూబ గారు నిరుద్యోగి. ఒక మైనింగ్ కంపెనీలో ఉద్యోగం కోసం వారు దరఖాస్తు చేసుకున్నారు. కాని వారికి ఉద్యోగం వస్తుందని ఎలాంటి నమ్మకం లేకుండెను. వఖ్ఫేజదీద్ వారోత్సవాల క్రమంలోనే చందా చెల్లించమని వారిని కూడ ప్రోత్సహించినప్పుడు అందుకు వారు నేను నిరుద్యోగిని, నేను ఎక్కువగా ఇవ్వలేను అని చెప్పారు. మొత్తానికి వారు తమ జేబులో ఉన్నటు వంటి 5వేల ఫ్రాంక్‌లను తీసి చందాగా చెల్లిస్తూ, నా వద్ద ఉన్న నగదు ఇదే అని చెప్పారు. మరల ఇలా తెలిపారు. చందా చెల్లించిన 5 రోజుల తరువాతే వారికి మరొక మైనింగ్ కంపెనీలో ఉద్యోగం లభించింది. నిజానికి అక్కడ వారు దరఖాస్తూచే చేసుకోలేదు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నెలకు 5లక్షల ఫ్రాంక్‌ల జీతం నిర్ణయించబడింది. మరల వారు ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా మార్గంలో నేను ఒక సాధారణ త్యాగం చేశాను. అందుకు అల్లాహ్ తాలా తన వాగ్దానం మేరకు ఎన్నో రెట్లు అధికముగా నాకు అనుగ్రహించాడు.

మరల నైజీరియాకు చెందిన ముబల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసారు. కానూస్టేట్‌కు చెందిన ఒక అహ్మదీయ్యా మిత్రుడు నాసిర్ గారు ఉన్నారు. వారు ఇలా తెలిపారు. మూడు సంవత్సరాల నుండి ఎలాంటి ఉద్యోగం దొరకక చాలా ఇబ్బందులలో ఉన్నాను. కావున నా సామర్థ్యం మేరకు నేను ఎందుకు చందాలు చెల్లించకూడదు అనే ఆలోచన కల్గింది. ఉద్యోగం లేనందున చందాలు కూడ ఇవ్వలేక పోయాడు. మొత్తానికి అతని వద్ద ఉన్నంతలోనే చందాలు ఇవ్వడం మరల ప్రారంభించాడు. మురబ్బి గారు మరల ఇలా తెలిపారు. అప్పటికి మూడు నెలలు గడవక ముందే నాకు ఒక మిత్రుడు కలిసాడు. ఒక కంపెనిలో మార్కెటింగ్ చేయడానికి ఒక ఉధ్యోగం ఉన్నట్లుగా అతని ద్వారా తెలిసింది. ఆ విధముగా ఆ కంపెనీ వారు నా ఇంటర్వ్యూ తీసుకున్నారు. ఈ కంపెనీ తన విధానంలో చేపట్టిన మొదటి కాంట్రాక్టు ఇది. ఇంత కాలం తరువాత నాకు ఈ ఉద్యోగం లభించింది, నాకు పని దొరికింది అంటే అది కేవలం చందాల శుభముల వలనే అని అర్థమైనది.

మరల సెంట్రల్ ఆఫ్రీకా నుండి ఒక ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసారు. జిబ్రాయీల్ గారు ఒక నూతన అహ్మదీయులు. వారు ఇలా తెలిపారు. గత సంవత్సరం నేను జమాఅత్ చేరిన నాటి నుండి నాలో సుగుణాల పరంగా, ఆధ్యాత్మిక పరంగా మార్పు రావడం ప్రారంభమైనది. ఇది కూడ చాలా ఆలోచించవలసిన విషయం. కేవలం జమాఅత్‌లో చేరడమే కాదు. ఖచ్చితముగా వారు దుఆలు చేసి ఉండవచ్చును. తన స్థితి గతులను మార్చుకోవడం కోసం కూడ దుఆలు చేసి ఉండవచ్చును. అల్లాహ్ తాలా అనుగ్రహం కూడ అతనిపై ఉండవచ్చును. అందుకే అతడు తన గుణగణాలు, ఆధ్మాతిక స్థితిగతులు మార్పు చెందుతున్నాయి అనే విషయాన్ని అతడు గమనించాడు. మరల ఇలా తెలిపాడు. ఒకరోజు మన ముబల్లిఘ్ గారు వఖ్ఫే జదీద్ చందా సంవత్సర కాలం ముగిస్తున్న తరుణంలో చందాను చెల్లించాలి, కొంత మొత్తమైన పర్వాలేదు, చందా చెల్లించమని శ్రద్ధను కల్పించారు. అందుకు వారు ఇలా అన్నారు. నేను చందా చెల్లించన నాటి నుండి నేటి వరకు నా పనులలో శుభములు కలుగసాగాయి. అల్లాహ్ తాలా ప్రత్యేకమైన అనుగ్రహాన్ని కల్పించాడు. ఇప్పుడు నేను ఖాళిగా కూర్చోవడం లేదు. గతంలో చాలా రోజుల వరకు పనియే దొరికేది కాదు. కాని ఇప్పుడు ప్రతి రోజు రోజువారి పనులు దొరుకుచున్నాయి. గతంలో ఎన్నడు ఊహించనంతగా ఇప్పుడు నేను అల్లాహ్ తాలా అనుగ్రహం వలన పెద్ద మొత్తంలో సంపాదిస్తున్నాను.

మరల టోగో నుండి ముబల్లిఘ్ ఆరిఫ్ గారు ఇలా వ్రాసారు. కారా రీజన్‌కు చెందిన ఆబాకాజి జమాఅత్‌లో ఒక అహ్మదీయ్యా మిత్రుడు ఉన్నాడు. వారు ఇలా అన్నారు. నా ఆర్థిక పరిస్థితులు ఏమియు బాగాలేవు. వఖ్ఫేజదీద్ చందా యొక్క చివరి నెల కూడ గడుస్తుంది. చందా వాగ్దానంను ఎలా పూర్తి చేయాలి? అనే చింతన ఉన్నది. కాని నాకు ఒక ఆలోచన వచ్చింది. ఇంట్లో ఒక చిన్న మేక ఉన్నది, దానిని నేను వేరొక అవసరం కోసం పెంచుతున్నాను. దానిని అమ్మి వచ్చిన డబ్బుతో చందా చెల్లించుదాం, ఇంట్లో ఇదొక్కటే ఉన్నది, మరేమి లేదు కదా! కావున దానినే అమ్మివేసి చందా చెల్లించుదాం అని అనుకున్నాను. మరల ఇలా అన్నారు. నేను సంకల్పించుకున్నాను అంతే. ఒకరోజు మిష్నరీ గారు

మా ఇంటికి చందా కోసం వచ్చారు. ఆ రోజే నా వద్ద అప్పుతీసుకున్న ఒక వ్యక్తి మా ఇంటికి వచ్చి ఆ అప్పును తిరిగిఇచ్చివేశాడు. నిజానికి ఆ అప్పు తిరిగి వస్తుందనే నమ్మకమే లేకుండెను. అందువలన అతడు ఇచ్చిన మొత్తం నగదును నేను చందా వఖ్ఫే జదీద్‌లో  చెల్లించాను. ఈ విధముగా అల్లాహ్ తాలా గోప్యముగా నాకు సహాయం చేశాడు.

పుణ్యకార్యాన్ని సంకల్పించుకున్నాడు. దానిని ఆచరించడానికి ముందే అల్లాహ్ తాలా ఏర్పాటు కూడ చేశాడు. తమ ప్రియమైన వస్తువును త్యాగం చేయడానికి సిద్ధపడ్డాడు. అంతకంటే ముందే అల్లాహ్ తాలా అనుగ్రహించాడు. ఎందుకనగా అతడు మనస్సు స్థితులను కూడ బాగుగా ఎరుగును.

మార్షల్ అయిలాండ్‌కు చెందిన సాజిద్ ఎక్బాల్ గారు ఇలా అన్నారు. అక్కడ లోరీన్ అనే ఒక అహ్మదీయ్య మహిళ మిత్రురాలు గలదు. ఆమే ఇలా తెల్పినది. ఆర్థిక త్యాగాల వలన అల్లాహ్ తాలా నాపై మరియు నా కుటుంబ సభ్యులపై చాలా ఎక్కువగా అనుగ్రహిస్తూ వచ్చాడు. గతంలో ఆర్థిక త్యాగాలలో భాగస్వామ్యం తీసుకునేది కాదు. ఎందుకనగా త్యాగం చేయడం వలన అల్లాహ్ తాలా ఇంతగా అనుగ్రహిస్తాడు అనే నమ్మకం ఆమేకు లేకుండెను. ఆ సమయంలో వారి వద్ద నగదు కూడ ఉండేది కాదు. నిత్యవసర వస్తువుల కొనుగోలుకు కూడ డబ్బులు ఉండేవి కావు. ఇంటి అవసరాలను పూర్తి చేసుకోవడానికి కూడ చాలా కష్టముగా ఉండేది. కాని మస్జిద్‌లలో ఆర్థిక త్యాగానికి చెందిన శుభములను గూర్చిన ప్రసంగాలను విన్న తరువాత ఆర్థిక త్యాగాలలో భాగస్వామిని కావాలనే ఆలోచనల కల్గింది. కావున నేను చందాలు చెల్లించడం ప్రారంభించాను.  త్యాగాల పరంపరను మొదలు పెట్టాను. నేడు అల్లాహ్ తాలా అనుగ్రహం ఏ స్థాయిలో ఉన్నదనగా మా ఇంటి అవసరాలు తీరడమే గాకుండా అన్ని ఖర్చులకు కూడ డబ్బులు సరిపోతున్నాయి. కొన్ని కొన్ని సార్లు మా ఊహకు అందని ఎన్నో చోట్ల నుండి మాకు డబ్బులు వస్తున్నాయి. మేము చెల్లించిన దానికి అల్లాహ్ తాలా ఎన్నో రెట్లు పెంచి అనుగ్రహిస్తున్నాడు. నూతన అహ్మదీయులకు కూడ అల్లాహ్ తాలా వారి విశ్వాసాన్ని పటిష్టం చేయడం కోసం ఈ విధముగా వ్యవహరిస్తున్నాడు.

భారతదేశం నుండి వఖ్ఫే జదీద్ ఇన్స్పేక్టర్ ఇలా వ్రాసారు. తమిళనాడుకు చెందిన మేలాపాలం జమాఅత్‌కు వఖ్ఫేజదీద్ బడ్జెట్ మరియు వసూలు కొరకు వెళ్ళాను. అక్కడ ఒక స్వచ్ఛమైన అహ్మదీయ మిత్రుడిని కలిసాను. ఆ మిత్రుడు ఇలా తెలిపాడు. 2014లో వారు బైఅత్ చేసి, అహ్మదియ్య జమాఅత్‌లో చేరు భాగ్యమును పొందాను. ఆ మిత్రుడు నూతన అహ్మదీయుడు. ఇప్పుడు నూతన అహ్మదీయుడు కాడు. మొత్తానికి ఆ అహ్మదీయుడు ఇలా తెలిపాడు. నేను బైఅత్ చేసిన సమయంలో నా వఖ్ఫేజదీద్ చందాగా 4వేల రూపాయల వాగ్దానం చేసి, ఆ మొత్తాన్ని చెల్లించాను. ఎందుకనగా నా స్థాయి అంతే ఉండెను. ఆ తరువాత ప్రతి సంవత్సరం నేను నా స్థాయి ప్రకారం పెంచుకుంటూ వచ్చాను. అందువలన అల్లాహ్ తాలా కూడ నా వ్యాపారాన్ని ఎంతో మేరుగు పరిచాడు. అభివృద్ధిని కల్పించాడు. కొంత కాలం తరువాత మా కుటుంబ సభ్యులు కూడ బైఅత్ చేశారు. మరల ఇలా తెలిపాడు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేడు వఖ్ఫేజదీద్ చందాగా 5 లక్షల రూపాయలను చెల్లించు భాగ్యాన్ని నేను పొందుతున్నాను. అంతేగాకా గత సంవత్సరం వారు రమజాన్ మాసంలోనే తన 5 లక్షల రూపాయల చందాను పూర్తిగా చెల్లించారు. మరల ఇలా తెలిపారు. లాక్‌డౌన్ కొనసాగిన కూడ చందాల శుభముల వలన నాకు ఎలాంటి నష్టం వాటిల్లలేదు. పైగా వ్యాపారం రోజు రోజుకు పెరుగుతూనే వచ్చింది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నా వ్యాపారం భారతదేశ హద్దులను దాటి థాయిలాండ్‌కు కూడ విస్తరించింది. ఇదంతయు చందాల శుభములని వారు తెల్పినారు. ఇది అల్లాహ్ తాలా అనుగ్రహం. జూదం లాంటి వ్యాపారం కాదు. పెట్టుబడి పెట్టారు, కష్టపడ్డారు, వ్యాపారం చేశారు, అల్లాహ్ తాలా మార్గంలో ఖర్చు చేశారు. అల్లాహ్ తాలా కూడ ఎన్నో రెట్లు అధికముగా అనుగ్రహించాడు.

భారతదేశానికి చెందిన మరొక ఘటన ఇలా గలదు. అక్కడి ముబల్లిఘ్ ఇంచార్జ్ గారు ఇలా వ్రాసారు. నాజిం సాహెబ్ మాల్, ఇన్స్పెక్టర్  వఖ్ఫేజదీద్ గారు సంవత్సరం ముగింపును పురస్కరించుకొని కేరళలోని మాలా పూరం జమాఅత్‌ను పర్యటించారు. ఆ తరువాత మా ప్రాంతానికి కూడ వచ్చారు. అప్పుడే రహ్మాన్ సాహెబ్ అనే ఒక స్వచ్ఛమైన అహ్మదీయ మిత్రుని నుండి మాకు మీరు ముందుగా మా కంపెనీకి రండి, నేను ఒక కంపెనీని కొనసాగిస్తున్నాను, అందులోనే ఒక క్రొత్త బ్రాంచ్‌ను ఏర్పాటు చేశాను. కావున మీతో దుఆ చేయించుకోవాలనుకుంటున్నాను రండి అని ఫోన్ వచ్చింది. వారు వ్యాపారం చేస్తున్నారు. మేము అక్కడి వెళ్ళగా వారు సంతోషంగా 10 లక్షల రూపాయల చెక్‌ను చందాగా చెల్లించారు. అంతేగాకా పర్యటన కోసం తన వాహనాన్ని కూడ పెట్రోలు నింపి ఇచ్చారు. అందుకు వారు (బృందసభ్యులు) మాకు చిన్న వాహనం సరిపోతుంది అని అన్నారు. కాని ఆ అహ్మదియ్య మిత్రుడు మాత్రం లేదు లేదు. కేంద్రీయ ప్రతినిధుల కోసం మంచి వాహనం అందుబాటులో ఉండాలి. అప్పుడే మీరు సజావుగా పర్యటనలను కూడ చేయగల్గుతారు అని అన్నాడు. ఆపై ఇలా అన్నాడు. చందాగా ఇచ్చిన ఈ నగదు నేను ఒక ఆస్థిని రిజిస్ట్రేషన్ చేయించుకోవడాని కోసం దాచిపెట్టాను. కాని మీరు రావడం వలన నేను వఖ్ఫేజదీద్ చందాగా చెల్లిస్తున్నాను. రిజిస్ట్రేషన్ తేదిని పొడిగించాను.  ఆ తరువాత కొన్ని రోజులకు మరల ఆ మిత్రుడు ఇలా అన్నాడు. ఎలాంటి ఎక్కువ కృషి చేయకుండానే నా అవసరానికి మించిన ఒక పెద్ద నగదు నాకు లభించినది. సుమారు 10 లక్షలకు పై గల నగదు అది.

మారిషేస్‌కు చెందిన మిస్ షబ్రేజ్ అనే ఒక మహిళ మిత్రురాలు ఇలా తెలిపారు. నాకు నా తల్లిదండ్రుల నుండి పుట్టిన రోజు బహుమానంగా కొంత నగదు లభించినది. నేను వఖ్ఫేజదీద్ మరియు తహ్‌రీకే జదీద్ లలో 500లు, 500ల రూపాయలు చందాగా చెల్లించాలని నిర్ణయించుకున్నాను. కావున వాటిని నేను ఒక లిఫాపలో దాచిపెట్టుకున్నాను. నిజానికి ఆ సమయంలో నేను అనారోగ్యముతో బాధపడుతున్నాను. కావున మా పిన్నాన్న మరియు మరొక పిన్నాన్న కుమారుడు నన్ను పరామర్శించుటకు వచ్చారు. వారు ఒక్కొక్కరు ఒక్కొక్క లిఫాపను ఇచ్చారు. వాటిని తెరిచి చూడగా అందులో 5వేలు, 5వేల రూపాయలు ఉన్నాయి. ఆ నగదును చూసి నేను చాలా ఆశ్చర్యపోయాను. అల్లాహ్ తాలా నాకు 10 రెట్లు ఎక్కువగా 10వేల రూపాయలను బహుమానంగా అందించాడు.

మరల జార్జియా జమాఅతు అధ్యక్షుల వారు ఇలా తెలిపారు. ఒక సభ్యుడు ముహమ్మద్ అబూ హమాద్ గారు ఫాలస్తీన్‌కు చెందినవారు. జార్జియాలో మెడికల్ విద్యార్థిగా విద్యను అభ్యసించుచున్నాడు. మూడు సంవత్సరాల క్రితం అతడు బైఅత్ చేశాడు.  జమాఅత్ వఖ్ఫేజదీద్ వారోత్సవాలను నిర్వహించింది. అల్లాహ్ తాలా మార్గంలక్ష ఖర్చుచేయాలని ప్రోత్సహించింది. వారు ఇలా అన్నారు. ఇప్పుడు  నా వద్ద కేవలం 300ల డాలర్లులు మాత్రమే ఉన్నాయి. కావున అందులో సగం వఖ్ఫేజదీద్ చందాగా చెల్లించాలని భావించాను. ఎందుకనగా నాకు ఖద్ అఫ్లహ మమన్ జక్కాహా(శ్యంష్:10) అనగా ఎవరైతే తమ పవిత్రులను చేసుకున్నారో వారు సఫలీకృతులు అవుతారు. ఈ క్రమంలోనే చందాలను చెల్లించడం, చిన్న చిన్న నా అవసరాలకు ఖర్చు చేసుకోని చూడగా నెల చివరిలో నా బ్యాంక్‌లో కేవలం 2 డాలర్లు మాత్రమే ఉన్నాయి. ఇతడు విద్యార్థి. డిసంబర్ చివరిలో మా బంధువులు ఫలస్తీన్ నుండి జార్జియాకు రావలసి ఉన్నది. వారికి ఆతిథ్య మర్యాదలను ఎలా పూర్తి చేయాలని నేను చింతించసాగాను. కాని ఏ రోజునైతే అతిథులు వచ్చారో ఆ రోజే అల్లాహ్ తాలా అనుగ్రహంతో బ్యాంక్ అకౌంట్‌లో ఏదో ఒక విధముగా 1000 డాలర్లను ట్రాన్స్‌ఫర్ చేయించాడు. మరల ఇలా తెలిపాడు. అందుకు నేను అల్లాహ్ తాలాకు ఎల్లప్పుడు కృతజ్ఞతలు తెల్పుతూనే వచ్చాను. ఇదంతయు చందాల శుభములు.

ఆలోచన విధానం. ప్రపంచీకులు వేరే విధముగా ఆలోచిస్తారు. కాని ధార్మిక వ్యక్తి మాత్రం ఈ విధముగానే ఆలోచిస్తాడు.  అల్లాహ్ తాలా అనుగ్రహం వలన. అతని మార్గం ఖర్చుచేయడం వలన అని తెల్పుతాడు.

కెన్యాకు చెందిన ఒక ముఅల్లిమ్ గారు ఇలావ్రాసారు. వారి ప్రాంతానికి చెందిన ఒక నూతన అహ్మదీయురాలు ఖదీజా గారు నర్సరీ స్కూల్ టీచర్‌గా పని చేస్తున్నారు.వారు సంవత్సర ప్రారంభంలోనే వఖ్ఫేజదీద్ యొక్క చందాగా 500ల షిల్లాంగ్‌లను వ్రాయించారు. చందాను కూడ చెల్లించారు. నేను రషీద్ ఇచ్చుటకు వారి స్కూల్‌కు వెళ్ళాను. ఆ తదుపరి రోజు వారు మా ఇంటికి వచ్చారు. నా భార్యతో మరో 500ల షిల్లాంగ్‌లను చందాగా చెల్లించాలని అనుకుంటున్నట్లుగా అన్నారు. అలా వారు మొత్తానికి 1000 షిల్లాంగ్‌లను చెల్లించారు. ఆ మహిళ ఇలా తెల్పింది. ఎక్కువ శుభములను పొందడానికే నేను అలా చేశాను అని కూడ చెప్పంది. నేను ఇంటికి రాగా నా భార్యతో నాకు ఆ విషయాన్ని తెల్పింది. అందుకు నేను మరల రషీద్‌ను తీసుకొని వారి ఇంటికి వెళ్ళాను. అప్పుడు వారు ఇలా తెలిపారు. నాకు ఒక కుమారుడు ఉన్నాడు. కాలేజిలో చదువుతున్నాడు. అతని ఖర్చుల కోసం నేను అభ్యర్థనను సమర్పించాను. కాని అది స్వీకరించబడలేదు. కాని ఈ రోజే నాకు

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను  సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

కాలేజీ నుండి ఫోన్ వచ్చింది. అతని ఖర్చుల కోసం ప్రభుత్వం తరుపున వారి స్కూల్ అకౌంట్‌లోకి 30వేల షిల్లాంగ్‌లు వచ్చాయి. ఈ విషయం తెలుసుకున్న తరువాత సంతృప్తి కల్గింది.

ఇండోనేషియాకు చెందిన అమీర్ గారు ఇలా వ్రాసారు: అబ్దుర్రహీమ్ గారు ఒక ప్రాంతానికి చెందిన వారు. వారిది చిన్న జమాఅతు. వారు ఇలా తెలిపారు. ప్రతి సంవత్సరం వఖ్ఫేజదీద్ వాగ్దానంను చేస్తున్నాను. 2019 మరియు 2020లో నాకు చాలా కష్టముగా గడిచింది. ఎందుకనగా ఆయా సంవత్సరాలలో నాకు ఎలాంటి ఉద్యోగం లేకుండెను. మరల ఇలా తెలిపారు. కొంత కాలం ముందు నేను ఉద్యోగానికి రాజినామ చేసి వ్యాపారం చేయడానికి ప్రయత్నించాను. అందులో కూడ ఎలాంటి విజయం చేకూరలేదు. చేసుకున్న పొదుపు కూడ నెమ్మది నెమ్మదిగా ఖర్చు అయిపోయింది. వఖ్ఫేజదీద్ సంవత్సరం ముగిసిపోతుంది. చందాల వాగ్దానాన్ని నేను చేశాను. చెల్లించడానికి ఎలాంటి దారి కనబడడం లేదు. ఉద్యోగం దొరకడం కూడకష్టముగా ఉన్నది. నా వయస్సు 51 సంవత్సరాలు. ఈ వయస్సులో ఉద్యోగం దొరకడం కూడ కష్టమే. మరల ఇలా తెలిపారు. ప్రతి రోజు తహజ్జుద్‌లో నేను దుఆ చేసేవాడిని. ఈ క్రమంలో వారు నాకు వఖ్ఫేజదీద్ చందా వాగ్దానం చేశాను. దానిని చెల్లించు భాగ్యాన్ని కల్పించమని దుఆ చేయమని ఒక లేఖ వ్రాసారు. మరల ఇలా తెలిపారు. వఖ్ఫేజదీద్ సంవత్సరం ముగింపు సమయానికి అల్లాహ్ తాలా ఏదో విధముగా నాకు నా వాగ్దానం మేరకు చందా చెల్లించు భాగ్యాన్ని కల్పించాడు. మొత్తానికి నేను ఏ విధముగా చెల్లించాను. మరల ఇలా తెలిపారు. చందా చెల్లించిన కొన్ని రోజుల తరువాత గతంలో నేను పని చేసిన ఒక మాజి అధికారి నుండి నాకు ఫోన్ వచ్చింది. ఇంటర్వ్యూ కోసం నన్ను రమ్మని పిలిచారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నాకు ఉద్యోగం లభించింది. నేను చాలా ఆశ్చర్యపోయాను. ఎందుకనగా నన్ను పిలిచింది నా డైరెక్టర్ కాదు, నా సూపర్వేజరు అంతకన్నకాదు. నా మిత్రులు కూడ నన్నే ఎందుకు పిలిచారు అని ఆశ్చర్యపోతున్నారు. ఎందుకనగా సుమారు 7 సంవత్సరాల క్రితమే నేను అక్కడ పని మానివేశాను. మరల ఇలా తెలిపారు. ఈ వయస్సులో కూడ నాకు నేటి అవసరాలకు తగిన ఆదాయం అల్లాహ్ తాలా అనుగ్రహం వలన లభించింది.

సేనిగాల్‌లో తాంబకుండాకు చెందిన ఒక జమాఅత్ ఉన్నది. అక్కడి ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసారు. నేను పర్యటిస్తూ అన్ని చోట్ల చందాను చెల్లించు అంశంలో ప్రజలను ప్రోత్సహించుతూ వచ్చాను. ఈ క్రమంలోనే గత జుమాలో వినిపించిన ప్రజల ఘటనలను గూర్చి అక్కడి అహ్మదీయులకు వినిపిస్తూ వచ్చాను. ఉస్మాన్ సాహెబ్ అనే ఒక అహ్మదీయ మిత్రుడు ఇలా అన్నాడు. వారు బైఅత్ చేసిన సందర్భములో వారి ఆర్థిక స్థితి చాలా దీనముగా ఉండేది. బైఅత్ తరువాత తమవారు, పొరుగు వారు అందరు వారిని వ్యతిరేకించారు. వ్యతిరేకులు వారి ఇంటిని నాలుగు సార్లు నిప్పు అంటించడానికి ప్రయత్నించారు. ప్రతి సారి ఇంటికి చెందిన ఏదో ఒక భాగం కాలిపోయేది. వీరు తెల్పుచున్నారు. కాని ఎప్పటి నుండి అయితే క్రమంగా చందాలను చెల్లించడం ప్రారంభించానో అప్పటి నుండి వారిని అదృష్టం వరించింది. మరల ఇలా తెలిపారు. చందాల శుభముల వలన ప్రస్తుతం వారు ఒక మేడను నిర్మించుకున్నారు. గతంలో వారిది పూరి గుడిసే. కాని ఇప్పుడు వారిది పటిష్టమైన ఇళ్ళు. పిల్లలు కూడ నగరంలో చాలా మంచి విద్యను అభ్యసించుతున్నారు. ప్రతి సంవత్సరం ఇతర చందాలతో పాటు వఖ్ఫే జదీద్ చందాలను కూడ వారు ఒక ప్రామాణికంగా చెల్లించేవారు. మరల వారు ఇలా తెలిపారు. నా వ్యతిరేకులలో కొందరు చనిపోయారు, మరి కొందరు ప్రాణాలతో ఉన్నా కూడ చాలా దీనమైన స్థితిలో ఉన్నారు.

తంజానియా నుండి అమీర్ గారు ఒక రైతు ఘటనను ఈ విధముగా తెలిపారు. ఆ రైతు టమాట పంట వేశాడు. కుంటలు, చెరువుల నుండి నీటిని తీసుకవచ్చి పంటలను పండించేవాడు. ఇందుకోసం కిరాయిపై పంపు సెట్లను , పైపులను తీసుకవచ్చేవాడు. ఈ సంవత్సరం వర్షాలు చాలా తక్కువగా కురిసాయి. వ్యవసాయ పరిస్థితి చాల కష్టముగా మారింది. వారి చుట్టు ప్రక్కల రైతులు వారి సోంత బోరుల నుండి నీటిని పంటలకు పంపిణిచేసేవారు. కావున ఈ రైతును, అతని కష్టాలను చూసి నవ్వుకునేవారు. మరల ఇలా వ్రాసారు. మౌల్వీ గారు చందాలు చెల్లించమని నాతో అన్నారు. అందుకు నేను నా వద్ద ఉన్నటు వంటి 1000 షిల్లాంగ్‌లను చందాగా చెల్లించాను. మౌల్వీ గారు రసీదును ఇచ్చారు. మరుసటి రోజు ఈ రైతు మజ్లిస్ ఆమిలా సమావేశానికి వచ్చినప్పుడు మౌల్వీ గారు ఇలా అన్నారు. నేను చేసిన వ్యాపారానికి ప్రతి ఫలం లభించింది. ఎందుకనగా ఈ వర్షకాలపు మొదటి వర్షం ముందుగా నా వ్యవసాయ భూమిపైనే కురిసింది. మా చుట్టు నీళ్ళు చేరుకున్నాయి. అల్లాహ్ తాలా ఈ విధముగా అనుగ్రహించాడు.

సెరలేవన్ నుండి ముబల్లిగ్ గారు ఇలా వ్రాసారు: ఎలక్స్‌టాము గారు ఉపాధ్యాయులుగా, పరిశోధకులుగా కొనసాగుచున్నారు. సేరలేవన్‌కు చెందినవారు. ఇలా వ్రాసారు. వారి వసియ్యత్ చందా మరియు ఇతర చందాలలో కొంత బాకి ఉన్నారు. అందుకు కారణం గత సంవత్సరం ప్రభుత్వ కారణాల వలన వారు పని చేస్తున్న కార్యాలయ సంస్థలు జీతాలను చాలా ఆలస్యముగా చెల్లించారు. ఆ మధ్య కాలంలో వారి జీవనం చాలా కష్టముగా కొనసాగింది. మొత్తానికి వారు ఎక్కడి నుండో కొంత నగదును తీసుకవచ్చి వెంటనే చందాలను చెల్లించారు. ఆ కష్ట కాలంలో కూడ వారు వసియ్యత్ మరియు ఇతర చందాలను చెల్లించారు. మరల ఇలా వ్రాసారు. చందాలను చెల్లించిన తరువాత నన్ను వరి పంటకు చెందిన ఒక పరిశోధన కోసం గని కనాకరీ ఏర్పాటు చేసిన బృందంలో నన్ను కూడ ఎన్నుకున్నారు. నాకు ఒక మంచి ఇంటిని కూడ ఇచ్చారు. జల్సా సాలాన యు.కే 2022 కంటే ముందే నాకు ఇంట్లో ఎం.టి.ఏ మరియు టీ.విని అమర్చుకునే భాగ్యం లభించింది. అన్నింటిని మించి అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహమేమనగా జపాన్‌కు చెందిన కాగోషిమా యునివర్సిటీలో పి ఎచ్‌డి చేయడానికి అప్లికేషన్స్ పెట్టుకోగా ఆయా యూనివర్సిటి వారు నాకు ప్రాధాన్యతను ఇచ్చారు, నన్ను ఎన్నుకున్నారు. మరల ఇలా తెలిపారు. గత సంవత్సరం నేను జపాన్‌లోనే ఉన్నాను. జపాన్‌లో కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅతుతో అనుబంధాన్ని కొనసాగిస్తున్నాను. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నా కుటుంబానికి ఇంటి సౌకర్యాన్ని కల్పించడమే గాకుండా నా జీతంలోని కంత భాగాన్ని కూడ సేరలేవన్‌లో ఉన్నటు వంటి నా కుటుంబానికి చెల్లిస్తున్నారు. మరల ఇలా తెలిపారు. ఈ విషయం నా విశ్వాసాన్ని పెంచుటకు కారణమైనది. చందాల శుభముల వలనే అల్లాహ్ తాలా నన్ను ఇంతగా అనుగ్రహించాడు.

అహ్మదీయులలో ప్రత్యేకించి నూతన అహ్మదీయులకు కూడ అల్లాహ్ తాలా కొరకు తమ ధనము పట్ల ఎలాంటి ఆసక్తి కనబర్చని ఎన్నో ఉదాహరణలు మనకు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే సేరలేవన్‌కు చెందిన మొయాబా రీజన్‌కు చెందిన ఒక ముబల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసారు. జుమా ప్రసంగంలో వఖ్ఫే జదీద్‌ను ఆధారం చేసుకొని ప్రజలకు ఆసక్తిని కల్పించడం జరిగింది. ఈ క్రమంలోనే ఒక అనుచరుడు ఒక గొడ్డలిని తీసుకొని అడివికి వెళ్ళి, కట్టెలను కొట్టుకొని వచ్చి వాటిని అమ్మిన తరువాత వచ్చిన డబ్బులను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇచ్చినట్లుగా తెలిపాను. మరల ఇలా తెలిపారు. మా సమీపంలో డూడూ అనే ఒక గ్రామము ఉన్నది. అక్కడి నుండి అహ్మదీయులు జుమా నమాజు కొరకు మా వద్దకు వస్తారు. వారిలో నుండి ఇక స్వచ్ఛమైన అహ్మదీయ మిత్రులు ఖాసిం గారు ఒక రోజు మండుటెండలో మా వద్దకు వచ్చారు. చాలా పెద్ద మొత్తాన్ని చందాగా చెల్లించారు. ఆపై నా ఈ ఆధాయం మొత్తాన్ని వఖ్ఫే జదీద్ చందాగా స్వీకరించండి అని అన్నారు. అందుకు వారితో ఇందులో నుండి మీరు మీ నెలవారి ఖర్చుల కోసం కొంతైన తీసుకోండి అని నచ్చజెప్పగా, ఎంతో ఉత్సాహంతో వారు ఇలా అన్నారు. ఏ రోజు మీరు ఆ అనుచరుడి ఘటనను వినిపించారో ఆ రోజునే నేను కూడ ఆ విధముగానే సంపాదించి చెల్లించాలని భావించాను. అందుకే ఈ మొత్తం నగదును చెల్లిస్తున్నాను. అల్లాహ్ తాలాయే నాకు అనుగ్రహిస్తాడు.

మరల తంజానియాకు చెందిన అమీర్ గారు ఇలా వ్రాసారు. షియాంగా రీజన్‌కు చెందిన ఒక ముఅల్లిమ్ గారు ఇలా వ్రాసారు. సింబాచాయి అనే ఒక గ్రామము ఉన్నది. ఇదొక నూతన గ్రామము. ఇక్కడ కూడ జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. ఒక నూతన జమాఅతును ఏర్పాటు చేయడమైనది. డిసంబర్ వరకు 39

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| అహ్‌దీస్ బోధనలు | **“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

మంది బైఅత్ చేసి, జమాఅతులో చేరినారు. గత నెలలోనే ఈ జమాఅతు ప్రారంభించ బడింది. ముఅల్లిమ్ గారు ఇలా వ్రాసారు. డిసంబర్‌లో నేను మా ప్రాంత జమాఅతుల పర్యటన చేశాను. ఈ క్రమంలోనే ఈ నూతన జమాఅతును కూడ పర్యటించాను. ఈ గ్రామంలో బైఅత్‌చేయువారు గతంలో అధర్మికులుగానే ఉండేవారు. మతం పట్ల వారికి ఎలాంటి ఆసక్తి ఉండేది కాదు. అందుకే వారికి ధార్మిక విద్యను నేర్పించడం కోసం నమాజులను, ఖుర్‌ఆన్ బోధనలను నేర్పించుట వైపు శ్రద్ధను కనబర్చడం జరుగుతుంది. జొహరు నమాజ్ తరువాత శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడమైనది. అందులో ముఅల్లిమ్ గారు నమాజ్‌ను సల్వే విధానంతో పాటు ఇతర ధార్మిక అంశాలకు చెందిన విషయాలను గూర్చి నేర్పించడం జరిగింది. ఈ క్రమంలో ఒక అహ్మదీయ మిత్రుడు ముఅల్లిమ్ గారి బ్యాగులో రసీదు బుక్‌ను చూసి దానిని గూర్చి అడిగి తెలుసుకున్నారు. అందుకు ముఅల్లిమ్ గారు వారికి ఇది వఖ్ఫే జదీద్ చందా యొక్క సంవత్సరపు చివరి మాసం. మేము వాగ్దానాల ప్రకారం చందా వసూలు చేసి కేంద్రానికి నివేదికను పంపుతాము, అప్పుడు ఖలీఫతుల్ మసీహ్ వరకు మా నివేద చేరుతుంది. ఈ చందాను చెల్లించిన ప్రతి అహ్మదీయుడికి, వారి పేరున రసీదు ఇస్తాము అని చెప్పారు. అప్పుడే మరొక అహ్మదియ్య మిత్రుడు మరి మా చందాలను ఎప్పుడు వసూలు చేస్తారు? అని అడిగాడు. అందుకు ముఅల్లిమ్ గారు ఇప్పుడు మీ పరిస్థితులు చాలా భారంగా ఉన్నాయి. ఇప్పుడిప్పుడే మీరు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. ఇంకా మీకు శిక్షణను ఇవ్వాల్సి ఉన్నది. వచ్చే సంవత్సరం నుండి మిమ్ములను కూడ చందాలలో పాల్గొను నట్లు చేస్తాము అని అన్నారు. అందుకు ఆ నూతన అహ్మదీయులందరు అలాగైనచో మా పేర్లు ఖలీఫతుల్ మసీహ్ వద్దకు చేరుకోవా? అని అడిగారు.ఆపై అలా జరుగకూడదు అని అన్నారు. ఆ తరువాత అక్కడ ఉన్నటు వంటి సభ్యులందరు వారి వద్ద ఉన్న మొత్తాన్ని చందాగా చెల్లించారు. అక్కడి నుండి ముఅల్లిమ్ గారు బయలు దేరుతుండగా వారు ఇలా అన్నారు. మొల్వీసాహెబ్! వచ్చే సంవత్సరపు మా వాగ్దానాలను కూడ ఇప్పుడే తీసుకోని వెళ్ళండి. కావున వారు అక్కడ ఉన్నటు వంటి వారి నుండి వఖ్ఫే జదీద్ నూతన సంవత్సరపు వాగ్దానాలను కూడ సేకరించడం జరిగింది. నూతన అహ్మదీయులలో కూడ అల్లాహ్ తాలా ఈ విధముగా వారి విశ్వాసాన్ని పెంచుతున్నాడు. ఇలా వారిని విశ్వాసంతో నింపుతున్నాడు.

గేంబియాకు చెందిన అమీర్ గారు ఇలా వ్రాసారు: నార్త్ బేంక్‌కు చెందిన దూతబూలు అనే ఒక గ్రామం గలదు. అందులో జాలు సాహెబ్ అనే ఒక అహ్మదియ్య మిత్రుడు గలడు. వారి తండ్రిగారు అహ్మదీయుడు కాలేదు. వారు ఆ గ్రామానికి సర్పంచిగా కొనసాగుతున్నారు. చాలా వృద్ధాప్యానికి చేరుకున్నారు, కావున అనారోగ్యంగా ఉండేవారు. అందువలన వారికి బదులుగా వారి కుమారుడు ఆ గ్రామ వ్యవహారాలను చూసుకునేవాడు. ఇతడు అహ్మదీయుడు. వారు ఇలా తెలిపారు. ఒక రోజు ఒక ఇస్లామీయ ఎన్‌జీవో వారి గ్రామానికి వచ్చింది. వారు చెప్పిన ప్రకారంగా వారు ముసల్మానులకు సహాయర్థంగా 15వేల డిలాసీలను ఇవ్వాలను కుంటున్నారు. వారు వీరికి ఫోన్ చేసి, మేము మీ గురించి విన్నాము. మీరు చాలా మంచివారని, మంచి చేస్తారని తెలిసింది. మేము మీకు మరియు మీ తండ్రిగారికి కలిపి 30వేల డిలాసీలను ఇవ్వాలను కుంటున్నాము. కాని సమస్య ఏమిటంటే మీరు అహ్మదీయులు. ఒకవేళ మీరు అహ్మదియ్యత్‌ను వీడినచో మేము మీకు ఈ నగదును ఇస్తాము అని అన్నారు. అందుకు జాలూ గారు ఎన్‌జీవోలతో ఇలా అన్నారు. నాకు పైసల అవసరం లేదు. ఎందుకనగా అల్లాహ్ తాలా తన దాసులకు సరిపోవును అని జమాఅతు వారు మాకు నేర్పించారు. నేను ప్రతి సంవత్సరం 15వేల డెలాసీల కంటే ఎక్కువగానే చందాగా చెల్లిస్తున్నాను అని అన్నారు. ఈ సమాధానం వినివారు చాలా ఆశ్చర్యపోయి ఇలా అన్నారు. ఇంత మొత్తాన్ని మీరు జమాఅతుకు ఎందుకు చెల్లిస్తున్నారు?. నిజానికి మీరు పేదవారు కదా!. అందుకు ఆ అహ్మదియ్య మిత్రుడు నేను అల్లాహ్ తాలా నుండి పొందుతున్న అనుగ్రహాలను ప్రీతిని గూర్చిమమీకు తెలిసినచో మీరు కూడ ఇమాం మహ్దీ అలైహిస్సలాం గారి సమాజంలో చేరుతారు అని సమాధానం ఇచ్చారు.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | “అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. ” (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

ఇది వారి విశ్వాస పరిస్థితి. అల్లాహ్ తాలా ఆయా సుదూర ప్రాంతంలో ఉండే వారి ప్రజల మనస్సులో సృష్టిస్తున్నాడు. ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్యశిష్యున్ని విశ్వసించిన తరువాత వారి విశ్వాసాన్ని పటిష్టం చేస్తూ వస్తున్నాడు.

కాంగోకొనిషా సా కు చెందిన అమీర్ గారు ఇలా వ్రాసారు. జుమా ప్రసంగం మధ్యలో చందాలను గూర్చి వివరించడం జరిగింది. ఆ రోజునే పోలీస్‌లో పని చేస్తున్న నూరొద్దీన్ అనే ఒక స్వచ్ఛమైన అహ్మదీయ మిత్రుడు మన ముఅల్లిమ్ గారికి ఫోన్ చేసి ఇంటికి రమ్మని ఆహ్వానించాడు. ఆపై ఇలా అన్నాడు. నేను కొంత కాలం నుండి కొంత నగదును అత్యవసరం కొరకు కూడబెట్టుతూ వస్తున్నాను. కాని ఈ రోజు జుమా ప్రసంగంలో మురబ్బి గారు వఖ్ఫే జదీద్ చందాను గూర్చి వివరించారు. కావున నేను ఆ నగదును చందాగా చెల్లించాలని భావిస్తున్నాను. అలా వారు వఖ్ఫే జదీద్ లో 2లక్షల 10వేల ఫ్రాంక్‌లను చెల్లించారు. వారి జీతం దృష్ట్యా ఇది చాలా అసాధారణమైన త్యాగం. ఇది అభిమానంగల వారు అల్లాహ్ తాలా మార్గంలో చేయునట్టి ఆర్థిక త్యాగాలు.


మిసీడోనియాకు చెందిన ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసారు. ఇక్కడ ఉన్నటు వంటి అహ్మదీయులందరు సుమారుగా పేదవారే. కాని వారు కూడ ఆర్థిక త్యాగాలలో పాలు పంచుకునేవారు. ఒక అహ్మదీయ్య మిత్రుడు ఫసీల్ గారు 1995లో జర్మనీలో బైఅత్ చేశారు. వివిధ దేశాలలో వారు పని చేసేవారు. ఆ తరువాత మిసీడోనియాకు తిరిగి వచ్చారు. మొదట వారు జమాఅతుతో చాలా తక్కువగా సంప్రదింపులు జరిపేవారు. ఆ తరువాత సంప్రదింపుల పరంపర పెరుగుతూ వచ్చింది. గత ఈదుల్ అజ్‌హా పండుగా సందర్భముగా వారు మిషన్‌లో రెండు మూడు రోజుల పాటు ఉన్నారు. ఆ సమయంలో వారికి జమాఅతు చేయునట్టి ఆర్థిక త్యాగాలను గూర్చి తెలియజేయడమైనది. తప్పనిసరి చెల్లించు చందాలతో పాటు ఇతర చందాలు మరియు తహ్‌రీకే జదీద్, వఖ్ఫే జదీద్‌లను గూర్చి కూడ వివరించడమైనది. మరల ఇలా తెలిపారు. 10 నుండి 12 రోజుల తరువాత నేను వారిని కలవడానికి నగరానికి వెళ్ళాను. తిరిగి వస్తుండగా వారు నాకు 10వేల దీనారులను చందాగా అందించారు. ఇక్కడి కరెన్సీ ప్రకారంగా 63 యూరోలు. ఈ మిత్రుడు నిరుధ్యోగి. చాలా రోజులుగా ఈ మిత్రునికి పని దొరకడం లేదు. అందుకు నేను మేము మీ పరిస్థితిని చూస్తున్నాము. కావున మీరు మీ అవసరాల కోసం కొంత నగదును తీసుకోండి. మీ కుటుంబ సభ్యులపై ఖర్చు చేయండి. ఎందుకనగా మిసోడియా దేశం దృష్ట్యా ఇది చాలా పెద్ద మొత్తం. అయినా కూడ ఆ మిత్రుడు ఎంతో సంతోషంగా, ఉత్సాహంగా ఈ నగదును తన తరుపున మరియు తన కుటుంబ సభ్యుల తరుపున వఖ్ఫే జదీద్ చందాగా సేకరించాలని పట్టుపట్టినారు. అల్లాహ్ తాలా వారి కోసం తగిన ఏర్పాటు చేస్తాడని కూడ తెలిపారు.

మొత్తానికి వీరు త్యాగాలను చేయువారు. వారికి నగదు అవసరం ఉన్నప్పటికి వారు ఆ నగదును అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయుచున్నారు.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. “ నగదును ప్రేమిస్తూ అల్లాహ్ ను ప్రేమించడం మీకు ఏ మాత్రం తగదు. కేవలం ఒకదానినే ప్రేమించాలి.

అల్లాహ్‌ను ప్రేమించువారు చాలా అదృష్టవంతులు, ఒకవేళ మీలో ఎవరైన అల్లాహ్ తాలాను ప్రేమిస్తున్నచో, అతని మార్గంలో ఖర్చు చేయుచున్నచో, ఇతరుల ధనం కంటే మీ ధనంలోనే ఎక్కువ సంవృద్ధి కల్గుతుందని నేను ఖచ్చితముగా తెల్పగలను. ఎందుకనగా ధనము స్వయముగా రాదు, దేవుని సంకల్పంతో వస్తుంది. కావున ఎవరైతే దేవుని కోసం కొంత భాగపు ధనాన్ని వదులు కుంటారో వారు తప్పకుండా దానిని పొందుతారు. ”(మజ్మూఅ ఇష్తిహారాతు, సంపుటి 3, పుట 323, నజారతు నషర్ వ ఇషాఅతు, ఖాదియాను 2019).

కావున త్యాగం చేయునట్టి ప్రతి అహ్మదీయుడు ధనం అల్లాహ్ తాలా వైపు నుండి వస్తుందనుటకు ఒక సత్యనిదర్శకుడు. హుజూర్ (అ) తెల్పిన ప్రతి విషయం సత్యం. అల్లాహ్ తాలా ఈ తాగ్యాలను చేయునట్టి వారి ప్రామాణికాలను ఇంకా పెంచుకొను భాగ్యాముమను కల్పించుగాకా!. పరిస్థితులు మెరుగ్గా ఉన్నవారు, త్యాగపు

సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్
SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA

ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

ప్రామాణికాలు ఉన్నతముగా లేనివారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఈ ఉపదేశమును అర్థం చేసుకొందురు గాకా!. హుజూర్ (అ) ఇలా తెలిపారు. "నేను పదే పదే తెల్పుచున్నాను, అల్లాహ్ తాలా మీ సేవలకు ఏ మాత్రం ఎదురుచూడువాడు కాడు. మీకు సేవ చేయు భాగ్యాన్ని కల్పించి అతడు మీకు ఉపకారం చేస్తున్నాడు. "(మజ్మూఅ ఇష్తిహారాతు, సంపుటి 3, పుట 324, నజారతు నష్ర్ వ ఇషాఅతు ఖాదియాన్ 2019) పిసినారి తనంను చూపువారు, ఈ విషయంలో ఆలోచించుకోవాలి. అల్లాహ్ తాలా జమాఅతులో ఉన్న సంపన్నులకు కూడ ఈ విషయాన్ని అర్థంచేసుకునే భాగ్యాన్ని కల్పించుగాకా!.

ఇప్పుడు ఈ ఘటనల ప్రస్తావన తరువాత గత సంవత్సరం వఖ్ఫే జదీద్‌కు చెందిన లెక్కలను మీ ముందు ప్రస్తావించుతాను. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వఖ్ఫే జదీద్65వ సంవత్సరం 31 డిసంబర్‌కు ముగిసిపోయింది. జనవరి 1 వ తేది నుండి నూతన సంవత్సరం ప్రారంభమైనది. జమాఅతు 12.2 మిలయనుల కంటే ఎక్కువ అనగా 1 కోటి 22 లక్షల 15 వేల ఫౌండుల త్యాగాన్ని సమర్పించినది. ప్రాపంచిక ఆర్థిక మాంధ్యం ఏర్పడిన కూడ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 9 లక్షల 28వేల ఫౌండ్ల అధిక త్యాగం చేశారు. అల్‌హందులిల్లాహ్.

వసూలు పరంగా చూసినచో ప్రపంచ జమాఅతులలో ఇంగ్లాండ్ మొదటి స్థానంలో ఉన్నది. ఇంగ్లాండ్ తరువాత రెండవ స్థానంలో కెనడా ఉన్నది, మూడవ స్థానానికి జర్మనీ వెళ్ళింది. అమెరికా నాలుగవ స్థానంలో, భారతదేశం 5వ స్థానంలో, ఆస్ట్రేలియా 6వ స్థానంలో, మిడిల్ ఈస్ట్‌కు చెందిన ఒక జమాఅత్ 7వ స్థానంలో, ఇండోనేషియా 8వ స్థానంలో, మిడిల్ ఈస్ట్‌కు చెందిన ఒక జమాఅతు 9వ స్థానంలో, బెల్జియం 10వ స్థానంలో గలవు.

సంఖ్యా పరంగా చూసినచో అమెరికా 1వ స్థానంలో, స్వీజర్లాండ్ 2వ స్థానంలో, ఇంగ్లాండు 3వ స్థానంలో, ఆస్ట్రేలియా 4వ స్థానంలో, కెనడా 5వ స్థానంలో... ఉన్నాయి.

ఆఫ్రీకాకు చెందిన జమాఅతుల పరంగా చూసినచో మొదటి స్థానంలో ఘానా, మారిషేస్ రెండవ స్థానంలో, నైజీరియా మూడవ స్థానంలో, బుకీనా ఫాసు నాలుగవ స్థానంలో, తంజానియా 5వ స్థానంలో, లైబీరియా 6వ స్థానంలో, గేంబియా 7వ స్థానంలో, యుగాండా 8వ స్థానంలో, సెరాలేవన్ 9వ స్థానంలో, బెనీన్ 10వ స్థానంలో గలవు.

సభ్యుల పరంగా చూసినచో ఈ సంవత్సరం 61వేల మంది సభ్యులు నూతనముగా పాల్గొన్నారు. మొత్తంగా చూసినచో 15లక్షల 6వేల మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ సభ్యుల పెరుగుదల కోణంలో చూసినచో ఈ క్రింది దేశాలు ఈ విధమైన క్రమంలో ఉన్నాయి. యుగాండా మొదటి స్థానంలో, గనిబసావు, కేమ్రోన్, కాంగోబ్రెజిల్, నైజీరియా, కాంగో కన్సాసా , బంగ్లాదేశంలను ప్రత్యేకముగా చెప్పుకోవచ్చును.

వసూలు పరంగా చూసినచో ఇంగ్లాండుకు చెందిన పది పెద్ద నగర జమాఅతులు ఇలా గలవు. ఫార్నమ్ మొదటి స్థానంలో, వార్స్టేర్ పార్క్ రెండవ స్థానంలో, వాల్సాల్ మూడవ స్థానంలో, ఇస్లామాబాదు నాల్గవ స్థానంలో, జిలింగం 5వ స్థానంలో, సౌత్ చీమ్ ఆరవస్థానంలో, ఆల్డర్‌షాట్ సౌత్ ఏడవ స్థానంలో, బ్రెడ్‌ఫోర్డు ఎనిమిదవ స్థానంలో, చీమ్ 9 స్థానంలో, యూల్ 10 స్థానంలో గలవు.

ప్రాంతాల వారిగా చూసినచో వారిలో బైతుల్ ఫుతుహ్ రీజన్ మొదటి స్థానంలో, ఇస్లామాబాద్ రెండవ స్థానంలో, మస్జిద్ ఫజల్ మూడవ స్థానంలో, మిడ్‌లాండ్ నాల్గవ స్థానంలో, బైతుల్ ఎహ్‌సాన్ 5వ స్థానంలో.

అత్ఫాల్ కార్యాలయం ప్రకారంగా చూసినచో మొదటి 10 జమాఅతులు ఈ విధముగా గలవు, ఆల్డర్ షాట్ సౌత్ మొదటి స్థానంలో, ఇస్లామాబాద్ రెండవ స్థానంలో, వాల్‌సాల్ , ఆ తరువాత ఫార్నహం, ఆ తరువాత రోహ్యాంటన్ వాలే, ఆల్డర్ షాట్ నార్త్, మిచ్చంపార్క్, బోర్డన్, సౌత్ చీమ్, బైతుల్ ఫుతూహ్.

చిన్న జమాఅతుల పరంగా చూసినచో మొదటి 5 జమాఅతులు ఈ విధముగా గలవు. స్పేయిన్ వేలి, కేత్లీ, నార్త్ వేలీస్, నార్త్ హేమ్ప్టోటోన్, సవానజి, కెనడాకు చెందిన అమారతుల దృష్ట్యా వాన్ మొదటి స్థానంలో, ఆ తరువాత వాన్‌కోవీర్, ఆ తరువాత కాల్గెరి, పీస్ విలేజ్, ట్యూరాంటో, బ్రామ్ప్టన్ వేస్‌లు గలవు.

కెనడాకు చెందిన 10 పెద్ద జమాఅతులు ఈ విధముగా గలవు. ఇంతకు ముందు చెప్పినవి అమారతులు. ఇవి పెద్ద జమాఅతులు. మిల్టన్ వెస్ట్, హదీఖ అహ్మద్, మిల్టన్ ఈస్ట్, విన్నిపెగ్, స్కాటోన్ బైతుర్రహ్మాన్, దర్హం వెస్ట్, అట్టావా వెస్ట్, ఇన్నిస్ ఫిల్, రెజీనా, అబ్బోస్ ఫోర్డ్.

అత్ఫాలు పరంగా చూసినచో వాన్ మొదటి స్థానంలో, పీస్ విలేజ్ రెండవ స్థానంలో, టొరాంటో వెస్ట్ మూడవ స్థానంలో, ఆ తరువాత కాల్గేరి, బ్రమ్ఫుటన్ ఈస్ట్,

అత్ఫాల్ కార్యాలయపు 5 ప్రత్యేకమైన జమాఅతులు ఈ విధముగా గలవు. ఇంతకు ముందు చెప్పినవి అమారతులు. ఇప్పుడు జమాఅతులు. ఏరిడ్రై, సేయింట్ కేత్రినెస్, హదీఖే అహ్మద్, ఇన్స్‌పీల్, బ్రాడ్‌ఫోర్ట్ ఈస్ట్.

జర్మనీకి చెందిన 5అమారతులు ఈ విధముగా ఉన్నాయి. మొదటి స్థానంలో హంబర్గు, రెండవ స్థానంలో ఫ్రాంక్ ఫోర్టు, మూడవ స్థానంలో వేజ్‌బదన్, నాలుగవ స్థానంలో గ్రాస్‌గేరావు, 5వ స్థానంలో రైడ్‌స్టాడ్‌లు గలవు.

మొదటి 10 జమాఅతులు ఈ విధముగా ఉన్నాయి. రోడర్‌మార్క్, రోడ్‌గావు, మైంజ్, హల్కా బైతుర్రషీదు, నౌఇస్, ఫ్లోర్స్‌హాయిమ్, నిద్దా, మహ్ది ఆబాదు, ఫ్రెడ్‌బర్గ్, కోబ్లెంజ్

అత్ఫాలుకు చెందిన 5 రీజన్లు ఈ విధముగా ఉన్నాయి. హెస్సన్ మిట్టే, హెస్సేన్ సౌత్ వెస్ట్, హెంబర్గ్, తావున్స్, వేజ్‌బాదాన్.

అమెరికాకు చెందిన మొదటి 10 జమాఅతులు ఈ విధముగా గలవు: మేరిలాండ్, నార్త్‌వర్జీనియా, లాస్ ఎంజిల్స్, డెట్రాయిట్, సెలికాన్ వెల్లి, బోస్టన్, ఆస్టన్, ఓష్‌కోష్, రోచస్టర్, పియోనిక్స్,

అత్ఫాలుకు చెందిన 10 జమాఅతులు ఇలా గలవు. సౌత్ వర్జీనియా, నార్త్ వర్జీనియా, మేరిలాండ్, సైయిటల్, ఓర్లాండో, ఆస్టన్, సిలికాన్ వేలి, ఔష్‌కోష్, పోర్టులేండ్, జాయిన్.

పాకిస్తాన్‌కు చెందిన మొదటి పది జమాఅతులు ఇలా గలవు. ఆర్థిక మాంధ్యము ఏర్పడడం వలన కరెన్సీ విలువ పడిపోయినా కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన చాలా ఎక్కువగా చందాలు చెల్లించారు. ఫౌండ్‌తో పోల్చినచో వారి కరేన్సీకి ఏ మాత్రం విలువలేదు. అయినా కూడ వారు చాలా మంచి ఆధాయంను సమర్పించినారు.

జమాఅతులలో ప్రథమ స్థానం లాహోర్, ఆ తరువాత రబ్వా, తరువాత కరాచి, జిల్లాల ప్రకారంగా ఇస్లామాబాద్, తరువాత సియాల్కోట్, తరువాత ఫైసలాబాద్, గుజరాతు, గోజ్రనువాలా, సర్గోదా, ఉమర్ కోట్, ముల్తాన్, మీరుపూర్ ఖాస్, తరువాత దేరాఘాజిఖాన్.

వసూలు ప్రకారంగా చూసినచో 10 జమాఅతులు ఈ విధముగా గలవు. ఇస్లామాబాద్ నగరం, డిఫెన్స్ లాహోర్, టౌన్‌షిప్ లాహోర్, దారుజ్జికర్ లాహోర్. మాడల్‌టౌన్ లాహోర్, అల్లామ ఎక్బాల్ టౌన్ లాహోర్, రావల్పిండినగరం, అజీజబాద్ కరాచి, సిమన్ ఆబాద్ లాహోర్, మొగల్‌పూర లాహోర్.

అత్ఫాలు కార్యాలయం ప్రకారంగా మొదటి మూడు జమాఅతులు మొదటి లాహోర్, రెండవది రబ్వా, కరాచి మూడవ స్థానం.

అత్ఫాలు కార్యాలయం ప్రకారంగా జిల్లాల స్థానాలు ఈ విధముగా గలవు. ఇస్లామాబాద్ ప్రథమం స్థానంలో, సియాల్కోట్, ఫైసలాబాద్, సర్గోదా, ఉమర్‌కోట్, మీర్‌పూర్ ఖాస్, నార్వోవాల్, నన్కాన సాహెబ్, జీలహం, కోయిటా.

అసాధారణ స్థితిలో కృషి చేసిన చిన్న జమాఅతులు ఈ విధముగా గలవు. మొత్తం చిన్నవి కావు. వీటిలో నగరాలు కూడ ఉన్నాయి. గుజ్రానువాలా నగరం, గుల్షన్ జామి కరాచి, సదరు కరాచి, రావల్పిండి క్యాంట్, బైతుల్ ఫజల్ ఫైసలాబాద్, కరీంనగర్ ఫైసలాబాద్, సియల్కోట్ నగరం, పేషావర్, సర్గోదా, ఓకాడా.

భారతదేశానికి చెందిన మొదటి 10 రాష్ట్రాలు ఈ విధముగా ఉన్నాయి. కెరళా, తమిళనాడు, కర్నాటకా, జమ్ముకశ్మీరు, తెలంగాణ, ఒడిస్సా, పంజాబ్, వెస్ట్ బెంగాలు, మహారాష్ట్రా, ఢిల్లి.

భారతదేశానికి చెందిన మొదటి 10 జమాఅతులు ఈ విధముగా ఉన్నాయి. కోయంబత్తూరు, హైదరాబాద్, ఖాదియాన్, కేరలాయి, పత్తాపెర్యాం, బెంగళూరు, మేలాపాలం, కలకత్తా, కాలికట్, కేరంగ్.

ఆస్ట్రేలియాకు చెందిన 10 జమాఅతులు ఇలా గలవు. కాసిల్ హిల్, మల్బర్న్ లాంగ్‌వారిన్, మార్సడన్ పార్కు, లోగన్‌ఈస్ట్, మెల్బోర్న్‌బెర్విక్, పెన్నిరితు, పేర్తు, ఎడిలైడ్ సౌత్, మెల్బొర్న్కలాయిడ్, ఎడిలెట్ వెస్ట్.

పెద్దల పరంగా చూసినచో వారి జమాఅతులు ఈ విధముగా గలవు. కాసల్‌హిల్, మెల్బోర్న్‌లాంగ్ వార్న్, మార్సడన్ పార్కు, మెల్బోర్నుబెర్విక్, లోగన్‌ఈస్ట్, పెనిరీతు, పేర్తు ఎడిలైడ్ సౌత్, ఎడిలైట్ వెస్ట్, మెల్బొర్ను కలాయిడ్.

అత్ఫాలు పరంగా చూసినచో మెల్బొర్నులాంగ్‌వారన్, లోగన్‌ఈస్ట్, పెనిరితు, పేర్తు, కాసల్ హిల్, మెల్బొర్నుక్లైడ్, ఎడిలైడ్ సౌత్, మల్బొర్ను బేర్విక్, మౌంటుడ్రైట్, మల్బొర్ను వెస్ట్.

అల్లాహ్ తాలా సభ్యులందరి సంతానం, సంపదలలో అసంఖ్యాకమైన శుభములను కల్గించుగాకా!. ఆమీన్.

# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి జీవిత చరిత్ర. దేవునిపై గల నమ్మకం మరియు దుఆల ఆమోదిత దర్పణంలో.

ఉపన్యాసం: మునీర్ అహ్మద్ ఖాదిం గారు, ఎడిష్నల్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ దక్షణ భారతదేశం.

గౌరనీయులైన సమావేశ అధ్యక్షుల వారు, సభలో పాల్గొన్న సభ్యులు అందరికి అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబరు కాతవు. మీరు అందరు విన్నట్లుగానే ఈ భవదీయుడి ఉపన్యాస శీర్షిక " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత చరిత్ర దేవునిపై గల నమ్మకం మరియు దుఆల ఆమోదిత దర్పణంలో " గలదు. శ్రోతలారా! అల్లాహ్‌పై నమ్మకాన్ని పెంచుకోవడం, అతన్నే పూర్తిగా నమ్మడం, అతని ముందే దుఆల కోసం మోకరిల్లడం వంటి లక్షణాలన్నియు ఒకదానితో మరొకటి ముడిపడి యున్నది. ఎవరైతే అల్లాహ్‌పై నమ్మకాన్ని పెంచుకుంటారో వారు ప్రపంచపు ఇతరులపై నమ్మకాన్ని వీడుతారు. ఇతరులతో సత్సంబంధాలను తెంచుకుంటారు. దేవుని దాసులుగా పిలువబడుతారు. వారి చేతులు కేవలం అల్లాహ్ తాలా వైపు మాత్రమే ఎత్తబడుతాయి. కావున పవిత్ర ఖుర్ఆన్‌లో ఇలాంటి దైవదాసులను గూర్చి, వారి దుఆలను గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. దైవదాసులు తమ శత్రువు మూకల అల్లరుల నుండి తమను తాము రక్షించుకోబడుటకు అల్లాహ్ తాలాపైనమ్మకాన్ని పెంచుకుంటూ ఈ విధముగా దుఆలు చేస్తుంటారు.

రబ్బనా అలైక తవక్కల్‌నా వ ఇలైక అనబ్‌నా వ ఇలైకల్ మసీరు

ఓ మా సంరక్షకుడా! నీపైనే మేము నమ్మకాన్ని పెంచుకుంటాము, నీ ముందే మేము మోకరిల్లుతాము, నీ వద్దకు తిరిగి చేరుకుంటాము. (ముమ్తహినా:5)

వసియ రబ్బునాకుల్ల షైయిన్ ఇల్మన్ అలల్లాహి తవక్కల్‌నా

మా సంరక్షకుడు విజ్ఞాన పరంగా అన్నింటిపై ఆధిక్యతను కల్గినవాడు, అల్లాహ్‌పైనే మేము నమ్మకాన్ని పెంచుకుంటాము. ఓ మా సంరక్షకుడా! మా మరియు మా జాతి ప్రజల మధ్య సత్యమైన తీర్పును వెలువడించుము.

ఈ భవదీయుడు తన ఉపన్యాసం ప్రారంభమును విశ్వనాయకుడైన హజ్రత్ ముహమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ దుఆతో ప్రారంభిస్తున్నాడు. ఈ దుఆ ద్వారా కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతగా నమ్మకాన్ని కల్గియున్నారో, ఏ విధముగా దుఆలు చేసేవారో మనకు తెలుస్తుంది.

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా దుఆ చేసేవారు.

" ఓ అల్లాహ్ నేను నీ పట్ల విధేయతను చూపుతున్నాను. నిన్నే విశ్వసించుతున్నాను, నీపై నమ్మకాన్ని పెంచుకుంటున్నాను. నీ ముందే మోకరిల్లుతున్నాను, నీ సహాయంతోనే శత్రువులతో పోరాడుతున్నాను. ఓ నా అల్లాహ్! నేను నీ గౌరవ అభయాన్ని కోరుతున్నాను. నీవు కాకుండా మరే ఆరాధ్యుడు లేదు. నీవే నన్ను భ్రష్టత్వం నుండి కాపాడుము. నీవు సజీవుడవు. నీవు తప్ప మరేవరు సజీవులుగా లేరు. జిన్నాతులు మరియు మానవులు అందరు అంతరించిపోవల్సినదే. (ముస్లిం కితాబు జ్జికర్, ఆధారం, ఖుత్బాతే మస్రూరు, సంపుటి 3, పుట 224)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆ మరియు అల్లాహ్‌పై గల నమ్మకాన్ని గూర్చి ఈ విధముగా బోధించారు.

" ఎవరైతే ఎక్కువగా అల్లాహ్‌ను స్మరించుకుంటారో వారే అల్లాహ్‌పై నమ్మకాన్ని పెంచుకుంటారు. కావున దేవునిపై నమ్మకాన్ని పెంచుకోవడానికి దైవ స్మరణ చేయవలసి ఉంటుంది. ఎందుకనగా ఎప్పటి వరకైతే ఇతరులపై నమ్మకం, ఆశ వంటి సంబంధాలు ఉన్నంత వరకు అల్లాహ్ తాలాపై స్వచ్ఛమైన నమ్మకం ఏర్పడదు. ఎప్పుడైతే అతడు అల్లాహ్‌తో అనుబంధాన్ని పెంచుకుంటాడో అప్పుడు అతడు ప్రపంచపు అనుబంధాలను తెంచుకుంటాడు. ఆపై దేవునిలో లీనమైపోతాడు. సంపూర్ణమైన నమ్మకం కల్గినప్పుడే ఇలా సాధ్యమవుతుంది. మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విధముగా సంపూర్ణ స్థాయిలో దైవంలో లీనమైపోయారో, ఆ విధముగానే అల్లాహ్‌పై సంపూర్ణ నమ్మకాన్ని కల్గియున్నారు. ఈ కారణం చేతనే ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్నటు వంటి వారి జాతి మరియు తెగల నాయకులను గూర్చి ఏ మాత్రం పట్టించుకోలేదు. వారి వ్యతిరేకతల వలన ఏ విధముగా కూడ ప్రభావితం చెందలేదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిలో ఒక మహోన్నత స్థాయికి చెందిన నమ్మకం అల్లాహ్‌పై ఉండేది. అందుకే అంతటి అద్భుతమైన భారాన్ని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఎత్తుకున్నారు. ప్రపంచం మొత్తాన్ని వ్యతిరేకించారు, వారి ఉనికినే ఏ మాత్రం లెక్క చేయలేదు. నమ్మకానికి ఇదొక గొప్ప ఆదర్శం, ఇందుకు ఉదాహరణ ప్రపంచంలో మరెక్కడా లభించదు. ఎందుకు లభించదనగా ఈ క్రమంలో దేవునిలో లీనమై ప్రపంచాన్ని వ్యతిరేకించడం జరుగుతుంది. ఎప్పటి వరకైతే అల్లాహ్‌ను సందర్శించడం జరుగదో అప్పటి వరకు ఈ స్థితి నెలకొనదు. ఒకదాని తరువాత మరొక ద్వారము తప్పకుండా తెరుచుకుంటుంది అనే నమ్మకం ఏర్పడనంత వరకు ఇది సాధ్యం కాదు. ఎప్పుడైతే ఈ నమ్మకం, విశ్వాసం ఏర్పడుతుందో అప్పుడు వారు తమ ప్రియమైన వారిని కూడ దేవుని మార్గంలో శత్రువులుగా భావిస్తుంటారు. ఇలా చేసుకోవడానికి గల కారణం దేవుడు ఇతరులను మిత్రులుగా చేస్తాడు అనే నమ్మకాన్ని కల్గియుంటారు. ఒకవేళ ఆస్తులను కోల్పోయినా కూడ అంతకంటే ఉత్తమమైనవి లభిస్తాయని నమ్మకాన్ని కల్గియుంటారు.

సారంశమేమనగా, దేవుని ప్రీతికి ప్రాధాన్యతనివ్వడాన్నే తబత్తులు (దైవంలో లీనమవడం) అంటారు. మరల దైవాంశుడు మరియు దైవనమ్మకస్తుడు సమానంగా ఉంటాయి. దైవాంశుడు కావడానికి దైవనమ్మకస్తుడు కావలెను. దైవనమ్మకానికి దైవాంశుడు నిబంధన. ఈ విషయంలో ఇదే మా అభిమతం.

(మల్ఫూజాత్ సంపుటి , పుట 554-555)

ఈ భవదీయుడు ఈ క్రింద సీరతుల్ మహ్ది రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజియల్లాహ్ అన్‌హు గారి ద్వారా నమ్మకం మరియు దుఆల ఆమోదితంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి విశ్వాస భరిత కొన్ని కథనాలను మీ ముందు ప్రస్తావించుతాను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఎంతటి అసాధారణమైన నమ్మకం ఉండేదో, అల్లాహ్ తాలా ఉనికిపై హుజూర్ (అ)కు ఎంతటి విశ్వాసంఉండేదో హజ్రత్ చౌద్రీ హాకిం అలీ సాహెబ్ రజియల్లాహ్ అన్‌హు ఇలా తెలిపారు. ఒకసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. మాకు ఏదైన ఇబ్బంది కల్గినచో ఉదాహరణకు ఏ శత్రువైనా మాపై ఏదేని వ్యాజ్యమును మోపినచో లేదా ఇలాంటి మరేదైనా సమస్య ఎదురైనచో ఆ సమయంలో అల్లాహ్ తాలా మా ఇంటికి వచ్చినట్లుగా అనిపిస్తుంది. (సీరతుల్ మహ్ది రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి , సంపుటి 2, భాగం 4, కథనము 1169)

ఎప్పుడు ఏ వ్యతిరేకితో చర్చించినా కూడ హుజూర్ (అ) కేవలం అల్లాహ్ తాలా ఉనికిపై మాత్రమే నమ్మకాన్ని కల్గియుండేవారు. అల్లాహ్‌నే సహాయంను ఆర్జించేవారు. అతని నుండి కాకుండా మరెవరి నుండి సహాయంను పొందుటకు ఇష్టపడేవారు కాదు. ఈ క్రమంలోనే హజ్రత్ మున్షి జఫర్ సాహెబ్ కపూర్తలా రజియల్లాహ్ అన్‌హు గారు ఈ విధముగా తెలిపారు. ఆథము తో చర్చలు జరుగుచున్నప్పుడు ఆథం ఒకసారి కొన్ని ప్రశ్నలు వేశాడు. వాటిని విని కొంత మంది భయపడిపోయారు. వాటికి వెంటనే సమాధానం ఇవ్వడం జరుగదు. కొందరు సభ్యులు ఒక కమిటిని ఏర్పాటు చేసి ఖుర్ఆన్ మరియు ఇంజీల్ ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు సహకరించాలని చూశారు. హజ్రత్ మున్షి సాహెబ్ రజియల్లాహ్ అన్‌హు ఇలా తెలిపారు. నేను మౌల్వీ అబ్దుల్ కరీం సాహెబ్ రజియల్లాహ్‌తోహాస్యంగా ఇలా అన్నాను. ప్రవక్తలు కూడ సలహాల ద్వారా నడుస్తారా? . అంతలోనే హజ్రత్ సాహెబ్ గారు ( హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం) వచ్చారు. హుజూర్ కొన్ని విషయాలను మాట్లాడివెళ్ళుచున్నారు. అప్పుడు మౌల్వీ అబ్దుల్ కరీం గారు నిలబడి ఇలా అన్నారు. ఒకవేళ నిన్నటి ప్రశ్నల కొరకు సలహాలు తీసుకున్నచో ఎలాంటి పొరపాటు అనబడుకదా! . అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నవ్వుతూ ఇలా అన్నారు " మీ దుఆలు చాలు". ఆ తరువాత వెంటనే వెళ్ళిపోయారు. ఈ కథనము మిర్జా సాహెబ్ గారు పండితులను దాచుకొని వారి ద్వారా పుస్తకాలను వ్రాయడంలో సహకరిస్తుంటారు అని ఆరోపణలు చేయువారికి సమాధానంగా సరిపోతుంది అని కూడ భావిస్తున్నాము.

(సీరతుల్ మహ్ది, కథనము సంఖ్య 515)

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి అల్లాహ్ తాలా ఉనికిపై ఎంతటి నమ్మకం ఉండేదనగా అందుకు ఉదాహరణగా ఇలా చెప్పుకోవచ్చును. వారు (అ) అల్లాహ్ తాలాపై కాకుండా మరొకరిపై నమ్మకాన్ని కల్గియుండడాన్ని అవిశ్వాసంగా భావించేవారు. ఇందుకోసం హజ్రత్ మున్షి జఫర్ అహ్మద్ గారు

కపూర్తల రజియల్లాహ్ అన్‌హుగారి మరొక కథనమును మీ ముందు ప్రవేశ పెట్టుచున్నాను. వారు రజి ఇలా తెలిపారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి తల నొప్పి వస్తూపోతూ ఉండేది. ఒక వైద్యుడిని గూర్చి విన్నారు. ఈ వైద్యంలో వారికి చాలా అనుభవం ఉన్నట్లు తెలిసింది. కావున అతనికి డబ్బులు పంపించి పిలిపించడం జరిగింది. అతడు దూరం నుండే హుజూర్ అలైహిస్సలాంను చూశాడు. ఆ తరువాత రెండు రోజులలోనే మీ తల నొప్పిని బాగుచేస్తాను అని అన్నాడు. అతని మాటలు విని హుజూర్ (అ) వెంటనే లోనికి వెళ్ళారు. ఆపై హజ్రత్ మౌల్వీ నూరొద్దీన్ గారికి ఒక చిట్టి వ్రాసారు. నేను అతనితో వైద్యం చేయించుకోను. అతడు దేవుని వలే మాట్లాడుతున్నాడు. అతనికి తిరుగు ప్రయాణం కోసం డబ్బులు ఇచ్చి పంపించండి. అంతేగాకా మరో 20 నుండి 25 రూపాయల వరకు ఇవ్వండి అని తెలిపారు. ఇవి ఇచ్చి అతనిని తిరిగి పంపండి అని ఆదేశించారు. కావున అలాగే చేశారు. (సీరతుల్ మహ్దీ, కథనము సంఖ్య 1038)

ఇప్పుడు ఈ భవదీయుడు దుఆల ఆమోదంను గూర్చి సీరతుల్ మహ్దీ నుండి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కొన్ని విశ్వాస భరిత ఘట్టాలను మీ ముందు ప్రస్తావించుతాను.

ముఫ్తి ముహమ్మద్ సాధిఖ్ గారు నాతో ఇలా అన్నారు. సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ గారు దుఆ ఒక ప్రార్థన మాత్రమే, అట్టి దుఆ వలన అల్లాహ్ తాలా తన సృష్టి ధర్మాన్ని మార్చడు, అతడు నిశ్చయముగా తననిర్ధేశిత మార్గంలోనే నడిపిస్తాడు అనే అభిప్రాయాన్ని వ్యక్తపర్చినప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బర్కాతుద్దుఆ అనే ఒక పుస్తకాన్ని రచించి ప్రచురించారు. ఆ రచనలో దుఆ ఒక ప్రార్థనయే కాదు, దాని ద్వారా అల్లాహ్ తాలా తన సృష్టి ధర్మాన్ని కూడ మార్చుతాడు, ఎందుకనగా అతడు సర్వశక్తి వంతుడు. తన సృష్టి ధర్మంపై తాను ఆధికత్యను గలవాడు అని ఆధారాలతో పాటు నిరూపించారు. అదే విధముగా ఇస్లామీయ బోధనల ప్రకారంగా సర్ సయ్యద్ అహ్మద్ అభిప్రాయం సరికాదు అని కూడ నిరూపించారు. ఈ పుస్తకం ప్రచురించబడి ప్రజలకు ముందు వచ్చిన తరువాత హుజూర్ (అ) ఒక పుస్తకాన్ని సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ కు కూడ పంపించారు. అందుకు సర్ సయ్యద్ అహ్మద్ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఒక లేఖ వ్రాసారు. ఆ లేఖలో తమ పొరపాటును అంగీకరిస్తున్నట్లుగా ఈ విధముగా వ్రాసాడు. అనగా నేను ఈ కోవకు చెందిన వాడిని కాదు. అందుకే నాతో పొరపాటు జరిగింది. మీరు వ్రాసినట్లుగానే దుఆ వలన జరుగుతుంది.

(సీరతుల్ మహ్దీ, కథనము సంఖ్య 830)

ఇప్పుడు ఈ భవదీయుడు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దుఆల ఆమోదంకు చెందిన కొన్ని అద్భుతమైన మహత్య ఘట్టాలను గూర్చి వివరిస్తాను.

శ్రోతలారా! హజ్రత్ మసీహ్ అలైహిస్సలాంను క్రైస్తవులు కొన్ని ప్రత్యేక ఘట్టాల వలన దేవుడిని చేశారు. ఆయా ఘట్టాలలో వారు అనారోగ్యులను స్వస్థత పర్చినట్లు, వైకల్యం గలవారిని ఆరోగ్యవంతులుగా చేసినట్లు, గ్రుడ్డివారికి చూపు వచ్చునట్లు చేసినట్లు, మృతులను ప్రాణులుగా మల్చినట్లుగా పేర్కొనడం జరుగుతుంది. వీటి అర్థం నిజానికి ఆధ్యాత్మిక అంధులకు చూపును కల్పించేవారు, ఆధ్యాత్మిక మృతులను సజీవ పర్చేవారు. కాని ఇందులో కూడ ఎలాంటి సంశయం లేని విషయమేమనగా, కొంత మందికి బాహ్యాముగా చూపు మందగించినా కూడ వారు వైద్యం ద్వారా చూపు తెప్పించారు. అదే విధముగా కొంత మంది మరణానికి దగ్గర పడినప్పుడు కూడ వారిని ఆయా రోగాల నుండి వైద్యం ద్వారా కాపాడినారు. ఈ కారణముగానే క్రైస్తవులు వారిని దేవున్ని చేశారు.

ఇలాంటి స్వస్థత మరియు ఇలాంటి జీవితానికి చెందిన ఉదాహరణలు అనేకముగా ఒక విధముగా చెప్పదలచినచో ఈ ఉదాహరణలకు మించిన ఉదాహరణలు ముహమ్మదీ మసీహ్ అయినా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం గారి శుభప్రదమైన జీవితంలో మనకు కనిపిస్తుంటాయి. అల్లాహ్ తాలా హుజూర్ (అ) దుఆల కారణంగా ఎంతో మంది అనారోగ్యులకు స్వస్థతను చేకూర్చినాడు. వారిలో చాలా మందికి డాక్టర్లు వైద్యం చేయలేక మరణిస్తారని తెలిపారు.

హజ్రత్ మౌల్వీ ముహమ్మద్ ఇబ్రాహీం సాహెబ్ బఖాపూరి రజియల్లాహ్ అన్‌హు ఇలా తెలిపారు. ఒకసారి నేను హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిధికి చేరుకొని ఇలా విన్నవించుకున్నాను. నా కన్నుల నుండి నీళ్ళు కారుతున్నాయి. మీరు నా కోసం దుఆలు చేయండి. అందుకు హుజూర్ (అ) సరే నేను దుఆ చేస్తాను అని అన్నారు. మరల ఇలా అన్నారు. మీరు మౌల్వీ సాహెబ్ నుండి ( హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ రజియల్లాహ్ అన్‌హు ) నుండి ఇత్రాఫీల్ జమాని అనే ఔషదాన్ని కూడ తీసుకోండి. అల్ హందులిల్లాహ్ ఆ తరువాత నుండి ఈ భవదీయుడికి ఎప్పుడు మరల ఇలా వ్యాది రాలేదు.

(సీరతుల్ మహ్దీ, కథనము సంఖ్య 817)

హజ్రత్ మున్షీ అబ్దుల్ అజీజ్ గారు ఓజుల్వీ రజియల్లాహ్ అన్‌హు గారు ఇలా తెలిపారు. సిక్కాంకు చెందిన ముస్మి సాన్వీ గారు నాతో పాటుగా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్ చేశారు. నేడు వారు బెహస్తి మఖ్బరాలో సమాధి చేయబడ్డారు. వారికి కూడ కన్నుల నుండి నీరు కారేది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహ్ అన్‌హుకు కన్నులు చూపించారు. అందుకు వారు రజి ముందుగా నీరు కారుతుంది, ఆ తరువాత నీ చూపు పోతుంది . అప్పుడు వైద్యం చేయడం సాధ్యమవుతుంది అని అన్నారు. వారికి ఆ సమాధానం విన్నందున చాలా బాధ కల్గింది. ఆ తరువాత నుండి వారు ఒక విధానాన్ని పాటించారు. వారు ఎప్పుడు ఖాదియాన్‌కు వచ్చినా కూడ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వద్ద కూర్చునేవారు. హుజూర్ అలైహిస్సలాం గారి సుర్మాను తమ కన్నులకు పెట్టుకునేవారు. కొంత కాలం తరువాతవారి కన్నీరు కారునట్టి జబ్బు మాయమైపోయింది. వారు సజీవంగా ఉన్నంత కాలం వారి కన్నులు బాగుగానే ఉన్నాయి. ఎలాంటి వైద్యం చేయవలసిన అవసరమే రాలేదు.

(సీరతుల్ మహ్దీ, కథనము సంఖ్య 568)

ఇప్పుడు మరొక దుఆల ఆమోదిత విశ్వాస భరిత ఘట్టమును గూర్చి తెల్పుతాను.

హజ్రత్ డాక్టర్ సయ్యద్ అబ్దుస్సత్తారు షా రజియల్లాహ్ అన్‌హు గారు ఇలా తెలిపారు. ఒకసారి నేను మూడు నెలల సెలువులు తీసుకొని నా కుటుంబ సభ్యులతో కలిసి ఖాదియాన్‌లో ఉండే భాగ్యాన్ని పొందాను. ఆ మధ్య కాలంలో మా తల్లిగారు వలీ ఉల్లాహ్ షా గారి దంతాలలో తీవ్ర నొప్పి ప్రారంభమైనది. అందువలన వారికి రాత్రి నిద్ర పట్టేది కాదు, పగలు నిద్ర పట్టేది కాదు. డాక్టర్ గారు వైద్యం కూడ చేశారు. కాని ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహ్ అన్‌హు గారు కూడ మందులు ఇచ్చారు. కాని ఎలాంటి లాభం చేకూరలేదు. హజ్రత్ ఉమ్ముల్ మోమినీన్ రజియల్లాహ్ అన్‌హా గారు హుజూర్ (అ) సన్నిధిలో ఈ విధముగా తెలిపారు. డాక్టర్ సయ్యద్ అబ్దులు స్సత్తారు షా గారి భార్యకు దంతాలలో చాలా తీవ్రమైన నొప్పి ఉన్నది. వారికి ఎలాంటి ఉపశమనం కల్గడం లేదు. అందుకు హుజూర్ (అ) వారిని ఇక్కడికి పిలిపించండి. వారికి ఎక్కడ బాధ కల్గుతుందో నాకు చూపమని చెప్పండి అని అన్నారు. కావున వారు వచ్చారు. ఆపై ఫలాన దంతం వలన ఇబ్బంది ఉన్నది. డాక్టర్ మరియు మౌల్వీ గారి చాలా మందులు వాడినా కూడ ఎలాంటి ప్రయోజనం కలుగలేదు అని తెలిపారు. హుజూర్ (అ) ఇలా తెలిపారు. మీరు కొద్ది సేపు ఇక్కడే ఉండండి. ఆ తరువాత హుజూర్ వజూ చేసుకున్నారు. ఆ తరువాత ఇలా అన్నారు. నేను మీ కోసం దుఆ చేస్తాను. మీకు అల్లాహ్ తాలా స్వస్థతను చేకూర్చుతాడు. మీరు భయపడవలసిన పని లేదు అని అన్నారు. హుజూర్ రెండు రకాతుల నవాఫిల్ నమాజ్‌ను చదివారు. వారు నిశబ్ధముగా కూర్చున్నారు. అంతలోనే వారు ఏ దంతము నొప్పి పెడుతుందో ఆ దంతపు చిగురు నుండి కొంత పొగలాంటింది బయటికి వచ్చి ఆకాశం వైపు వెళ్ళుతున్నట్లుగా, దానితో పాటు నొప్పి కూడ తగ్గిపోతున్నట్లుగా భావించారు. ఈ క్రమంలోనే ఆ పొగ ఆకాశం వరకు చేరుకోని

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

కనిపించకుండా మాయమైపోయిన కొంత సమయం తరువాత హుజూర్ అలైహిస్సలాం సలాంలు తిప్పారు. వెంటనే ఆ నొప్పి కూడ మాయమైపోయింది. హుజూర్ ఇలా అన్నారు. చెప్పిండి! ఇప్పుడు మీ పరిస్థితి ఎలా ఉన్నది?. అని అడిగారు. అందుకు వారు హుజూర్ దుఆ వలన నొప్పి తగ్గిపోయింది అని సమాధానం ఇచ్చారు. అల్లాహ్ తాలా వారికి ఆ బాధ నుండి కాపాడినందుకు చాలా సంతోషం కల్గింది.

(సీరతుల్ మహ్ది, కథనము సంఖ్య 884)

శ్వాసకోశ వ్యాధి నుండి మహత్యముగా స్వస్థత లభించు ఘటనను గూర్చి కూడ వినండి.

హజ్రత్ డాక్టరు సయ్యద్ అబ్దుస్సత్తారు షా రజియల్లాహ్ అన్హు గారు ఈ విధముగా తెలిపారు. నా కుమార్తె జైనబ్ భేగం నాతో ఇలా చెప్పింది. ఒకసారి హుజూర్ అలైహిస్సలాం సియల్కొట్‌కు వెళ్ళారు. నేను కూడ రయిఅ తో కలిసి హుజూర్ సన్నిధికి చేరుకున్నాను. ఆ రోజులలో నాకు శ్వాసకోశ పరమైన సమస్య తీవ్రముగా ఉన్నది. కాని నేను సిగ్గువలన హుజూర్ అలైహిస్సలాంకు తెలుపలేక పోతుండేదానిని. కాని ఏదో ఒక విధముగా నా అనారోగ్యంను గూర్చి హుజూర్ గారికి తెలిసినచో బాగుండును, తద్వారా హుజూర్ నా కోసం దుఆ చేస్తారు అని అనుకున్నాను. కాని నేను హుజూర్‌కు సేవ చేయుచుండగా హుజూర్ గారు తమ పవిత్రమైన మనస్సు మరియు తమ అనుభవం వలన జైనబ్ నీకు శ్వాసకోశ సంబందిత వ్యాది ఉన్నది కదా? అని నన్ను అడిగారు. మేము నీ కోసం దుఆ చేస్తాము, నీవు కొంత వ్యాయము చేయుము, కాలి నడక నడువుము. అని సూచించాను. కాని నేను ఒక్క అడుగు కూడ వేయలేక పోయేదానిని. ఒకవేళ రెండు మూడు అడుగులు వేగంగా వేసినచో నా వ్యాది చాలా ఉద్రిక్తమయ్యేది. మా ఇల్లు హుజూర్ గారి ఇంటికి ఒక మైళ్ళ దూరంలో ఉంటుంది. కావున నేను మా ఇంటికి వెళ్ళడానికి ఒక గుర్రపు బండిని చూడసాగాను. కాని నాకు దొరకలేదు. అందువలన నేను తప్పని పరిస్థితులలో నడుచుకుంటూ ఇంటికి వెళ్ళాను. నేను ఇలా ఇంటికి నడుచుకుంటూ వెళ్ళడం చాలా కష్టమైనా కూడ, సమస్య తలెత్తినా కూడ దేవుని అనుగ్రహం వలన ఏదో ఒక విధముగా నడుచుకుంటూ ఇంటికి చేరుకున్నాను. నేను నడుస్తున్నా కొద్ది నాకు ఉపశమనం కల్గసాగింది. ఎంతగా అనగా మరుసటి రోజు నేనే స్వయముగా నడుస్తూ హుజూర్ గారి ఇంటికి వెళ్ళాను. హుజూర్ గారిని సందర్శించుకున్నాను. ఫలితముగా నా శ్వాస కోశ సంబంధిత వ్యాది కూడ మాయమైపోయింది. పూర్తిగా విశ్రాంతి లభించింది. సుబుహానల్లాహ్, ఎంత గొప్ప వైభవం. ముహమ్మదియ్యా మసీహ్ గారిది. (సీరతుల్ మహ్ది రచన హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజియల్లాహ్ అన్హు కథనము సంఖ్య 917)

హజ్రత్ మియాం ఫియాజ్ అలీ గారు కపూర్తల్వీ రజియల్లాహ్ అన్హు గారి ఒక కథనము ఇలా గలదు. దీని ద్వారా దుఆల ఆమోదం, మహత్యములు, స్వస్థత హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి తరువాత అహ్మదియ్య ఖిలాఫత్‌లో కూడ కొనసాగుతుందని తెలుస్తుంది. వారు ఇలా తెలిపారు. నా కుమారుడికి మూర్చ వ్యాది ఉండెను. చాలా వైద్యం చేయించాను. కాని అన్నిచోట్ల నుండి నిరాశ నిస్పృహలే ఎదురైనాయి. ఖాదియాన్‌లో మౌలానా హకీం నూరొద్దీన్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి యల్లాహ్ అన్హు గారి సన్నిధికి నా కుమారుడిని , నాభార్యను కలిపి పంపించాను. అయినా కూడ ఎలాంటి లాభం లేకుండెను. కావున అతని తల్లి నిరాశతో తిరిగి ఇంటికి వస్తున్నప్పుడు వారు హజ్రత్ ఉమ్ముల్ మోమినీన్ రజి ఇంట్లో బస చేశారు. కావున హజ్రత్ ఉమ్ముల్ మోమినీన్ రజి గారు ఆ బాలుడి తల్లితో ఇలా అన్నారు. మీరు ఉండండి. మేము మీకోసం దుఆ చేస్తాము. ఆ తరువాత హుజూర్ నిరంతరంగా, గట్టిగట్టిగా సుమారు రెండు గంటల పాటు ఆ బాలుడి ఆరోగ్యం కోసం సాష్టాంగంలో దుఆలు చేశారు. కన్నుల వెంట కన్నీరు కారసాగాయి. ఆ రాత్రి ఆ బాలుడు ఒక కల చూశాడు. ఆ కలలో ఆ రోజు పౌర్ణమి. ఆ బాలుడు మూర్చ వ్యాదికి గురై ఉన్నాడు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైతుద్దుఆ కిటికిలో నుండి వచ్చారు. నన్ను చూస్తూ నీవు ఎలా ఉన్నావు? అని అడిగారు. అందుకు నేను మీరే నన్ను చూడండి! అని సమాధానం ఇచ్చాను. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నా తలపై చేయి పెట్టారు. ఆపై ఇలా అన్నారు. భయపడకుము. నీకు ఉపశమనం లభిస్తుంది. ఆ తరువాత ఆ బాలుడి తల్లి ఆ బాలుడిని తీసుకొని ఇంటికి తిరిగి వచ్చింది. ఆ తరువాత నేను ప్రతి ప్రముఖ డాక్టరును, వైద్యుడిని కలిసి ఆ బాలుడికి వైద్యం చేయించుతూ వచ్చాను. చివరికి మీరట్ జిల్లాలోని హాపడ్ గ్రామానికి చెందిన ఒక ప్రముఖ వైద్యుడి వద్దకు వెళ్ళాము. ఆ వైద్యుడు చికిత్సను నిర్ణయించాడు. రాత్రి వేళ తన ముందే తినిపించాడు. ఆ సమయంలో ఆ బాలుడికి తీవ్రముగా మూర్చ వచ్చింది. వైద్యుడు తన ఇంట్లోకి వెళ్ళి పడుకున్నాడు. మేము ఇద్దరం బయట వరండాలో పడుకున్నాము. ఉదయం కాగానే నమాజ్ చదువుకున్నాము. వైద్యుడు కూడ బయటికి వచ్చాడు. వైద్యుడు ఇలా అన్నాడు. రాత్రి నేను ఒక కలను చూశాను. ఆ కలలో నేను ఈ విధముగా చూశాను. నా చేతికి ఒక పుస్తకాన్ని అందించారు. నేను ఆ పుస్తకాన్ని తెరిచి చూడగా ఆ పుస్తకం మొదట్లోనే ఈ వ్యాదికి చింతపండు ఔషదంగా పనిచేస్తుంది. ఆరు నుండి ఏడు పుటల వరకు కూడ ఈ విధముగానే వ్రాసి ఉన్నది. ఈ వ్యాదికి చింతపండు కాకుండా ప్రపంచంలో మరే ఔషదం లేదు అని వ్రాయబడింది. వైద్యుడు ఇలా అన్నాడు. నేను ఆ వ్యాదిని అర్థం చేసుకోలేదు, ఔషదంను అర్థం చేసుకోలేదు. నేను నా కలను వినిపించాను. నేను ఆ వైద్యుడి కలను హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి శుభవార్తల ప్రకారం దేవుని దైవవాణిగా భావించాను. ఆ తరువాత బాలుడిని తీసుకొని ఇంటికి వచ్చాను. చింతపండును తినిపించడం ప్రారంభించాను. రాత్రివేళ నాలుగు గ్రాములు నానబెట్టాను. ఉదయం వేళ నీటిని వడగాచి రెండు గ్రాముల పటిక బెల్లంను కలిపి బాలుడికి త్రాపించేవాడిని. రెండు వారాల తరువాత ఆ వ్యాది నుండి ఆ బాలుడు పూర్తిగా స్వస్థత పొందాడు. ఇప్పుడు ఆ బాలుడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన డిగ్రి చదువుతున్నాడు. ప్రతి ఒక్కరు మంచి మంచి ఉద్యోగంలో ఉన్నారు.

(సీరతుల్ మహ్ది, రచన హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజియల్లాహ్ అన్హు గారు కథనము సంఖ్య 981)

హజ్రత్ డాక్టర్ సయ్యదు అబ్దుస్సత్తారు షా రజియల్లాహ్ గారు ఇలా తెలిపారు. నేను హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్ చేసి తిరిగి ఉద్యోగం కోసం వెళ్ళాను. కొన్ని రోజుల వరకు నేను నా బైఅత్ చేసిన విషయాన్ని దాచి పెట్టాను. ఎందుకనగా వ్యతిరేకతలు ఎక్కువగా ఉన్నాయి. ప్రజలు నా పట్ల మంచి అభిప్రాయాన్ని కల్గియున్నారు. అందువలనే నేను కొంత బలహీనతను చూపించాను. అందువలన నేను మా ఇంటి సభ్యులకే ఈ విషయాన్ని తెలుపలేదు. కాని నెమ్మది నెమ్మదిగాఈ విషయం బయటికి వచ్చింది. కొందరు వ్యతిరేకించ సాగారు. కాని వారు ఎలాంటి నష్టాన్ని చేకూర్చలేదు. ఇంటి సభ్యులకు విషయం తెలియగా వారు నాతో నీవు బైఅత్ చేశావు. కాని మీ మొదటి పీర్ గారు బ్రతికే ఉన్నారు. ఈ విషయం వారికి తెలిసినచో కోపంతో శపించుతారు అని అన్నారు. వారు పదే పదే మన ఇంటికి వస్తూ పోతూ ఉంటారు. అందుకు నేను అల్లాహ్ ప్రీతి కొరకు నేను బైఅత్ చేశాను. ఎవరి చేతిలో నేను బైఅత్ చేశానో వారు మసీహ్ మరియు మహ్ది స్థాయిని కల్గియున్నారు. మిగిలిన వారు ఎంత పవిత్రులైనా, ఎంత గొప్ప దైవజనులైనా పట్టింపులేదు. వారు మాత్రం ఆ స్థాయికి చేరుకోలేరు. కావున వారి శపం కూడ ఎలాంటి చెడును చేకూర్చలేదు. ఎందుకనగా అల్ ఆమాలు బిన్నియ్యాతు. నేను నా దేవున్ని సంతోష పెట్టడం కోసం పని చేస్తున్నాను. నా మనోవాంచల కోసం చేయడం లేదు. మొత్తానికి నా పురాతన పీర్ గారు కొంత కాలం తరువాత నా వద్దకు వచ్చాడు. వారు నేను బైఅత్ చేసిన విషయాన్ని తెలుసుకోని నాతో నీవు చేసిన పని ఏమి బాగాలేదు అని అన్నారు. నీ పీర్ ప్రాణాలతో ఉండగానే నీవు అతనిని వదిలి పెట్టి నీవు ఇలా ఎందుకు చేశావు? నీవు వారిలో అంత మహత్యమును ఏమి చూశావు? అని అడిగారు. అందుకు నేను వారితో నేను వారి బైఅత్ చేసిన తరువాత నా ఆధ్యాత్మిక రోగాల నుండి అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేను స్వస్థత పొందాను. నా మనస్సుకు సంతృప్తి లభించింది అని సమాధానం ఇచ్చాను. అందుకు వారు ఇలా అన్నారు. నేను కూడ వారి మహత్యములను చూడాలను కుంటున్నాను. ఒకవేళ నీ కుమారుడు వలిఉల్లాహ్ వారి దుఆల వలన ఆరోగ్యముగా ఉన్నచో నీవు ఒక సంపూర్ణ మహత్ముడి బైఅత్ చేశావు అని, అతని వాగ్దానం కూడ నిజమైనది అని అర్థం చేసుకుంటాను. ఆ సమయంలో నా కుమారుడి కాలు గాయ పడడం వలన బక్కచిక్కి నడవడానికి కూడ ఇబ్బందిగా ఉండేది. ఒక కర్రను సంకలో పెట్టుకొని నడుచేవాడు. ఈ క్రమంలో కొన్ని సార్లు క్రింద కూడ పడిపోయేవాడు. ఈ విషయం జరిగిన కొన్ని రోజులకు అందరు డాక్టర్లకు చూపించిన కూడ, సివిల్ సర్జన్‌లు సర్జరి చేసినా కూడ ఎలాంటి ప్రయోజనం లేకుండెను. దైవికముగా ఒక సివిల్ సర్జన్ సియాల్కొట్‌కు వచ్చాడు. అతని పేరు మేజర్ హియోగో. అతడు రయియాలో ఆసుపత్రిని పరీక్షించుటకు వచ్చాడు. నేను అతనికి వలి ఉల్లాహ్ షాను చూపించాను. అతడు వైద్యం చేయించినచో బాగుపడుతాడు అని అన్నాడు. కాని మూడు సార్లు ఆపరేషన్ చేయవలసి ఉంటుంది అని అన్నారు. ఈ క్రమంలోనే అతడు మొదటి ఆపరేషన్‌ను సియాల్కొట్‌లో చేశాడు. రెండు సార్లు రయిఅ ఆసుపత్రిలో అతడు ఉన్నచోట ఆపరేషన్ చేశాడు. మరోవైపు నేను హజ్రత్ గారి సన్నిధిలోకి దుఆ కొరకు లేఖవ్రాసాను. దేవుని అనుగ్రహం వలన అతడు పూర్తిగా ఆరోగ్య

వంతుడైనాడు. చేతి కర్ర అవసరం లేకుండెను. అప్పుడు నేను ఆ పీర్‌తో ఇలా అన్నాను. చూడండి! దేవుని దయ వలన హజ్రత్ గారి దుఆలు ఏ విధముగా స్వీకరించబడ్డాయో చూడండి. అందుకు అతడు ఆపరేషన్ చేయించడం వలన బాగుపడ్డాడు అని అన్నాడు. అందుకు నేను వైద్యం గతంలోకూడ చేయించాను. కాని ఎలాంటి స్వస్థత చేకూరలేదు. కాని ఈ వైద్యంలో మాత్రం కేవలం దుఆ వలనే స్వస్థత లభించింది.

(సీరతుల్ మహ్దీ, కథనము సంఖ్య 926)

తావూన్ కు గురైన బాలుడికి స్వస్థత:

బాబు ఫక్రొద్దీన్ గారి భార్య ఈ విధముగా తెలిపారు. ఒకసారి జరిగిన ఘటన. నేను నా గ్రామము మియానిలో ఉన్నాను. నా కుమారుడైనా ఇస్‌హాఖ్‌కు రెండు సంవత్సరాలు. తావూన్‌కు చెందిన రెండు పొక్కులు వచ్చాయి. ఆ రోజులలో ఈ వ్యాది చాలా వేగంగా విస్తరించసాగింది. మేము చాలా భయపడ్డాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిధికి దుఆ కోసం లేఖ వ్రాసాము. బాలుడు స్వస్థత పొందిన తరువాత ఒక నెల తరువాత బాలుడిని తీసుకొని ఖాదియాన్‌కు చేరుకున్నాను. అతనిని హుజూర్ అలైహిస్సలాం ముందు నిలబెట్టాను. ఆపై ఈ బాలుడికే తావూన్ పొక్కులు వచ్చాయి అని విన్నవించుకున్నాను. హుజూర్ అలైహిస్సలాం అప్పటి వరకు పడుకొని ఉన్నారు. ఈ విషయం వినగానే లేచి కూర్చున్నారు. ఆపై " ఇంత చిన్న బాలుడికి తావూన్ పొక్కులు వచ్చాయా? " అని అడిగారు. నేడు ఆ బాలుడు ఆరోగ్యముగా యువకుడిగా ఉన్నాడు.

(సీరతుల్ మహ్దీ, కథనము సంఖ్య 1348)

శ్రోతలారా! ఇప్పుడు ఈ భవదీయుడు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దుఆల ఆమోదితంను గూర్చిన మహత్యములను గూర్చి ప్రస్తావించుతాను. వాటికి ఉదాహరణలు నేటికి ఈ ప్రపంచంలో ఎక్కడ కనిపించవు. పిచ్చి కుక్క కరిచిన ఒక వ్యక్తి, పిచ్చి వాడైన తరువాత కూడ ఆరోగ్యవంతుడైనట్లుగా ఎక్కడా కనిపించదు. కాని ముహమ్మదియ్య మసీహ్ గారి దుఆల మహత్యం వలన హుజూర్ దుఆ వలన అలాంటి వ్యక్తి కూడ స్వస్థత పొందాడు.

నిజానికి ఈ కథనము సీరతుల్ మహ్దీలోని 1221వ కథనము అయినప్పటికి , దీనిని హజ్రత్ మీర్ అబ్దుర్రహ్మాన్ రజియల్లాహ్ అన్‌హు రేంజ్ ఆఫీసర్ బారా ముల్లాహ్ కశ్మీర్ తెల్పినప్పటికి ఈ భవదీయుడు మాత్రం ఈ దుఆల ఆమోదం యొక్క అత్యంత వైభవోపేతమైన , అసాధారణమైన ఘటనను హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పదాలలోనే వినిపించడం ఉత్తమం అని భావిస్తున్నాను. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు.

" ఈ మధ్య కాలంలో బహిర్గతమైన 5వ సంకేతమేమనగా, ఒక దుఆ ఆమోదించబడింది. నిజానికి అది మరణం నుండి సజీవం కావడంతో సమానం. దాని వివరాలు ఇలా ఉన్నాయి. అబ్దుల్ కరీం తండ్రి పేరు అబ్దుర్రహ్మాన్ అనే పేరు గల ఒక విద్యార్థి మన మదర్స లో చదువుచున్నాడు. అతడు హైదరాబాద్ దక్కన్‌కు చెందినవాడు. ఆ రోజు కొద్ది అతడిని ఒక పిచ్చి కుక్క కరించింది. మేము అతనికి చికిత్స చేయించడం కోసం కసోలికి పంపించాము. కొన్ని రోజుల వరకు అతడికి కసోలీలో చికిత్సను అందించారు. ఆ తరువాత ఖాదియాన్ తిరిగి వచ్చాడు. కొన్ని రోజులు గడిచిన తరువాత అతనిలో పిచ్చి తనపు లక్షణాలు కనిపించసాగాయి. ఆ లక్షణాలు ఆ పిచ్చి కుక్క కరవడం వలనే కనిపించసాగాయి. నీటిని చూసి భయపడేవాడు. పరిస్థితి చాలా భయంకరముగా ఉండేది. అప్పుడు ఆ పేద విద్యార్థి కోసం నా మనస్సు తల్లడిల్లిపోయింది. అతని కోసం దుఆ చేయాలనే ఒక ప్రత్యేక ఆసక్తి పెరిగింది. ప్రతి ఒక్కరు ఆ విద్యార్థి కొన్ని గంటల తరువాత చనిపోతాడు అని భావించుకోసారు. ఏమి చేయలేని స్థితిలో అతడిని బోర్డింగ్ నుండి కూడ బయటికి పంపించి, వేరొక ఇంటిలో ఇతరులకు దూరంగా పెట్టారు. అన్ని రకాల జాగ్రతలు తీసుకోసాగారు. కసోలికి చెందిన ఆంగ్ల వైద్యులకు టెలిగ్రాం పంపించాము. ఈ పరిస్థితిలో ఏదైన వైద్యం పనికి వస్తుందా? అని అడిగాము. అటువైపు నుండి టెలిగ్రాం ద్వారా ఇలాంటి పరిస్థితిలో ఏ వైద్యం పనికి రాదు అని సమాధానం వచ్చింది. కాని ఆ పేద విద్యార్థి కోసం నా మనస్సులో చాలా ఆసక్తి పెరిగింది. నా మిత్రులు కూడ అతని కోసం దుఆ చేయమని పదే పదే నాతో విన్నవించుకున్నారు. ఎందుకనగా ఆ పెద స్థితిలో ఆ బాలుడు కనికరించబడుటకు అర్హుడిగా ఉండెను. మరోవైపు మనస్సులో ఒకవేళ అతడు మరణించినచో అతని మరణాన్ని శత్రువులు చాలా చెడు విధముగా ప్రచారం చేస్తారు అనే భయం కూడ కల్గుతుంది. అప్పుడు నా మనస్సులో అతని కోసం చాలా తల్లడిల్లిపోయింది. దేవుని మహత్యం కోసం దుఆ చేయాలనే ఉత్సాహం కల్గింది. నిజానికి ఈ ఉత్సాహం మన ప్రయత్నం వలన కలుగదు. ఇది కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే కల్గుతుంది. ఒకవేళ కల్గినచో ఆ దుఆ అల్లాహ్ తాలా అనుగ్రహంతో ప్రభావాన్ని కూడ చూపుతుంది. ఫలితముగా మృతులు కూడ ఆ ప్రభావంతో సజీవులు కాగలరు. మొత్తానికి అతని కోసం దేవునితో దుఆ చేయాలని ఆసక్తి కల్గింది. ఆ ఆసక్తి అంతిమ స్థాయికి చేరుకున్న తరువాత ఆ బాధ పూర్తి స్థాయిలో నా మనస్సును కదిలించింది. అప్పుడు ఆ వ్యాది గ్రస్తుడు నిజానికి ఆ సమయంలో అతడు మరణపు అంచులో ఉన్నాడు. అతనిపై ఆ దుఆల ప్రభావం కనిపించడం ప్రారంభమైనది. అతడు నీళ్లకు భయపడేవాడు, లేదా వెలుతురునుచూసి పారిపోయేవాడు. లేదా ఒక్కసారిగా అతని ఆరోగ్యం మెరుగు పడడం ప్రారంభమైనది. అప్పుడు అతడు నీటిని చూసినచో నాకు భయం వేయడం లేదు అని అన్నాడు. అప్పుడు అతనికి నీటిని ఇచ్చారు. అతడు ఎలాంటి భయం లేకుండానే నీటిని త్రాగినాడు, ఆ తరువాత వజూ చేసుకొని నమాజ్‌ను చదివాడు. ఆ తరువాత రాత్రి మొత్తం నిద్రపోయాడు. అతని భయంకర స్థితి, అయోమయ స్థితి దూరం కాసాగింది. కొన్ని రోజుల తరువాత పూర్తిగా ఆరోగ్యవంతుడైనాడు.

(హఖీఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 470-471)

(ఖుత్బాతే మస్రూర్, సంపుటి 1, పుట 124)

శ్రోతలారా! అబ్దుల్ కరీం (తండ్రి) అబ్దుర్రహ్మాన్ గారు కర్ణాటకకు చెందిన తిమ్మాపూర్ గ్రామానికిచెందిన వాడు. అల్ హందులిల్లాహ్ ఒక స్వచ్ఛమైన అహ్మదీయులు. వారు చాలా కాలం తరువాత మృతి చెందారు.

శ్రోతలారా! సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దుఆల ఆమోద ఘట్టాలు ఎంతగా ఉన్నాయనగా ఇంత కొద్ది సమయంలో వాటిని ప్రస్తావించడం అసాధ్యం. హుజూర్ అలైహిస్సలాం గారి దుఆల వలన అనారోగ్యులకు స్వస్థత లభించింది. వైద్యం లేని జబ్బులు కూడ మాయమైపోయాయి. మరణపు అంచులలోకి చేరిన వారు కూడ తిరిగి ప్రాణాలు పొందారు. పిల్లలు లేని వారికి పిల్లలు కలిగారు. కాని హుజూర్ అలైహిస్సలాం పిల్లల కోసం దుఆలు చేయమని అభ్యర్థించుకునేవారితో మీరు జకరియ్యా అలైహిస్సలాం వంటి ప్రాయశ్చిత్తం చేసుకోండి అని సూచించేవారు. పిల్లలను ఇస్లాం సేవ కోసం అంకితం చేయండి అని తెలిపేవారు. ఈ క్రమంలోనే హజ్రత్ మున్షి అతా ముహమ్మద్ పట్వారి రజియల్లాహ్ అన్‌హు గారు ఇలా తెలిపారు. నేను అహ్మదియ్యత్‌ను స్వీకరించక ముందు గుర్దాదస్‌పూర్ జిల్లాలోని వజ్వా గ్రామంలో పట్వారిగా పని చేసేవాడిని. ఆ సమయంలో ఖాజి నేమతుల్లాహ్ గారు బటాల్వీ మరియు ఖతీబ్ గారితో నేను కలిసేవాడిని. నాకు హజ్రత్ సాహెబ్‌ను గూర్చి చాలా ప్రచారం చేసేవారు. అయినా కూడ నేను పట్టించుకునేవాడిని కాదు. ఒకరోజు వారు నన్ను చాలా వేదించారు. అప్పుడు నేను అలాగైనచో మంచిది. నేను మీ మిర్జా గారికి ఒక విషయంలో దుఆ కోసం ఒక లేఖ వ్రాస్తాను. ఆ పని జరిగినచో వారు సత్యవంతులు అని నేను విశ్వసించుతాను అని అన్నాను. కావున నేను హజ్రత్ గారి సన్నిధికి ఒక లేఖ వ్రాసాను. మీరు మసీహ్ మౌవూద్ మరియు దైవజనులుగా వాగ్దానం చేశారు. దైవ జనుల దుఆలు ఆమోదించబడుతాయి. కావున మీరు నా కోసం దుఆ చేయండి. నేను కోరుకుంటున్న భార్యతో నాకు అల్లాహ్ తాలా ఒక వైభవం గల కుమారుడిని ప్రసాదించమని దుఆ చేయండి. క్రింద నేను నాకు ముగ్గురు భార్యలు ఉన్నారు, కాని చాలా సంవత్సరాలు గడిచాయి ఏ ఒక్కరి ద్వారా సంతానం కలుగలేదు. మొదటి భార్య ద్వారా కొడుకు పుట్టాలని నేను కోరుకుంటున్నాను అని వ్రాసాను. హజ్రత్ సాహెబ్ గారి నుండి నాకు మౌల్వీ అబ్దుల్ కరీం గారు సమాధానం వ్రాసారు. అల్లాహ్ సన్నిదిలో దుఆ చేయడం జరిగింది. అల్లాహ్ తాలా మీకు అందమైన సుందరమైన కుమారుడిని అనుగ్రహిస్తాడు. కాని అందుకు నిబంధన ఏమిటనగా మీరు జకరియ్యా చేసినట్లుగా ప్రాయశ్చిత్తం చేసుకోండి. మున్షి అతా ముహమ్మద్ గారు మరల ఇలా తెలిపారు. ఆ రోజులలో నేను ధర్మాన్ని పట్టించుకునే వాడిని కాను. మధ్యపానం , జూదం వంటి అలవాట్లు ఉన్నాయి. కావున నేను మస్జిద్‌కు చేరుకొని ముల్లాను జకరియ్య గారి ప్రాయశ్చిత్తం ఏమిటి అని అడిగాను. అందుకు ప్రజలు ఆశ్చర్యంతో ఈ షైతాన్ మస్జిద్‌కు ఎలా వచ్చాడు? అని ఆలోచించ సాగారు. కాని వారు గాని ముల్లా గాని నాకు సమాధానం ఇవ్వలేక పోయారు. ఆ తరువాత నేను ధరం కోట్‌కు చెందిన మౌల్వీ ఫతహ్ దీన్ అహ్మదీ గారిని అడిగి తెలుసుకున్నాను. అందుకు వారు జకరియ్యా గారి ప్రాయశ్చిత్తం అనగా అధర్మాన్ని వీడుము, ధర్మబద్ధమును భుజించుము. నమాజ్‌లు సల్పుము, ఉపవాసములను పాటించుము. మస్జిద్‌కు ఎక్కువగా వస్తూ పోతూ ఉండుము అని తెలిపారు. ఆ మాటలు విని నేను అలాగే పాటించసాగాను. మధ్యంను వీడాను. లంచం తీసుకోవడంను వదిలి వేశాను. నమాజ్‌లను క్రమం తప్పకుండా సల్పసాగాను. ఉ

పవాసాలను పాటించాను. అలా నాలుగు, ఐదు నెలలు గడిచాయి. ఒకరోజు నేను ఇంటికి వెళ్ళగా నా భార్య ఏడుస్తూ కనిపించింది. కారణం అడుగగా, గతంలో నాకు పిల్లలు లేరని బాధ పడుతుండగా మీరు రెండు పెళ్ళిళ్ళు చేసుకున్నారు. ఇప్పుడు నాకు ఋతుక్రమం కూడ సరిగా రావడం లేదు అని తన గోడును చెప్పుకున్నది. (ఒక విధముగా చెప్పదలచినచో ఇక పిల్లలు పుడుతారు అనే నమ్మకమే లేకుండెను) ఆ రోజులలో ఆమే సోదరుడు అమృతసర్ పోలిస్ స్టేషన్స్‌లో పోలీస్‌గా పని చేస్తున్నాడు. కావున ఆమే నాతో ఇలా అన్నది. నీవు నన్ను నా సోదరుడి వద్దకు పంపుము. నేను వైద్యం చేయించుకొని వస్తాను. అందుకు నేను అక్కడికి ఎందుకు వెళ్ళడం. ఇక్కడికే ఎవరైన వైద్యురాలిని పిలిపించి వైద్యం చేయించుకో అని అన్నాను. కావున ఆమే ఒకనాటు వైద్యురాలిని పిలిపించింది. నాకు ఏమైన మందులు ఇవ్వండి అని అడిగింది. అందుకు ఆ నాటు వైద్యురాలు ఒకమాదిరిగా పరీక్షించి ఇలా అన్నది. నేను నీకు మందులు ఇవ్వను, నీకు వైద్యం చేయను. బహుశా దేవుడు మరిచిపోయి ఏదో చేశాడు అన్నట్లుగా ఉన్నది. (అనగా నీవు గొడ్డురాలివి అని అనుకున్నాము కాని ఇప్పుడు దేవుడు నీకు కొడుకును ఇచ్చాడు అనుకుంటున్నాన. నవూజు బిల్లాహ్ దేవుడు మర్చిపోయి నీకు సంతానం ఇస్తున్నాడు అని అన్నది. ) ఆమే బయటికి వెళ్ళుతు కూడ అదే పదాన్ని పలుకసాగింది. బహుశా దేవుడు మర్చిపోయి ఉంటాడు. కాని నేను మాత్రం ఆమేతో నీవు అలా అనుకుము. నేను మిర్జా గారితో దుఆ చేయించుకున్నాను. మరల మున్షి గారు ఇలా తెలిపారు. కొన్ని రోజులకే గర్భందాల్చిన ఆనవాళ్ళు కనిపించసాగాయి. నేను చుట్టు ప్రక్కల ఉన్నవారికి చెప్పాను. నాకు కొడుకు వస్తాడు చూడండి!. అందముగా ఉంటాడు. అని కూడ అన్నాను. కాని ప్రజలు ఆశ్చర్యంతో చూడసాగారు. అలా జరిగినచో నిజంగా అద్భుతముగా చెప్పుకోవచ్చును. అని అన్నారు. చివరికి ఒక రాత్రి కొడుకు పుట్టాడు. అందముగా పుట్టాడు. నేను అప్పుడే ధరం కోట్‌కు పరుగెత్తుకుంటూ వెళ్ళాను. అక్కడ మాకు చాలా మంది బంధువులు ఉన్నారు. మా బందువులకు కొడుకు పుట్టిన విషయాన్ని తెలిపాను. ఆ వార్త విన్న తరువాత చాలా మంది నాతో కలిసి బైఅత్ చేయడానికి ఖాదియాన్‌కు బయలుదేరినారు. కాని కొందరు బయలుదేరలేదు. ఈ ఘటన వలన నజ్వాన్‌కు చెందిన వారు కూడ చాల మంది బైఅత్ చేశారు. నేను కూడ బైఅత్ చేశాను. కుమారుడి పేరు అబ్దుల్ హఖ్ అని నామకరణం చేశాను. మున్షి గారు ఇలా తెలిపారు. నాకు పెళ్ళిఅయ్యి 12 సంవత్సరాలు దాటింది. కాని సంతానం లేదు. మరల మున్షి గారు ఇలా తెలిపారు. నేను ఖాదియాన్‌కు వచ్చి చూడగా ఆ రోజులలో మస్జిద్ దారిలో గోడను కట్టడం వలన దారి లేకుండెను. నేను తోటలో హజ్రత్ గారికి ఒక కలను వినిపించాను. నా చేతిలో ఒక పుచ్చకాయ ఉన్నది. దానిని నేను కోసుకొని తిన్నాను. అది చాలా తియ్యగా ఉన్నది. కాని నేను దాని ఒక ముక్కను అబ్దుల్ హఖ్‌కు ఇవ్వగా ఆ ముక్క ఎండిపోయింది. ఆ కలకు హజ్రత్ సాహెబ్ గారు ఇలా అర్థాన్ని తెలిపారు. అబ్దుల్ హఖ్ గారి తల్లి ద్వారా మీకు మరొక కొడుకు పుడుతాడు. కాని అతడు చనిపోతాడు. మున్షి గారు మరల ఇలా తెలిపారు. మొదటి భార్యకు మరొక కొడుకు పుట్టాడు. కాని అతడు మృతి చెందాడు. ఈ భవదీయుడు ఇలా విన్నవించుతున్నాడు. నేను అబ్దుల్ హఖ్‌ను చూశాను. చాలా అందమైన రూపం. చాలా మంచి గుణం గల కుమారుడు. 1922 నాటికి అతడికి సుమారు 20 సంవత్సరాల వయస్సు ఉంటుంది.

(సీరతుల్ మహ్ది, కథనము సంఖ్య 241)

శ్రోతలారా! హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దుఆల వలన ధర్మమునకు పటిష్టత లభించింది. భయం సంతోషంలోకి మారిపోయింది. హుజూర్ గారి దుఆల వలన కొన్ని గ్రామాలకు గ్రామాలే అహ్మదియ్యత్‌ను స్వీకరించాయి. ఈ శుభప్రదమైన జల్సాలో కశ్మీర్‌కు చెందిన నాసిరా బాద్ అహ్మదీయులు చాలా మంది కూర్చున్నారు. వారి కోసం మరియు మన అందరి కోసం కూడ ఈ కథనము ఎంతో విశ్వాస భరితముగా ఉంటుంది.

హజ్రత్ ఖ్వాజా అబ్దుర్రహ్మాన్ సాహెబ్ కశ్మీర్ గారు ఇలా తెలిపారు. మౌల్వీ ఖుతుబొద్దీన్ గారు షర్త్, కశ్మీర్‌కు చెందినవారు. నేను అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత నాకు వ్యతిరేకత ఎదురైనది. ఎందుకనగా ప్రారంభములో అక్కడ మరొవ్వరు కూడ అహ్మదియ్యత్‌ను స్వీకరించలేదు. నేను హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సన్నిధికి వ్యతిరేకతను గూర్చి ఒక లేఖ వ్రాసాను. ఆ లేఖలో దుఆ చేయమని కూడ అభ్యర్థించుకున్నాను. అందుకు సమాధానంగా హుజూర్ అన్వర్ గారు సహనంను పాటించుము, అక్కడ కూడ చాలా మంది విశ్వసించుతారు అని వ్రాసారు. ఖ్వాజా అబ్దుర్రహ్మాన్ గారు ఇలా తెలిపారు. తరువాత కాలంలో కూడ షర్త్ గ్రామ ప్రజలు నేటి వరకు విశ్వసించకున్నా కూడ, ఆ గ్రామానికి ప్రక్కన ఉన్నటు వంటి మూసమ కనీపూర (ఆ గ్రామం పేరు ఇప్పుడు నాసిరాబాద్) గ్రామవాసులందరు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. ఈ ప్రాంతంలో ఎన్నో చోట్ల అహ్మదియ్యత్ వ్యాపించింది. ఈ భవధీయుడు తెల్పునదేమనగా ఖ్వాజా గారు తొందర పడేవారు. ఒకవేళ హజ్రత్ సాహెబ్ గారు నీవు నిచ్ఛింతగా ఉండుము, షర్తు కూడ మిగులదు అని అన్నారు. (సీరతుల్ మహ్ది, కథనము సంఖ్య 825) అల్ హందులిల్లాహ్ నేడు షర్త్‌లో కూడ చాలా కుటుంబాలు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు.

హజ్రత్ మియాఁ ఫజల్ ముహమ్మద్ సాహెబ్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారు దారుల్ ఫజల్ నివాసులు. వారు ఇలా తెలిపారు. ఒకసారి దుఆను గూర్చి కొన్ని ప్రశ్నలు తలెత్తాయి. హుజూర్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. “ దుఆ ఒక విశ్వాసి యొక్క ఆయుధం. దుఆను ఎప్పుడు వదలకూడదు. ఒక విధముగా చెప్పదలచినచో దుఆ చేయడంలో ఆలసిపోకూడదు. దుఆ యొక్క ఉదాహరణను హుజూర్ అలైహిస్సలాం బావితో పోల్చారు. మానవుడు బావిని త్రవ్వుతాడు. నీళ్ళ పడే సమయం దగ్గరికి వచ్చినప్పుడే అలసిపోయి, నిరాశ చెంది కూర్చుంటాడు. ఒకవేళ అతడు మరొక అడుగు లోతుగా త్రవ్వినచో క్రింది నుండి నీళ్ళు వచ్చేవి, అతని లక్ష్యం కూడ పూర్తి అయ్యేది. అతడు సఫలీకృతుడు అయ్యేవాడు. అదే విధముగా దుఆ పని చేస్తుంది. మానవుడు కొన్ని రోజుల వరకు దుఆలు చేస్తుంటాడు. ఆ తరువాత వదలివేస్తాడు. అలా అతడు అప్రయోజకుడిగానే ఉండిపోతాడు.

(సీరతుల్ మహ్ది, కథనము సంఖ్య 1249)

శ్రోతలారా! మనం ఎంతో అదృష్టవంతులం. అల్లాహ్ తాలా సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరువాత మన ధార్మిక ప్రాపంచిక జీవనం కోసం, అభ్యుదయం కోసం మనకు ఖిలాఫతే అహ్మదియ్య వంటి ఒక గొప్ప వైభవమైన అనుగ్రహాన్ని అనుగ్రహించాడు. ఈ విషయం కూడ అజ్‌హరు మిన శ్శంసి వలే కనిపిస్తుంది. ఖిలాఫతే అహ్మదియ్య సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సంపూర్ణ ప్రతీకా. నేడు కూడ ఈ ఆధ్యాత్మిక ఖిలాఫత్ ద్వారా అల్లాహ్ తాలా దుఆలను స్వీకరించుతూ సంకేతాలను చూపుతున్నాడు. అహ్మదీయులు, అహ్మదీయేతరులు అందరు ఖలీఫా గారి దుఆల నుండి ప్రయోజనాన్ని పొందుతున్నారు. ప్రత్యేకించి ఖిలాఫతే ఖామిస గారి ఈ కాలం దుఆల కాలముగా చెప్పుకోవచ్చును. హజ్రత్ అఖ్దస్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఖిలాఫత్ బాధ్యతలను చేపట్టిన తరువాత చేసిన మొదటి ప్రసంగం నేడు కూడ ప్రతి అహ్మదీయుడి చెవులలో మారు మోగ్రుతుంది. అంతేగాకా గుండె చప్పుడుగా మారింది.

“ జమాఅత్ సభ్యులతో కేవలం ఒకటే విన్నపం. నేటి రోజులలో అధికముగా దుఆలు చేయండి. దుఆలపై ప్రత్యేక శ్రద్దను చూపండి. దుఆలపై ప్రత్యేక శ్రద్ధను చూపండి. దుఆలపై ప్రత్యేక శ్రద్ధను చూపండి. చాలా దుఆలు చేయండి. చాలా దుఆలు చేయండి. అల్లాహ్ తాలా సహాయ సహాకారాలను అందించుగాకా! అహ్మదియ్యత్‌కు చెందిన ఈ జమాఅత్ తమ అభివృద్ధి వైపు ముందంజ వేస్తూ ఉండును గాకా! ఆమీన్. ”

(బదర్ 29 ఏప్రిల్ 2003, పుట 15)

దేవుడు సాక్షిగా ఉన్నాడు. అల్లాహ్ తాలా ఏ విధముగా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ మరియు జమాఅత్‌కు చెందిన స్వచ్ఛమైన సభ్యుల దుఆలను స్వీకరించి, ఖిలాఫతే ఖామిస యొక్క శుభప్రదమైన కాలంలో తమ శుభములను వర్షంల కురిపిస్తున్నాడు. అల్లాహుమ్మ జద్ వా బారిక్ హజ్రత్ అమీరుల్ మోమినీన్ దుఆల ఆమోదితంకు చెందిన ఎన్నో ఘటనలను తమ జుమా ప్రసంగాలలో వినిపిస్తుంటారు.

అల్లాహ్ తాలా మనందరికి సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి అల్లాహ్‌పై ఉన్నటు వంటి నమ్మకం, మరియు దుఆల ఆధారంగా మీ ముందు ప్రస్తావించిన ఆధారాల ఆధారముగా హుజూర్ (అ) గారి శుభప్రదమైన జీవితాన్ని తెలుసుకునే భాగ్యాన్ని కల్పించుగాకా!. మనం ఖిలాఫతే అహ్మదియ్య యొక్క పతాకం క్రింద అల్లాహ్ ప్రీతికి ప్రాధాన్యతను ఇస్తూ అల్లాహు అక్బర్ అనే నినాదాలను చేయు వారము కావలెను. అల్లాహుమ్మా ఆమీన్. వ ఆఖీరుద్దావానా అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

సమాప్తం.

# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యత పవిత్ర ఖుర్ఆన్ ఆధారముగా

ఉపన్యాసం: హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్ ఎడిషనల్ నాజిరే ఆలా దక్షిణ భారతదేశం మరియు నాజిర్ సాహెబ్ నషర్ వ ఇషాఅత్ ఖాదియాన్.
(జల్సా సాలాన ఖాదియాన్ 2022)

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం.

هُوَالَّذِیْ بَعَثَ فِی الْاُمِّیّٖنَ رَسُوْلًا مِّنْهُمْ یَتْلُوْا عَلَیْهِمْ اٰیٰتِهٖ وَیُزَكِّیْهِمْ وَیُعَلِّمُهُمُ الْكِتٰبَ وَالْحِكْمَةَ وَاِنْ كَانُوْا مِنْ قَبْلُ لَفِیْ ضَلٰلٍ مُّبِیْنٍۙ وَّاٰخَرِیْنَ مِنْهُمْ لَمَّا یَلْحَقُوْا بِهِمْ وَهُوَ الْعَزِیْزُ الْحَكِیْمُ ذٰلِكَ فَضْلُ اللّٰهِ یُؤْتِیْهِ مَنْ یَّشَآءُ وَاللّٰهُ ذُو الْفَضْلِ الْعَظِیْمِ (الجمعه:آیت3تا5)

అనువాదం: నిరక్ష్యరాస్యులలో వారిలో నుండే ఒక గొప్ప ప్రవక్తను నియమించిన వాడే అతడు. అతడు వారికి అతని సూక్తులను వినిపించును. వారిని పవిత్రులుగా చేయును. వారికి గ్రంథపు, వివేకపు బోధ బోధించును. దీనికి ముందు వారు నిశ్చయముగా స్పష్టమైన దుర్మార్గములలో పడి యుండిరి. వారిలో నుండే ఇంత వరకు వారితో కలియని ఇతరుల వైపు కూడ (ఇతనిని పంపును) అతడు శక్తి మంతుడు. వివేక వంతుడు. ఇది అల్లాహ్ అనుగ్రహము. దానిని అతడు కోరినవానికి ప్రసాదించును. అల్లాహ్ చాలా గొప్ప అనుగ్రహము గలవాడు. (జుమా 3-5)

గౌరవనీయులైన సభాధ్యక్షులు మరియు సభకు విచ్చేసిన అతిథులందరికి అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్కాతహు. ఈ నాటి సభలో నా ఉపన్యాస శీర్షిక " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యత పవిత్ర ఖుర్ఆన్ ఆధారముగా"

శ్రోతలారా! సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. సహీ హదీస్‌లలో ఈ కథనము గలదు. వ ఆఖరీన మిన్‌హుం లమ్మా యల్‌హఖూ బిహిం అనే సూక్తి అవతరించినప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సల్మాన్ ఫారసీ రజి భుజంపై చేయివేసి " లౌ కానల్ ఈమాను ఇందసురయ్యా లనాలహు రజులున్ మ్మిన్ ఫారసి అవ్ రిజాలున్ మిన్ ఫారిసి" అని పలికారు. కావున ఈ హదీస్ ద్వారా తెలియునదేమనగా, చివరికాలములో ఫారసి సంతతికి చెందిన వారిలో ఒకరు అవతరించును. వారు విశ్వాసాన్ని ఎంతగా పటిష్టము చేయుననగా, ఒకవేళ అది కృతీకా నక్షత్రము వద్ద ఉన్నా కూడ దానిని అక్కడి నుండితిరిగి తీసుకవచ్చేదరు. మరొక హదీస్‌లో ఆ వ్యక్తినే మహ్దీ అనే పదంతో పిలువడం జరిగింది. వారు తూర్పు దేశాలలో చివరి కాలంలో జన్మించుదురు అని కూడ తెలపడం జరిగింది. అదే విధముగా దజ్జాల్ కూడ చివరి కాలంలో తూర్పు ప్రాంతాలలోనే పుట్టుకొచ్చును అని కూడ తెల్పబడింది.

శ్రోతలారా! చివరికాలం అనగా ఏ సమయం?. ఈ అంశంను గూర్చి మన ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం మనకు ఇలా మార్గదర్శకం చేశారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఏ సమాజ ప్రారంభంలో నేను ఉన్నానో, నా తరువాత 12 మంది సత్పురుషులు మరియు సద్బుద్ధులు ఉన్నారో, వారి చివరిలో మసీహ్ ఇబ్నే మరియం ఉన్నారో ఆ సమాజం ఎలా నాశనమవుతుంది?. (అక్మాలుద్దీన్, పుట 157)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా ఈ సమాజం కొరకు ప్రతి శతాబ్దపు ప్రారంభములో ముజద్దిదు (సంఘసంస్కర్త) లను అవతరించును. (మిష్కాత్, ప్రచురణ నిజామే ఢిల్లి, 14, కితాబుల్ ఇల్మ్ వ అబూ దావూద్ సంపుటి 2, పుట 212 కితాబుల్ ములాహిము బాబ్ మా యుజ్‌కిరూ ఫి ఖరనిల్ మఅతి మస్తబ నౌల్‌కుషూర్)

మరొక హదీస్‌లో ఈ విధముగా గలదు:

قَالَ رَسُوْلُ اللّٰهُ صلیَّ اللّٰهُ عَلَیْهِ وَسلَّمَ اِذَا مَضَتْ اَلْفُ وَّمأتَانِ وَاَرْبَعُوْنَ سَنَةً یَبْعَثُ مَهْدِیً.

(అన్నజముస్సాఖిబ్: సంపుటి 2, పుట 209)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఎప్పుడైతే ఒక వెయ్యి రెండు వందల నలబై సంవత్సరాలు గడిచిపోతాయో అప్పుడు అల్లాహ్ తాలా మహ్దీని అవతరించును.

శ్రోతలారా! ఈ హదీస్‌ల ద్వారా మసీహ్ మౌవూద్ మరియు ఇమాం మహ్దీ (అ) అవతరించునట్టి కాలము 13 శతాబ్దపు చివరిలో మరియు 14 శతాబ్దపు ప్రారంభకాలము అని తెలుస్తుంది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: ఈసా ఇంద మనారతి దిమష్ఖ అనే పదాలను కూడినతో వాటి మొత్తం 1400ల సంఖ్య వస్తుంది. కావున ఆ మసీహ్ మౌవూద్ 14వ శతాబ్దపు ప్రారంభకాలంలో అవతరించును అని అర్థమవుతుంది. అదే విధముగా ఆఖరీన మిన్‌హుం లమ్మా యల్‌హఖూ బిహిం పదాలను కూడిన కూడ 1275వ సంఖ్య వస్తుంది. ఈ కాలంలోనే వారు మానవజాతి సంస్కరణ కోసం అవతరించబడుతారు. (షహాదతుల్ ఖుర్ఆన్, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 375)

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇలా తెలిపారు: " అల్ ఆయాతు బఅదల్ మిఅతైని అనే హదీస్ పదాలలో మసీహ్ మౌవూద్ 13వ శతాబ్దపు చివరి కాలంలో అవతరించునా? లేదా? మరియు ఈ హదీస్ భావంలో ఈ భవధీయుడు ఉన్నాడా? అని ఆలోచిస్తుండగా నాకు దైవ స్వప్నం ద్వారా ఈ క్రింద పేర్కొనబడిన పేరును మరియు పదాలను చూపించడం జరిగింది. 13వ శతాబ్దం పూర్తి అయినా తరువాత అవతరించు మసీహ్ ఇతడే అని, మొదటి నుండి ఈ తేదినే మేము ఈ పేరులో సమకూర్చినాము అని తెల్పబడమైనది. అనగా ఆ పేరు గులాం అహ్మద్ ఖాదియాని. ఈ పేరు యొక్క పదాల కలయిక మొత్తం 1300లు వస్తుంది. ఈ ఖాదియాన్ ప్రాంతం మొత్తంలో నేను కాకుండా మరెవ్వరికి కూడ గులాం అహ్మద్ అనే పేరు లేనేలేదు. పైగా నా మనస్సులో కూడ ఈ సమయంలో ప్రపంచం మొత్తం మీద మరెవరికి గులాం అహ్మద్ అనే పేరు లేదు అని మరొక ఆలోచన కల్పించబడింది. ఈ భవధీయుడికి అల్లాహ్ తాలా అనేకసార్లు మహత్యములను చూపాడు. అతడు పవిత్రుడు. కొన్ని రహస్యాలను, పదాల సంఖ్యను , పదాల మహత్యములను అతడు నాపై బహిర్గతం చేస్తుంటాడు.

(ఇజాలే అవ్‌హాం, భాగం 1, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 189-190)

శ్రోతలారా! ఖుర్ఆన్ కరీం దృష్ట్యా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యనిదర్శనపు బలమైన ఆధారమేమనగా వ ఆఖరీన మిన్‌హుం లమ్మా యల్‌హఖూ బిహిం లో మసీహ్ మౌవూద్ అవతరణ కాలం 13వ శతాబ్దపు చివరిలో మరియు 14 వశతాబ్దపు ప్రారంభములో అని తెల్పడం జరిగింది. మరియు ఈసా అవతరణ గూర్చి కూడ ఇంద మినారతి దిమష్క యొక్క పదాల మొత్తాన్ని కూడినచో 14వ శతాబ్దము అని తెలుస్తుంది. అదే విధముగా మసీహ్ మౌవూద్ మరియు ఇమాం మహ్దీ అనే వైభవోపేతమైన ఆధ్యాత్మిక స్థానంలో అవతరించునట్టి వ్యక్తి పేరు మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అని ఆయా పదాల కూడిక ద్వారా కూడ 13వ శతాబద్దపు కాలమని తెలుస్తుంది. సయ్యదినా హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం కూడ 12 మంది సంఘసంస్కర్తల తరువాత ఈసా అవతరణ కోసం 13వ శతాబ్దం నిర్ణయించబడిందని తెలిపారు.

శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: "13వ శతాబ్దపు చివరి రోజులు ముగిసి, 14వ శతాబ్దపు ప్రారంభ కాలం మొదలుకాగానే అల్లాహ్ తాలా దైవవాణి ద్వారా ఈ 14వ శతాబ్దపు సంఘసంస్కర్తవు నీవే అని నాకు తెలిపాడు. "

(కితాబుల్ బరియ్యా, పుట 168)

మరల వారు ఇలా తెలిపారు. "దేవుని పవిత్రమైన, పరిశుద్ధమైన దైవవాణి ద్వారా నాకు తెల్పిన దేమనగా, నేను అతని వైపు నుండి మసీహ్ మౌవూద్ మరియు మహ్దీయే మౌవూద్‌గా అదే విధముగా అంతర్గత, బహిర్గతల విభేదాలకు ధర్మకర్తగా అవతరించాను. నాకు పెట్టబడిన మసీహ్ మరియు మహ్దీ అనే ఈ రెండు పేర్లను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారే నాకు నామకరణం చేశారు. మరల అల్లాహ్ తాలా కూడ తన దైవవాణి ద్వారా నాకు ఈ పేరునే పెట్టాడు. అంతేగాకా నేటి కాలపు పరిస్థితులు కూడ నాకు ఈ పేరుయే అనుకూలమైనదని నిర్ణయించాయి. (అర్బయీన్ భాగం 1, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 343-346)

నేను నీటిని. ఆకాశం నుండి సమయానికి వచ్చాను.

నేను దైవ తేజస్సును. నాతోనే ఉషోదయం మొదలైనది.

(బరాహీనే అహ్మదియ్య భాగం 5, రూహాని ఖజాయిన్ సంపుటి 21, పుట 145)

శ్రోతలారా! దైవ ప్రవక్తలు ప్రపంచానికి వచ్చినప్పుడు వ్యతిరేకులు దైవ ప్రవక్తలను హేళన చేస్తుంటారు. వారి సత్యతను అనుమానిస్తుంటారు. పైగా అల్లాహ్ సంకేతాలను ప్రదర్శించమని కోరుతుంటారు. అప్పుడు అల్లాహ్ తాలా యొక్క పౌరుషం ఉప్పొంగుతుంది. అతడు తన ప్రవక్తలు మరియు అవతార పురుషుల సత్యతను ప్రపంచంలో చాటడానికి అసంఖ్యాక సంకేతాలను బహిర్గతం చేస్తుంటాడు. తద్వారా వీరు దైవాంశ సంభోదితులే అని ప్రజలు అర్థం చేసుకుంటారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెల్పినారు: "అల్లాహ్ తాలా తన జీవవాక్కు ద్వారా స్వయముగా నాకు తెల్పిన విషయమేమనగా, నాతో అతడు ఇలా అన్నాడు. నీవు దేవుని వైపు నుండే అవతరించావని మేము ఎందుకు విశ్వసించాలని ఒకవేళ వీరు నిన్ను ప్రశ్నిస్తు నీకు సమస్యలను సృష్టించినచో నీవు వారితో ఇట్లనుము. అతని ఆకాశ సంకేతాలే నా నిదర్శనాలు. దుఆలు ఆమోదించబడుతాయి. సమయానికి ముందే జరుగబోవు సంఘటలను గూర్చి తెల్పడం జరుగుతుంది. దేవుని తప్ప మరెవరికి తెలియని ఎన్నో విషయాలను అతడు సమయాని కంటే ముందే నాకు తెల్పుచున్నాడు. ఇది గాకుండా మరొక సంకేతమేమనగా, ఒకవేళ ఎవరైన ఈ విషయాలలో నాతో పోటీ పడదలచినచో ఉదాహరణకు ఏదేని దుఆ ఆమోదించబడడం, సమయానికి ముందే ఆ దుఆ ఆమోదించబడినట్లు తెల్పడం, మానవ మేథస్సుకు అతీతమైన గోప్యమైన విషయాలను గూర్చి తెల్పడం వంటి వాటిలో పోటిపడినచో వారు ఆసియా ఖండపు వారైనా, పశ్చిమా దేశాల వారైన వారు ఓడిపోతారు. ఇవి నాకు అనుగ్రహించినటు వంటి రెండు అద్భుత సంకేతాలు. " (జమీమా రిసాల గవర్నమెంట్ అంగ్రేజీ మరియుజిహాద్, రూహానిఖజాయిన్ సంపుటి 17, పుట 29,30)

మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు: నా దేవుడు భూమ్యాకాశములకు అధిపతి. నేను అతని సాక్షిగా తెల్పుచున్నాను. నేను అతని వైపు నుండి అవతరించినవాడిని. అతడు తన సంకేతాల ద్వారా నా సాక్ష్యాన్ని బలపరుస్తున్నాడు. ఈ ఆకాశ సంకేతాలలో ఒకవేళ ఎవరైన నన్ను ఓడించినచో నేను అసత్యుడను. దుఆల ఆమోదంలో ఒకవేళ ఎవరైన నాకు సమానంగా నిలిచిన కూడ నేను అసత్యుడను. ఖుర్ఆన్ యొక్క విశిష్టతలను తెల్పు విషయంలో ఒకవేళ ఎవరైన నాతో సమానంగా వర్ణించినచో నేను అసత్యుడను. నా ద్వారా బహిర్గతమవుచున్న దేవుని ఆధిక్యతతో కూడిన రహస్యాలు మరియు గోప్యతలను ఒకవేళ ఎవరైన బహిర్గపర్చినచో నేను దేవుని నుండి అవతరించిన వాడిని కాదు. ......... దేవుని పరిశుద్ధ దైవవాణి ద్వారా గోప్య అంశాలు నాపై తెరువబడుచున్నాయని, మహత్యములు నా ద్వారా ప్రదర్శించబడుతున్నాయని మాత్రమే నేను తెల్పడం లేదు. ఎవరైతే తమ మనస్సును పవిత్రం చేసుకొని, అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల స్వచ్ఛమైన అభిమానాన్ని కల్గియుండి, నన్ను అనుసరిస్తారో వారు కూడ దేవుని అనుగ్రహాలను పొందుతారు అని కూడ తెల్పుచున్నాను. కాని గుర్తుంచుకోవలసిన విషయమేమనగా వ్యతిరేకుల కొరకు ఈ ద్వారము మూయబడింది. ఒకవేళ వారి కోసం మూయబడనిచో వారు ఈ ఆకాశ సంకేతాల విషయంలో నాతో పోటీ పడవచ్చును. ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా వారు ఏ మాత్రం పోటీ పడలేరు. ఇదే ఇస్లాం యొక్క వాస్తవికత మరియు నా సత్యతకు ఒక సజీవ నిదర్శనం. "

(అర్బయీన్ సంఖ్య 1, రూహానీ ఖజాయిన్ సంపుటి 17, పుట 343-346)

హుజూర్ (అ) మరల ఇలా తెలిపారు: ఈ భవదీయుడు సత్యవంతుడు అని తెల్పుటకు 5వ సంకేతం ఏమిటనగా, నేను నా దైవ స్వప్నాల దృష్ట్యా, దైవవాణుల పరిజ్ఞానం దృష్ట్యా ముసల్మానులందరిపై ఆధిక్యతను సాధించాను అని నాకు తెల్పడం జరిగింది. కావున వారిలో దైవవాణులు పొందువారు నాతో పోటీ పడవలెయును. అప్పుడు ఒకవేళ దైవసహాయ సహకారాలు, దైవానుగ్రహాలు, ఆకాశ సంకేతాలలో వారు నాపై ఆధిక్యతను సాధించినచో, దానిని నేను తిరస్కరించినచో వారు నన్ను కోసివేయుటకు సిద్ధముగా ఉన్నా కూడ అది నాకు సమ్మతమే అవుతుంది.

(ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 5, పుట 340-348)

శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

(1) అల్లాహ్ నాకు ఖుర్ఆన్ జ్ఞానాన్ని ప్రసాదించాడు.

(2) అల్లాహ్ నాకు ఖుర్ఆన్ భాషలో ప్రావీణ్యతను అనుగ్రహించాడు.

(3) అల్లాహ్ అందరి కంటే ఎక్కువగా నా దుఆలను ఆమోదించాడు.

(4) అల్లాహ్ నాకు ఆకాశ సంకేతాలను అందించాడు.

(5) అల్లాహ్ నాకు భూమండలపు సంకేతాలను అందించాడు.

(6) నాతో పోటి పడేవారు ఎవరైనా సరే ఓడిపోతారు అని అల్లాహ్ నాకు తెల్పినాడు.

(7) నీ అనుచరులు ఎల్లప్పుడు సత్య నిదర్శనాల ద్వారా ఇతరులపై విజయాన్ని సాధిస్తారని, ప్రపంచంలో వారు మరియు వారి పిల్లలు గొప్ప గొప్ప గౌరవ ప్రతిష్టలను పొందుతారని, తద్వారా అల్లాహ్ వైపుకు వచ్చువారు ఎన్నడు నష్టపోరని తెలుసుకుంటారని అల్లాహ్ తాలా నాకు శుభవార్తను అందించాడు.

(8) ప్రళయ దినం వరకు మరియు ఈ భూమండలం కొనసాగినన్ని రోజులు నీ శుభములను బహిర్గతం చేస్తాను, ఎంతగా అనగా చక్రవర్తులే నీ వస్త్రముల నుండి శుభములను అన్వేషించెదరు అని అల్లాహ్ తాలా నాతో వాగ్దానం చేశాడు.

(9) అల్లాహ్ తాలా 20 సంవత్సరాల క్రితమే నాకు ఈ శుభవార్తను ఇచ్చాడు. నిన్ను తిరస్కరిస్తారు, ప్రజలు నిన్ను స్వీకరించరు. కాని నేను నిన్ను స్వీకరిస్తాను. చాలా గొప్పగా నీ సత్యతను బహిర్గతం చేస్తాను.

(10) అల్లాహ్ నాతో ఈ విధముగా వాగ్దానం చేశాడు. నీ శుభములను మరల బహిర్గతం చేయుటకు నీ నుండియే, నీ సంతానం నుండే ఒక వ్యక్తిని నిలబెడుతాను. అతనిలో నేను పవిత్రాత్మను నింపుతాను. అతడు పరిశుద్ధతను కల్గినవాడై, అల్లాహ్ తో చాలా పవిత్రమైన అనుబంధాన్ని పెంచుకొనువాడై ఉండును. అతడు సత్యాన్ని ప్రకటించువాడై ఉండును. ఎంతగా అనగా అల్లాహ్యే ఆకాశం నుండి దిగి వచ్చినట్లుగా అనిపించును. వ తిల్క అష్రతున్ కామిలతున్ . చూడండి ఆ కాలం సమీపంలోనే ఉన్నది. అల్లాహ్ తాలా ఈ జమాఅత్కు ఈ ప్రపంచంలో చాలా ఆధారణను కల్పించును. విస్తరింపజేయును. ఈ జమాఅత్ తూర్పు, పడమర, ఉత్తర, దక్షణ దిక్కులలో వ్యాపించును. ప్రపంచంలో ఇస్లాం అనగా ఈ జమాఅత్నే గుర్తు చేసుకుంటారు. ఇవన్నియు మానవుని మాటలు కావు. ఇవి దేవుని వాక్యములు. అతనికి అసాధ్యమైనది ఏదియు లేదు. (తోహఫ గోల్డవియా, రూహాని ఖజాయిన్సంపుటి 17, పుట 181-182)

శ్రోతలారా! సమయం తక్కువగా ఉండడం వలన సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ (అ) తెల్పిన10 సంకేతాలలో ఒక ఆకాశ, మరొక భూమండలపు సంకేతాన్ని మరియు సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దుఆల ఆమోదపు ఒక సంకేతమును ఖుర్ఆన్ కరీం ఆధారముగా మీ ముందు ప్రస్తావించెదను.

ఆకాశ సంకేతము: శ్రోతలారా! పవిత్ర ఖుర్ఆన్లో ప్రళయ దినమును గూర్చి పేర్కొనబడిన సంకేతాలలో ఒక సంకేతము సూర్యచంద్రులకు గ్రహణం తెల్పుచున్నాడు.

يَسْأَلُ أَيَّانَ يَوْمُ الْقِيَامَةِ ۔ فَإِذَا بَرِقَ الْبَصَرُ ۔ وَخَسَفَ الْقَمَرُ ۔ وَجُمِعَ الشَّمْسُ وَالْقَمَرُ ۔ يَقُولُ الْإِنْسَانُ يَوْمَئِذٍ أَيْنَ الْمَفَرُّ (القیامۃ 7 تا 10)

అనువాదం: ప్రళయ దినం ఎప్పుడు వస్తుంది ? అని వ్యతిరేకులు ప్రశ్నించెదరు. మేము దాని సంకేతమును తెల్పుచున్నాము. కన్నులు తేలాడినప్పుడు అనగా మానవుడు ఆయోమయో స్థితికి గురయ్యే ఘటనలు జరిగినప్పుడు. చంద్రునికి గ్రహణం పట్టినప్పుడు, మరల సూర్య చంద్రులకు గ్రహణం పట్టినప్పుడు. అనగా ఒకే మాసంలో చంద్ర గ్రహణం తరువాత సూర్యునికి గ్రహణం పట్టును. ఆ సమయంలో మానవుడు ఈ సంకేతం నుండి పారిపోవడానికి మార్గం ఎక్కడున్నది? అని ఆలోచించును.

హజ్రత్ నాసిర్ అలైహిస్సలాం ఇంజీల్లో చివరి కాలంలో అవతరించునట్టి తనను పోలిన అవతారుని సంకేతాలలో ఒక సంకేతముగా " సూర్యుడు చీకటి మయమగును, చంద్రుడు తన కాంతిని ప్రకాశింపజేయడు" అని తెల్పినాడు. (మతాయి, భాగం 24, పుట 30) ఇతర పదాలలో సూర్యునికి, చంద్రునికి ఆ కాలంలో గ్రహణం పట్టును అని అర్థం.. .....

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

సహి దారే ఖుత్నిలో ఒక హదీస్ గలదు. ఇమాం ముహమ్మద్ బాఖీర్ గారు ఇలా తెలిపారు:

إِنَّ لِمَهْدِيِّنَا آيَتَيْنِ لَمْ تَكُونَا مُنْذُ خَلْقِ السَّمَوَاتِ وَالْأَرْضِ تَنْكَسِفُ الْقَمَرُ لِأَوَّلِ لَيْلَةٍ مِنْ رَمَضَانَ وَتَنْكَسِفُ الشَّمْسُ فِي النِّصْفِ مِنْهُ وَلَمْ تَكُونَا مُنْذُ خَلَقَ اللّٰهُ السَّمَوَاتِ وَالْأَرْضَ

(దారే ఖుత్ని, కితాబుల్ ఈదైన్, బాబ్ సిఫతు స్సలాతుల్ ఖుసూఫ్)

అనువాదం: అనగా మా మహ్దీ కోసం రెండు సంకేతాలున్నాయి. అల్లాహ్ తాలా ఈ భూమ్యాకాశములు సృష్టించినప్పటి నుండి ఎప్పుడు కూడ ఎవరి కోసం ఈ సంకేతాలను బహిర్గతం చేయలేదు. వాటిలో ఒక సంకేతం మహ్దీ మౌవూద్ కాలంలో రమజాన్ మాసంలో చంద్రునికి దాని గ్రహణ రోజులలో మొదటి రోజున గ్రహణం పట్టును. అనగా 13 తేదిన, అదే విధముగా సూర్యునికి దాని గ్రహణ రోజులలో మధ్య రోజున గ్రహణం పట్టును. అనగా అదే రమజాన్ మాసంలోని 27వ రోజున. ఇలాంటి సంఘటన ఈ భూమండలం పుట్టినప్పటి నుండి ఏ సందేశహరుని కోసంగాని, ఏ ప్రవక్త కోసం గాని ఎన్నడు బహిర్గతం కాలేదు. కేవలం మహ్దీయే మౌవూద్ కాలంలోనే అది బహిర్గతం అవుతుంది. అప్పటి ఆంగ్ల మరియు ఉర్దూ వార్త పత్రికలతోపాటు అనేక మంది అనుభవజ్ఞులు ఈ ఆంశానికి సాక్ష్యంగా ఉన్నారు. అనగా ఇవి నా కాలంలోనే బహ్గితమయ్యాయి. బహిర్గతమయ్యి కూడ 12 సంవత్సరాలు గడిచాయి. ఈ విధమైన సూర్య చంద్ర గ్రహణాలు రమజాన్మాసంలో బహిర్గతమైయ్యాయి......... అంతేగాక ఈ గ్రహణాల సమయంలో ఈ భూమండలంపై మహ్దీ మౌవూద్గా వాగ్దానం చేసింది నేను ఒక్కడినే. మరెవ్వరు లేరు. నా వలే మరెవరు కూడ ఈ గ్రహణాలను తమ మహ్దీయ్యత్కు సంకేతముగా ప్రకటించలేదు. ఉర్దూ, అరబి మరియు ఫారసీలో వందలాది ప్రకటనలు, సంచికలను ప్రచురించి ప్రపంచంలో పంచిపెట్టలేదు. అందుకే ఈ ఆకాశ సంకేతం నా కోసమే బహిర్గతమైనది. ...... ఇది అత్యంత వైభవోపేతమైన సంకేతము. నాకు పూర్వం వేలాది మంది ఉలమాలు, ముహద్దిస్‌లు ఈ ఘటన సంభవించునని ఎదురు చూశారు. మెంబర్‌లపై నిలబడి ఏడుస్తూ ఈ సంకేతాన్ని గుర్తు చేసేవారు.

(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 202-205)

మరల ఇలా తెలిపారు:

ఈ భవిష్యవాణి 4 ప్రత్యేకతలను కల్గియున్నది. (1) అనగా చంద్రునికి దాని నిర్ణిత రాత్రులలో మొదటి రాత్రి గ్రహణం పట్టును. (2) సూర్యునికి దాని నిర్ణిత రోజులలో మధ్య రోజున గ్రహణం పట్టును. (3) అది రమజాన్ నెల అయి ఉండాలి. (4) ప్రకటన కర్త ప్రకటించి ఉండాలి. అతనిని తిరస్కరిస్తుండాలి. కావున ఈ అత్యంత వైభవోపేతమైన భవిష్యవాణిని తిరస్కరించినచో ఇందుకు ఉదాహరణను ప్రపంచంలో మరెక్కడైన చూపించుము. (తోహఫ గోల్డవియా, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 136)

శ్రోతలారా! మరొక హదీస్‌లో ఈ విధముగా గలదు. ఇన్న శ్శంష తన్‌కుసుపు మర్రతైని ఫి రమజాన్ అనగా రమజాన్ నెలలో రెండు సార్లు గ్రహణం పట్టును. అనగా అల్లాహ్ తాలా ఇమాం మహ్దీ కొరకు రెండు సార్లు ఈ సంకేతాన్ని బహిర్గతం చేయును.

(ముఖ్తసర్ తజ్‌కిర ఖర్తబి పుట 148 అల్ ఖతబు అమర్ బాని అబ్దుల్ వహ్హాబ్ షోఅరాని రహ)

శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు:

" మరొక హదీస్‌లో ఈ విధముగా గలదు. ఈ గ్రహణం రెండు సార్లు రమజాన్ మాసంలో పూర్తి గావించబడింది. మొదటి సారి మన ప్రాంతంలో రెండవసారి అమెరికాలో. రెండు సార్లు హదీస్‌లో పేర్కొన్నట్లుగానే ఆయా నిర్ణిత తేదిలలోనే గ్రహణం పట్టింది. ఈ గ్రహణ సమయంలో ఈ భూమండలం మొత్తం మీద వాగ్దాత మహ్దీగా ప్రకటన చేసింది నేను ఒక్కడినే. నా వలే మరెవరు కూడ ఈ సంకేతాన్ని తన వాగ్దాత సంకేతముగా చూపిస్తూ అరబి, ఫారసి, ఉర్దూలో వందలాది ప్రకటన ప్రతులను గాని సంచికలను గాని ప్రచురించలేదు. అందుకే ఈ ఆకాశ సంకేతం నా పక్షంలోనే వెలువడింది. ఇందుకు చెందిన మరొక ఆధారమేమనగా, ఈ సంకేతం బహిర్గతం కావడానికి ముందే అల్లాహ్ తాలా ఈ సంకేతాన్ని గూర్చి ఒక గొప్ప సంకేతం బహిర్గతం అవుతుందని తెలిపాడు. ఈ విషయాన్ని బరాహీనే అహ్మదియ్యాలో పొందుపర్చడం జరిగింది. పైగా ఈ సంకేతం బహిర్గతం కావడానికి ముందే లక్షలాది మంది ప్రజల వరకు సమాచారం అందినది. " (హఖీఖతుల్ వహి, పుట 195)

శ్రోతలారా! మహ్దీకి గాకుండా మరెవరి కోసం ఈ సంకేతం బహిర్గతం కాలేదు. ఈ సంకేతం ఎంత గొప్పదనగా ఇందులో మానవ ప్రమేయం ఏమాత్రం లేదు. ఇది కేవలం అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక శక్తి, మహత్యం మరియు ఆకాంక్ష వలనే బహిర్గతమైనది. అల్లాహ్ తాలా ఎప్పుడైనా ఒక అసత్య ప్రకటన దారుడి కోసం ఇలాంటి సంకేతాన్ని బహిర్గతం చేయగలడా? అది కూడ రెండుసార్లు. ప్రపంచ మొత్తం మీద సత్య నిదర్శనాన్ని బహిర్గతం చేయడం కోసం అల్లాహ్ తాలా ఈ సంకేతాన్ని బహిర్గతపర్చినాడు. మొదటి సారి ఆసియా దేశాలలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం హిజ్రి 1311లో, అనగా 1894వ సంవత్సరంలో రమజాన్ మాసపు నిర్ణిత తేదిలలో చంద్రునికి మరియు సూర్యునికి గ్రహణం పట్టినది. చంద్రునికి రమజాన్ మాసపు 13వ తేదిన అనగా మార్చి 21వ తేదిన, సూర్యునికి రమజాన్ మాసపు 28వ తేదిన అనగా ఏప్రిల్ 4 శుక్రవారం రోజున గ్రహణాలు పట్టాయి. ఈ గ్రహణంను గూర్చి 1894నాటి క్యాలేండర్ గాకుండా, ఆజాద్ పత్రిక మరియు సివిల్ ఎండ్ మిలిటరి గెజిట్‌లో కూడ ప్రచురించారు. రెండవసారి తదుపరి సంవత్సరం అమెరికాలో 1895లో రమజాన్ మాసంలో గ్రహణం పట్టింది. ఈ గ్రహణం ఖాదియాన్‌లో స్పష్టముగా కనబడలేదు. భూమండలం యొక్క పశ్చిమ ప్రాంతాలలో స్పష్టముగా కనిపించింది. మార్చి 11 1895లో చంద్రునికి గ్రహణం పట్టగా, 26 మార్చి 1895లో సూర్యునికి గ్రహణం పట్టింది. ఆ గ్రహాలు పట్టిన సమయంలో కూడ ఖాదియాన్‌లో రమజాన్ మాసపు తేదీలు 13 మరియు 28గానే కొనసాగాయి.

ఓ ప్రియులారా! అవతరించవలసిన వ్యక్తి అవతరించాడు.
ఈ గోప్యతను మీకు సూర్యచంద్రులు కూడ తెలిపాయి.
ఓ ఆకాశం! నీవు నా కొరకు ఒక సాక్ష్యాన్ని ఇచ్చావు.
సూర్యచంద్రులు కూడ నా కోసం అంధాకారంలోకి వెళ్ళాయి.

శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి సత్య నిదర్శనం కోసం ఎంతో గొప్ప మరియు వైభవోపేతమైన సంకేతం మానవ ప్రమేయం లేకుండానే దైవ శక్తితో ఎంతో తేజస్సుతో బహిర్గతమైనది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అవతరణ సమయంలో అనేక నక్షత్రాలు నేలరాలిపోయాయి. అల్ జిన్న్ అధ్యాయంలో అల్లాహ్ తాలా ఈ విషయాన్ని గూర్చి సాక్ష్యాన్ని కూడ ఇచ్చాడు. ఆ చర్యను జిన్నాతుల చర్యగా పేర్కొన్నాడు. వ అన్నా లమస్‌నా స్సమాఅ ఫవజద్‌నాహా ములిఅత్ హరసన్ షదీద్ వ్వ షుహుబాన్ వ్వ అన్నా కున్నా నఖ్ఉదు మిన్‌హా మఖాఇద లిస్సమ్ఇ ఫమన్ య్యస్‌తమిఇల్ ఆన యజిద్‌లహు షిహాబన్ ద్రసదన్ అనగా మేము ఆకాశం మొత్తాన్ని తిరిగి చూశాము. దానిని కాపాల దారులతో అనగా దేవదూతలతో మరియు అగ్ని కణాలతో నిండి ఉండడాన్ని చూశాము. మేము ముందుగా గోప్య విషయాలను తెలుసుకోవడానికి ఆకాశం మొత్తంను తిరిగి చూశాము. ఇప్పుడు మేము ఆ విషయాలను తెలుసుకోవాలని చూస్తుండగా అక్కడ అగ్ని కణాలు కనిపిస్తున్నాయి. అవి మాపై పడుచున్నాయి. ఈ సూక్తులను బలపర్చునట్టి అనేక హదీస్‌లు కూడ గలవు. బుఖారి, ముస్లిం, అబూదావూద్, తిర్మిజి, ఇబ్నేమాజా వంటి అన్నింటిలో ఈ హదీస్‌లను పొందుపర్చినారు. నక్షత్రాలు షైతాన్‌లను త్రిప్పి కొట్టడం కోసమే రాలుతుంటాయి. ఇమాం అహ్మద్ ఇబ్నే అబ్బాస్ ఈ విధముగా ఉల్లేఖించారు. అగ్ని గోళాలు మూర్ఖత్వపు కాలంలో కూడ రాలిపడేవి. కాని అవి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ కాలంలో అధికముగా రాలిపడ్డాయి. వాటిని చూసి తాయిఫ్ ప్రజలు చాలా భయభ్రాంతులకు గురయ్యేవారు. ఆకాశ వాసులలో విభేధాలు వచ్చి ఉండవచ్చునని భావించేవారు. ఆ సమయంలో ఒకరు ఇలా అన్నారు. శ్రద్ధగా పరీక్షించి చూడండి. నక్షత్రాలు వాటి స్థానాల నుండి కదిలినట్లు కనిపించినచో ఆకాశ వాసులపై ఏదో విపత్తు వచ్చిపడిందని అర్థం. లేనిచో ఆకాశంలో కనిపించే ఈ సంకేతాలు ఇబ్నే అబూ కబషా కొరకే బహిర్గతం అవుతున్నాయని అర్థం అని అన్నాడు. ( ఆ ప్రజలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను వ్యంగంగా ఇబ్నే అబి కబషా అని పిలిచేవారు) మొత్తానికి అరబ్ ప్రజల మనస్సులో ప్రపంచంలో ఒక ప్రవక్త అవతరించినప్పుడు లేదా ఒక మహోన్నత వ్యక్తి జన్మించినప్పుడు అధికముగా నక్షత్రాలు రాలిపోతాయనే విషయం నాటుకపోయింది. ఆ కారణం చేతనే వారి ఆలోచనలను అనుసరించి అల్లాహ్ తాలా అరబ్‌లో నక్షత్రాలు రాలిపోయే విషయాన్ని గూర్చి ప్రమాణం చేశాడు. దాని భావమేమనగా, స్వయముగా మీరు మరియు మీ జ్యోతిష్యులు కూడ అధిక సంఖ్యలో నక్షత్రాలు రాలిపోవడాన్ని ప్రవక్తలు లేదా సంస్కర్తల అవతరణగా భావించేవారు. కాని మరి ఈ విషయంలో మీరు ఎందుకు తిరస్కరిస్తున్నారు?.

శ్రోతలారా! ఇంజీల్‌లో కూడ ఈ విషయాన్ని గూర్చి గలదు. అనగా మసీహ్ నక్షత్రాలు రాలిపోయిన తరువాత అవతరించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు మన ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి సంపూర్ణ ప్రతిచాయ రూపంలో అవతరించారు. అందుకే అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం

సత్య నిదర్శనం కోసం నక్షత్రాలు రాలిపోవడంను సంకేతముగా పేర్కొన్నాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు.

నాకు గుర్తున్న విషయమేమనగా, నేను అవతరించబడిన మొదటి రోజులలో నాపై ఈ దైవ వాణి అవతరించినది. ఈ దైవవాణి బరాహీనే అహ్మదియ్యలోని 238వ పుటలో పొందుపర్చడం జరిగింది. యా అహ్మద్ బారక ల్లాహు ఫీక మా రమయిత ఇజ్ రమయిత వలాకిన్నల్లాహ రమా అర్రహ్మాను అల్లమల్ ఖుర్ఆన్. లితున్‌జిర ఖౌమన్ మ్మా ఉంజిర ఆబాఉహుం వలితస్‌తబీన సబీలుల్ ముజ్‌రిమీన ఖుల్ ఇన్ని ఉమిర్‌తు వ అనా అవ్వలుల్ మూమినీన్. అనగా ఓ అహ్మద్! అల్లాహ్ తాలా నీకు శుభములను అందించాడు. నీవు నడిపిస్తున్న దానిని నీవు నడిపించడం లేదు. అల్లాహ్ తాలా నడిపిస్తున్నాడు. అతడే నీకు ఖుర్ఆన్ విజ్ఞానాన్ని నేర్పించాడు. తద్వారా ఎవరి తండ్రులు, తాతలు భయపెట్టబడలేదో వారిని నీవు భయపెట్టుము. తద్వారా నేరస్థుల దారులు కూడ తెరుచుకుంటాయి. అనగా సత్పురుషులు వేరు అవుతారు, దుష్టులు, దుర్మార్గులు వేరు అవుతారు. నేను అవతారునిగా వచ్చాను. నేను మొట్టమొదటి విశ్వాసిని అని నీవు ప్రజలకు తెల్పుము. ఈ దైవవాణి తరువాత ఎన్నో రకాల సంకేతాలు బహిర్గతం కావడం ప్రారంభమైనాయి. ఈ క్రమంలోనే 28 నవంబర్ 1885 రాత్రి వేళ అనగా 28 నవంబర్ 1885 తేదికి ముందు వచ్చిన రాత్రి వేళలో ఆకాశంలో నక్షత్రాలు ఆటలు ఆడినట్లు కనిపించాయి. అలాంటి దృశ్యాలను నేను నా జీవితంలోఎన్నడు చూడలేదు. ఆకాశంలో వేలాది అగ్ని కణాలు ఒక వైపు నుండి మరోవైపు ప్రయాణిస్తున్నాయి. దానిని వర్ణించుటకు ప్రపంచంలో ఏ ఉదాహరణ కూడ లేదు. ఆ సమయంలో నాపై పదే పదే వమా రమయిత ఇజ్ రమయిత వలాకిన్నల్లాహ రమా అనే దైవవాణి అవతరించినట్లు గుర్తున్నది. అనగా ఆ విసరడం నక్షత్రాల చలనంతో చాలా అనుబంధంగా ఉన్నది. ఈ నక్షత్రాల పరిభ్రమణం 28 నవంబర్ 1885లో రాత్రి వేళ ఎంత విస్తృత స్థాయిలో వెలుగులోకి వచ్చిందనగా, యూరప్, ఆసియా, అమెరికా వంటి పత్రికలలో ఈ విషయంను ఎంతో ఆశ్చర్యంగా ప్రచురించారు. ఈ అద్భుత దృశ్యం అప్రయోజనమైనదని ప్రజలు భావించారు. కాని నేను మాత్రం అందరి కంటే ఎక్కువగా ఆ అద్భుత దృశ్యాన్ని చూస్తూ, దాని మాధుర్యాన్ని ఆస్వాదిస్తూ ఉన్నాననే విషయం దయామయుడైన అల్లాహ్‌కు తెలుసు. నా కన్నులు చాలా సమయం వరకు ఆ దృశ్యాలను వీక్షిస్తూనే ఉన్నాయి. నక్షత్రాల పరిభ్రమణ పరంపర సాయంత్రం వేళ నుండే ప్రారంభమైనది. ఆ దృశ్యాలను నేను ఒక్కడినే దైవవాణి ద్వారా తెలుసుకొని ఎంతో ఉత్సాహంగా చూస్తుండిపోయాను. ఎందుకనగా ఈ సంకేతం నీ కోసమే బహిర్గతం అవుతుందని అల్లాహ్ తాలా నా మనస్సుకు దైవవాణి ద్వారా తెలిపాడు.

(ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 5, పుట 103 –135 అనుబంధం)

శ్రోతలారా! ఇప్పుడు ఈ భవదీయుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్య నిదర్శనంకు చెందిన భూమండల సంకేతంను గూర్చి మీ ముందు ప్రస్తావించును. అది తావూన్ సంకేతం.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయముగా ఖుర్ఆన్ ఆధారముగా తావూన్ సంకేతమును గూర్చి ప్రస్తావించుతూ ఇలా వ్రాసారు:

“ మసీహ్ మౌవూద్ కాలంలో తప్పకుండా తావూన్ ప్రభలుతుందని దైవ గ్రంథాలలో ఎంతో స్పష్టముగా తెలియజేయడం జరిగింది. ఈ విషయాన్ని గూర్చి ఇంజీల్‌లో కూడ ప్రస్తావన గలదు. అదే విధముగా ఖుర్ఆన్ మజీద్‌లో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. వ ఇన్ మిన్ ఖర్‌యతిన్ ఇల్లా నహను ముహ్‌లికూహా ఖబల యౌమిల్ ఖియామతి అవ్ ముఅజ్జిబుహా (బనీ ఇస్రాయీల్-59) అనగా మేము ఏ నగరాన్ని కూడ ప్రళయదినానికి కొంత కాలం ముందు అనగా చివరి కాలంలో అనగా మసీహ్ మౌవూద్ కాలంలో వినాశనం చేయకుండా, శిక్షించకుండా వదిలి పెట్టలేదు. ”

(నుజూలే మసీహ్, రూహాని ఖజాయిన్, సంపుటి 18, పుట 396)

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరొక సూక్తిని ఆధారం చేసుకొని ఈ విధముగా తెల్పినారు:

“ ఇదే తావూన్. ఇదే భూ కీటకం. దీనిని గూర్చియే ఖుర్ఆన్ షరీఫ్‌లో వాగ్దానం చేయబడింది. అనగా చివరి కాలంలో మేము ఆ కీటకాన్ని బయటికి తీస్తాము. ఆ కీటకం ప్రజలలో మా సంకేతాలను విశ్వసించని వారిని కరుస్తుంది. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు.

వ ఇజా వఖఅల్ ఖౌలు అలైహిం అఖ్‌రజ్‌నా లహుం దాబ్బత మ్మినల్ అర్జి తుకల్లిముహుం అన్నన్నాస కానూ బిఆయాతినా లా యూఖినూన్ (అన్నమల్ :83) మసీహ్ మౌవూద్ ను అవతరింపజేసిన తరువాత సత్యం స్పష్టమైనప్పుడు మేము భూమిలో నుండి ఒక కీటకాన్ని బయటికి తీస్తాము. అది ప్రజలను కరుస్తూ గాయపరుస్తుంది. అందుకు కారణం వారు దేవుని సంకేతాలను విశ్వసించకపోవడం. ”

(నుజూలే మసీహ్– రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 415–146)

శ్రోతలారా! సహి ముస్లిం హదీస్‌లో ఈ విధముగా గలదు. దేవుని ప్రవక్త మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు అతని అనుచరులు శ్రద్ధను చూపుదురు. అల్లాహ్ తాలా వారి వ్యతిరేకుల మెడలలో ఒక గడ్డను (తావూన్) పుట్టించును. అది ఉదయం వరకు ఒక వ్యక్తిని చనిపోవునట్లు చేయును. (ముస్లిం సంపుటి 2, కితాబుల్ ఫతన్ ఉట 277, మిస్రి బాబ్ జికరు సిఫతుద్దజ్జాల్ వ మా మఅ రజి ముస్లిం షరఅ నూది సంపుటి2, పుట 401–402)

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇలా తెలిపారు: ఈ రోజు 6 ఫిబ్రవరి 1898 శనివారం రోజు. నేను ఒక కలను చూశాను. దేవుని దూతలు కొందరు పంజాబ్ రాష్ట్రములోని అనేక ప్రాంతాలలో ఒక నల్లటి మొక్కను నాటుచున్నారు. ఆ మొక్క చూడడానికి చాలా అసహ్యముగా ఉన్నది. నల్లగా, భయంకరముగా, పొట్టిగా ఉన్నది. ఆ మొక్కను నాటేవారిలో కొందరిని ఇది ఏం మొక్క అని నేను అడిగాను. అందుకు వారు ఇది తావూన్ మొక్క, అతి త్వరలోనే ఇది దేశ మంతట వ్యాపిస్తుంది అని సమాధానం ఇచ్చారు.

(తజ్‌కిరహ్, క్రొత్త ముద్రణ, పుట 262)

శ్రోతలారా! ఆ సమయంలో పంజాబ్‌లో ఎక్కడ కూడ తావూన్ ఆనవాళు ్ళ లేకుండెను. ఒకవేళ ఇది దేవుని నుండి కానిచో ఒక అబద్ధాన్ని నిజం చేయవలసిన అవసరం అల్లాహ్‌కు ఎందుకు వచ్చింది? కాని 1902లో అనగా భవిష్యవాణి చేయబడిన నాలుగు సంవత్సరాల తరువాత ఈ మహమ్మారి పంజాబ్ రాష్ట్రములో చాలా భయంకరముగా విస్తరించిపోయింది. కొన్ని చోట్ల ప్రతి ఇంటిలో ఒక్కరోజులోనే ముగ్గురు నుండి 4 గురు వ్యక్తులు చనిపోయేవారు. వారిని సమాధి చేయడానికి కూడ మనుషులు దొరికేవారు కాదు. కొన్ని గ్రామాలకు గ్రామాలే అంతరించిపోయాయి. మొత్తానికి చాలా ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. మానవ ప్రాణాలకు ఏ మాత్రం లెక్కలేకుండా పోయింది. అనగా ఒకరు మరొకరిని గూర్చి పట్టించుకునే స్థితిలో లేరు. ఆ రోజులలో ప్రభుత్వం ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం ప్రజలకు టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టింది. ఆ టీకాలు చాలా ప్రయోజనకరమైనవి. ప్రభుత్వం ప్రజల కొరకు ఎంతో గొప్ప కార్యక్రమాలను చేపట్టింది. అల్లాహ్ తాలా సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ (అ)ను మరియు హుజూర్ (అ) సత్య అనుచరులను ఈ భయంకరమైన మహమ్మారి నుండి కాపాడుతానని వాగ్దానం చేశాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయాన్ని గూర్చి ఇలా తెలిపారు:

ఈ ప్రభుత్వం చేపట్టిన ముందస్తు జాగ్రత చర్యలకై తీసుకున్న ప్రణాళికలలో టీకాలు చేయించాలనే ప్రణాళిక కూడ ఉన్నత మైనదనుటలో ఎలాంటి సందేహం లేదు. ఈ ప్రణాళిక ప్రయోజనాన్ని చేకూర్చిందనే విషయాన్ని ఎవరు తిరస్కరించలేరు. ప్రజా శ్రేయస్సు కోసం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అనుసరిస్తూ, ప్రజల ప్రాణాల పట్ల ప్రభుత్వానికి ఉన్న ఆవేదనను దూరం చేయవలసిన బాధ్యత ప్రజానీకంపై గలదు. కాని మేము ఎంతో వినయముగా ఈ ఉపకార ప్రభుత్వానికి చేయు విన్నపమేనగా!, ఒకవేళ మాకు ఆకాశ అడ్డంకులు లేనిచో ప్రజానీకంలో అందరి కన్న ముందు మేమే టీకాలు వేయించుకునే వారము. ఆ ఆకాశ అడ్డంకి ఏమిటనగా, నేటి కాలంలో మానవులందరికి ఒక ఆకాశ కరుణా ప్రపూర్ణ చిహ్నమును చూపించాలని అల్లాహ్ ఆశిస్తున్నాడు. కావున అతడే నన్ను ఉద్దేశించి “నీవు మరియు నీ గృహ నలు గోడల మధ్యలో ఉండు వాడు, సంపూర్ణ విధేయతతో, అనుసరణతో, స్వచ్ఛమైన నిష్టాపరతతో నీకు అంకితమైపోవు వారందరు ప్లేగ్‌వ్యాధి నుండి రక్షించబడుదురు. ఈ చివరి కాలంలో దేవుడు జాతుల మధ్య గల వ్యత్యాసములను బహిర్గతం చేసి తన చిహ్నమును ప్రదర్శించును. కాని సంపూర్ణ విధేయత చూపని వారు మీలోని వారు కారు. వారికోసం నీవు బాధ పడకుము. ఇది దైవాజ్ఞ.” అని తెలిపెను. ఈ కారణం చేతనే మాకు, మా గృహ నాలుగు గోడల మధ్య ఉన్నవారికి టీకాలు వేయించుకోవలసిన అవసరం లేదు…………అతడు నన్ను ఉద్దేశించి “సాధారణముగా ప్రజలను కుక్కల వలే మరణింప జేయునట్టి, భయభ్రాంతులకు గురి చేయునట్టి భయంకర వినాశనమును సృష్టించునట్టి ప్లేగ్ వ్యాధి ఖాదియాన్‌లో వ్యాపించదు. సహజముగా ఈ జమాఅత్‌లో ఉన్నటువంటి అహ్మదీయులందరు వారు ఎంతమంది ఉన్నను. వ్యతిరేకులకు

భిన్నముగా ప్లేగ్ వ్యాధి నుండి సురక్షితముగా ఉండెదరు. కాని తమ వాగ్దానాలపై స్థిరముగాలేని వారు, లేదా అతని విషయంలో మరేదైన అంశం రహస్యముగా నున్నచో, అలాంటి వారిని గూర్చి అల్లాహ్‌కు తెలిసినందున వారిపై ప్లేగ్ వ్యాధి తన ప్రభావంను చూపవచ్చును'' అని తెలిపెను. నిష్పత్తిదృష్ట్యా, భిన్నపుదృష్ట్యా ఈ జమాఅత్‌కే దేవుని సహాయ సహకారములు గలవని, తన ప్రత్యేక కరుణతో సాటి లేని విధముగా అతడు వారిని రక్షించినాడనే విషయాన్ని చివరికి వివేకవంతులు ఆశ్చర్యముతో అంగీకరించెదరు. అంతేగాకా తన ప్రత్యేక కరుణ ద్వారా వారిని కాపాడు విధానానికి మరెక్కడ ఉదాహరణ లభించదు. ఈ విషయమును తెలుసుకున్న కొందరు మూర్ఖులకు మతి పోవును, మరి కొందరు నవ్వుకొందురు, మరి కొందరు నన్ను పిచ్చివానిగా చూసేదరు. ఎలాంటి టీకాలు వేయించుకోకున్నా కూడ తన కరుణతో వారిని కాపాడే ఇలాంటి దేవుడు నిజానికి ఉన్నాడా? అని మరి కొందరు ఆశ్చర్యపోవుదురు. వారందరికి నేనిచ్చు సమాధానమేమనగా, నిస్సందేహముగా ఇలాంటి దేవుడు ఒకడు ఉన్నాడు. ఒకవేళ అతడు అట్టి స్వభావంను కల్గి లేకున్నచో అతనిని విశ్వసించువారు జీవిస్తూనే మరణించెదరు. అతడు విచిత్ర దేవుడు. అతని పవిత్ర శక్తులన్ని కూడ విచిత్రతను కల్గి ఉన్నవి. ఒకవైపు అజ్ఞాన వ్యతిరేకులను తమ మిత్రులపై కుక్కల వలే ఎగదోయును, మరోవైపు వారికి సేవలు చేయుమని దైవ దూతలను ఆదేశించును.

(కిస్తియే నూహ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 19, సంపుటి 1-3)

పైన పేర్కొనబడిన ఉపదేశంలో చేయబడిన వాగ్దానాల ప్రకారంగా తావూన్ మహమ్మారిలో ఈ ప్రత్యేకతలు ఉండాలి. అది సాధారణ మహమ్మారి నుండి వేరుగా కనిపించవలెను. అంతేగాకా అది సాధారణ మహమ్మారి కాకూడదు, దేవుని ఆగ్రహానికి గురి అయినందున ఒక పెద్ద శిక్షఅని నిరూపించబడవలెను.

1- భవిష్యవాణి చేసిన తరువాత ఈ మహమ్మారి అసాధారణము రీతిలో విస్తరించాలి.

2- పంజాబ్‌కు చెందిన ఇతర ప్రాంతాలకు భిన్నముగా ఖాదియాన్ ప్రాంతం ఈ మహమ్మారి నుండి చాలా ఎక్కువగా సురక్షితముగా ఉండాలి.

3- సాధారణముగా అహ్మదియ్య జమాఅత్ సభ్యులు ఈ మహమ్మారి నుండి ఎంత స్పష్టముగా రక్షించబడవలెననగా ఈ దృశ్యాన్ని చూసి ప్రజలు ఆశ్చర్యపోవాలి.

4- ప్రత్యేకించి ఖాదియాన్‌లోని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గృహాల సముదాయం మరియు ఆ గృహాల సముదాయంలో ఉన్న ప్రతి ఒక్కరు ఆ మహమ్మారి నుండి సురక్షితముగా ఉండాలి.

5- ఈ మహమ్మారి ఫలితముగా ప్రజలు ఎక్కువ సంఖ్యలో హుజూర్ (అ)ను విశ్వసించాలి. అలా విశ్వసించనంత వరకు ఆ మహమ్మారి ఈ దేశాన్ని వదిలి వెళ్ళకూడదు.

కావున మనం ఈ కోణంలో చారిత్రక ఆధారాలను పరిశీలించినచో ఎంతో ఆశ్చర్యమును కల్గించు విధముగా పైన పేర్కొనబడిన ప్రతి ఒక్కటి ఎంతో గొప్పగా పూర్తిగావించబడినట్లుగా మనకు కనిపిస్తుంది.

శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1898లో తావూన్‌ను గూర్చిన భవిష్యవాణి చేశారు. ఆ తరువాత 4 సంవత్సరాలకు అనగా 1902లో 28 దేశాలపై ఈ మహమ్మారి విజృంభించింది. ఈ మహమ్మారి నుండి 1913లో ప్రపంచం విముక్తిని పొందినది. ఈ మధ్యకాలంలో కేవలం పంజాబ్‌లో 22 లక్షల 50 వేల కంటే ఎక్కువ ప్రజలు తావూన్ మహమ్మారికి బలి అయిపోయారు. కాని ఖాదియాన్‌లో మాత్రం ఆ మహమ్మారి తీవ్రరూపంను దాల్చలేదు. అందుకు భిన్నముగా తావూన్‌కు గురైన వ్యక్తి ఖాదియాన్‌కు చేరుకోగా అతడు కూడ స్వస్థత పొందాడు. అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి గృహము 'అద్దార్'' ను కాపాడినాడు. హుజూర్ (అ) గృహములో ఉన్న వారందరు కాపాడబడినారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా యొక్క ఈ సంకేత వైభవాన్ని బహిర్గతం చేయుటకు తావూన్ టీకాను కూడ వేయించుకోలేదు. అంతేగాకా జమాఅత్ సభ్యులను కూడ టీకాలు వేయించుకోకూడదని కూడ ఆదేశించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తాలా వాగ్దానం పట్ల పూర్తి విశ్వాసం ఉండెను. హుజూర్ (అ) ఇలా తెలిపారు: "తావూన్ విజృంభిస్తున్న సమయంలో ఖాదియాన్‌లో కూడ తావూన్ తన ప్రభావంను చూపింది. ఈ సమయంలోనే మౌల్వీ ముహమ్మద్ అలీ ఎం.ఏ గారికి తీవ్ర జ్వరం వచ్చింది. కావున తావూన్ వచ్చి ఉండవచ్చునని వారికి భయం వేసింది. అందుకని వారు మరణించు వారి వలే వసియ్యత్ చేశారు. ముఫ్తి ముహమ్మద్ సాధిఖ్ గారికి నచ్చజెప్పారు. వారు కూడ నా గృహములోని ఒక భాగంలోనే ఉండేవారు. ఆ గృహమును గూర్చియే ఇన్ని ఉహాఫిజు కుల్ల మన్ ఫిద్దారి అనే దైవవాణి అవతరించినది. అప్పుడు నేను వారిని పరామర్శించుటకు వెళ్ళాను. వారి ఆందోళనలో, చింతనలో ఉండడాన్ని చూసి నేను వారితో ఇలా అన్నాను. ఒకవేళ మీకు తావూన్ వచ్చినచో నేను అసత్యవంతుడిని. నా వాగ్దానం కూడ అసత్యమనబడుతుంది. అలా నచ్చజెప్పిన తరువాత నేను వారి చేతిని పట్టుకొని చూశాను. ఆ సమయంలో ఎంతటి అద్భుత దృశ్యాన్ని చూశాను అనగా నేను నా చేతితో వారి చేతిని పట్టుకోగానే వారి శరీరం చల్లబడిపోయింది. జ్వరం ఆనవాళ్ళు కనిపించలేదు. ''

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 2, పుట 218)

శ్రోతలారా! తావూన్ మహమ్మారి ప్రభలుతున్న రోజులలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దుఆల ఆమోదిత అద్భుత దృశ్యంను గూర్చి కూడ వినండి. హుజూర్ (అ) ఇలా తెలిపారు:

" తావూన్ ప్రభలుతున్న రోజులలో ఖాదియాన్‌లో కూడ తావూన్ తన ప్రభావం ను చూపసాగింది. నా కుమారుడు షరీఫ్ అహ్మద్ కూడ అనారోగ్యానికి గురైనాడు. జ్వరం చాలా తీవ్రముగా పెరిగిపోతుంది. అందువలన నా కుమారుడు స్పృహ తప్పిపోసాగాడు. అలా స్పృహ తప్పినప్పుడు తన రెండు చేతులను నేలకు కొట్టేవాడు. అప్పుడు నాకు ఈ ఆలోచన వచ్చింది. మానవుడు మరణానికి అతీతుడు కాడు. కాని తావూన్ విజృంభిస్తున్న ఈ సమయంలో ఒకవేళ ఈ కుమారుడు మృతి చెందినచో శత్రువులందరు ఈ సహజ మరణాన్ని తావూన్ మరణంగా ప్రచారం చేస్తారు. దేవుని పవిత్ర దైవవాణిని అనగా ఇన్ని ఉహాఫిజు కుల్ల మన్ ఫ్దిద్దార్ అనగా "నేను నీ గృహ నలుగోడలలో ఉన్న వారందరిని కాపాడుతాను" ను తిరస్కరిస్తారు. ఈ ఆలోచన రాగానే నా మనస్సు ఎంత బాధపడిందనగా ఆ బాధను నేను పదాలలో తెలుపలేను. సుమారు రాత్రి12 గంటల సమయం అవుతుంది. అప్పటికే కుమారుడి పరిస్థితి చాలా క్లిష్టముగా మారిపోయింది. ఇది సాధారణ జ్వరముగా లేదు, ఒక విపత్తుగా కనిపించసాగింది. ఆ పరిస్థితిని నేను ఏ విధముగా వర్ణించగలను. నా మనస్సులో వచ్చిన ఆలోచనలను నేను ఏ విధముగా తెల్పగలను. పొరపాటున ఆ కుమారుడు మృతి చెందినచో దుష్టులు, సత్యనిరాకరులకు ఆరోపణలు చేయు అవకాశం చేతికి అందును. కావున ఆ స్థితిలోనే నేను వజూ చేసుకున్నాను. నమాజ్ కోసం నిలబడ్డాను. నేను నమాజ్‌లో నిలబడి ఉండగానే దుఆ ఆమోదించబడు స్థితి ఏర్పడినది. నేను నా ప్రాణాలు తన అరచేతిలో ఉన్నటు వంటి అల్లాహ్ ప్రమాణంగా తెల్పుచున్నాను. అప్పటికి నేను మూడు రకాతులే చదివి ఉండవచ్చును. నాకు ఒక దైవ స్వప్నంను చూపించడం జరిగింది. నేను ఆ దైవ స్వప్నంలో నా కుమారుడు ఆరోగ్యముగా ఉండడాన్ని చూశాను. ఆ తరువాత ఆ స్థితి కనుమరుగు అయింది. ఆ తరువాత చూడగా ఆ కుమారుడు పూర్తి స్పృహలో మంచంపై కూర్చొని ఉన్నాడు. మంచినీళ్ళు కావాలని అడుగుతున్నాడు. నేను నాలుగవ రకాత్‌ను పూర్తి చేసి, వెంటనే అతనికి మంచి నీళ్ళు అందించాను. శరీరంను చేతితో పట్టుకోగా, జ్వర లక్షణాలు కనిపించకుండా పోయాయి. బాధ, ఆందోళన, స్పృహ వంటివి పూర్తిగా మాయమైపోయాయి. కుమారుడి పరిస్థితి పూర్తిగా చక్కబడింది. ఆ దేవుని శక్తులు మరియు దుఆలు ఆమోదించబడు దేవుని అద్భుత దృశ్యాలు నా విశ్వాసాన్ని ఉత్సాహపరిచాయి.

(హఖీఖతుల్ వహీ, రూహానీ ఖజాయిన్ సంపుటి 22, పుట 86-91 అనుబంధం)

శ్రోతలారా! హజ్రత్ సాహేబ్జాదాహ్ మిర్జా షరీఫ్ అహ్మద్ రజి గారికి అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దుఆలు, శుభముల వలన చాలా ఎక్కువ వయస్సును అనుగ్రహించాడు. కేవలం వయస్సును అనుగ్రహించడమే గాకుండా వారి సంతానంలో కూడ అసంఖ్యాకమైన శుభములను కల్గించాడు. వారి రజి కుమారుడు సాహేబ్జాదాహ్ మిర్జా మన్సూర్ అహ్మద్ గారు నాజిర్ ఆలా మరియు అమీరే జమాఅత్ రబ్వాగా చాలా సంవత్సరాల వరకు సేవలందించు భాగ్యమును పొందారు. ఆ తరువాత వారి రజి మనుమడు హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారు ఐదవ ఉత్తరాధికారపు బాధ్యతలను మరియు ఆధ్యాత్మిక బాధ్యతలను చేపట్టుచున్నారు. వారు అంతర్జాతీయ్య అహ్మదియ్య జమాఅత్‌కు మన ప్రియమైన ఇమాంగా కొనసాగుచున్నారు. అల్లాహుమ్మా అయ్యద్ ఇమామన బి రూహిల్ ఖుదూస్ వ బారిక్ లనా ఫి ఉమ్‌రిహి వ అమ్‌రిహి ఆమీన్.

శ్రోతలారా! తావూన్ గూర్చి అల్లాహ్ తాలా ఈవిధముగా తెల్పినాడు. చివరి రోజులలో అతడు జాతుల మధ్య వ్యత్యాసాలను చూపించును. హజ్రత్

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 09- 16 MAR 2023 Issue No. 10 - 11.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు: ప్రాయశ్చిత్తం మరియు పాశ్చాత్తాపంలు చేయువారి నుండి తావూన్ దూరంగా ఉండును. రండి ఈ విషయంలో హ|జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి స్వచ్ఛతగల అనుచరులు హ|జత్ మౌలాన గులాం అహ్మద్ రాజీకీ రజి గారి సాక్ష్యాన్ని కూడ విందాము. వారు ఇలా తెలిపారు:

సయ్యదినా హ|జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి కాలంలో నేను గుజరాత్ నగరంలో నివసిస్తున్నాను. తావూన్ తీవ్రముగా దాడి చేస్తుంది. నేను ఉన్నటు వంటి వీధిలో ప్రతి రోజు 9 నుండి 10 మంది వరకు మరణిస్తున్నారు. మాది రెండస్థుల భవనం కావున నేను మరియు మౌల్వీ ఇలాహీ భక్ష్ రజియల్లాహ్ గారు పై అంతస్థులలో ఉన్నాము. క్రింది అంతస్థులో మౌల్వీ సాహెబ్ గారి కుటుంబ సభ్యులు ఉన్నారు. ఒకరోజు నేను కల చూశాను. అందులో పై అంతస్థులో తావూన్ కీటకాలు పుట్టు కొస్తున్నాయి. ఆ కీటకాలు వెంట్రుకల వలే పొడుగ్గా నల్లగా ఉన్నాయి. వాటిని చూసి నేను భయపడ్డాను. అవి నాతో " ఎవరైతే ప్రాయశ్చిత్తం, పాశ్చాత్తాపం చేస్తుంటారో మేము వారిని ఏమి చేయము అని అన్నాయి. అప్పుడు నేను ప్రాయశ్చిత్తం చేయసాగాను. అప్పుడు అవి నాతో చూశావా మేము నిన్ను ఏమి చేయడం లేదు అని అన్నాయి. ఆ తరువాత నేను మేల్కొని ఉదయం వేళ అహ్మదీయ మిత్రులకు ఆ కలను గూర్చి తెలుపుచూ ప్రాయశ్చిత్తం చేసుకోండి, పాశ్చాత్తాపం చేసుకోండి అని సూచించాను. అల్లాహ్ అనుగ్రహం వలన ఆ దుఆల శుభముల వలన సయ్యదినా హ|జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సంకేతాల ఆధ్వర్యంలో అల్లాహ్ తాలా గుజరాత్ నగరంలోని అహ్మదీయులందరిని ఈ మహమ్మారి నుండి అన్ని విధాలుగా కాపాడినాడు. అల్ హందులిల్లాహ్ అలా జాలిక్.

మరల వారు ఇలా తెల్పినారు: .................గుజరాత్ నగరంలో నివసిస్తున్న నేను ఒకసారి మా అత్తగారి ఇంటికి అనగా గుజ్రాన్ వాలా జిల్లాలోని పీర్కోట్ ప్రాంతానికి వెళ్ళాను. నా భార్య సోదరుడు మియాం అబ్దుల్లాహ్ ఖాన్ గారు తావూన్ విజృంభిస్తున్న ఒక గ్రామం నుండి ప్రయాణించడం వలన వారికి తావూన్ సోకింది. అహ్మదీయేతరులకు ఈ విషయం తెలియగా వారు " మిర్జా సాహేబ్ను తిరస్కరించడం వలనే తావూన్ వ్యాపించింది అని మిర్జా గారు తెలిపారు. కాని ఇప్పుడు చెప్పండి వారి ఇంటిలోనే ఈ తావూన్ ఎందుకు సోకింది?" అని ప్రశ్నించసాగారు. నేను వారి హేళనను, నవ్వులను చూడగా నాకు అవమానం అనిపించింది. అందుకని నేను చాలా దుఆలు చేశాను. ఈ క్రమంలోనే నేను రాత్రి వేళ ఒక కలను చూశాను. మా ఇంటి ప్రాంగణం తావూన్ కీటకాలతో నిండి ఉన్నది. కాని వాటి రూపాలు గుజరాత్లోని కీటకాలకు భిన్నముగా ఉన్నాయి. అనగా అవి పేలిపోయిన రంగులో, రెండు చుక్కల రూపంలో ఉన్నాయి. అప్పుడు నాకు గుజరాత్కు చెందిన కీటకాలు చెప్పిన విషయం గుర్తుకు వచ్చింది. అనగా ఎవరైతే అస్తగ్ఫార్లను చదువుతారో వారిని ఏమి చేయము అని. కావున నేను వాటి ముందు కూడ అస్తగ్ఫార్లను చదువసాగాను. అందుకు ఆ కీటకాలు నాతో " మా అదృష్టం చాలా బలంగా ఉన్నది. అందుకే అస్తగ్ఫార్లను చదివిన వారు కూడ మా నుండి తప్పించుకోలేరు" అని అన్నాయి. అప్పుడు నేను ఆశ్చర్యముతో వాటితో మరి మీ నుండి తప్పించుకోవడానికి ఏమి చదవాలి అని అడిగాను. అందుకు అవి ఎవరైతే లా హౌలా వలా ఖువ్వత ఇల్లా బిల్లాహి ఇల్ అలియుల్ అజీం ను చదువుతారో వారిని మేము ఏమి చేయకూడదని మాకు ఆదేశించడం జరిగింది అని చెప్పాయి. ఆ కల నుండి మేల్కోన్న తరువాత నేను ఉదయం వేళ మా బంధువులకు మరియు ఇతర అహ్మదీయులకు ఈ కలను వినిపించాను. మరియు లా హౌలా వలా ఖువ్వత చదవమని సూచించాను. మొత్తానికి అల్లాహ్ తాలా ఈ దుఆల శుభముల వలన మియాం అబ్దుల్లాహ్ ఖాన్ గారికి స్వస్థతను చేకూర్చినాడు. మరియు ఇతర అహ్మదీయులను కూడ సురక్షితముగా కాపాడినాడు. కాని అహ్మదీయేతరులలో అనేకులు ఈ మహమ్మారికి గురై మరణించారు.

శ్రోతలారా! తావూన్ ఏ విధముగా హ|జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పవిత్ర జమాఅత్ ను మరియు ఇతరులను వేరు చేసి చూపిందో చూడండి. అల్లాహ్ తాలా తావూన్ కీటకాలకు అహ్మదీయులను, అహ్మదీయేతరులను గుర్తించే తెలివిని ఇచ్చాడు. తావూన్ ద్వారా అల్లాహ్ తాలా జమాఅత్కు అమితమైన అభివృద్ధిని చేకూర్చినాడు. హ|జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. మన జమాఅత్ అల్లాహ్ తాలా అనుగ్రహంతో అసాధారణముగా పెరిగిపోవడాన్ని నేను గమనిస్తున్నాను. ఇందుకు కారణం కూడ తావూన్యే. కొందరు బైఅత్ చేయడం కోసం వినతులను సమర్పించారు. వారందరు తావూన్కు గురై ఇప్పుడు మేము తావూన్ బారిన పడ్డాము, ప్రాణాలతో ఉన్నచో స్వయముగా వచ్చి బైఅత్ చేస్తాము, ప్రస్తుతానికి లిఖితపూర్వకముగా బైఅత్ చేస్తున్నాము అని వ్రాసారు. తావూన్ వలన కొన్ని వేల మంది ఈ జమాఅత్లో చేరినారు. తావూన్ కొనసాగిన ఈ 7 సంవత్సరాల కాలంలో 4 లక్షల కంటే ఎక్కువ మంది బైఅత్ చేసి అహ్మదియ్యత్ను స్వీకరించారు.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 2, పుట 216)

శ్రోతలారా! అల్లాహ్ తాలా తన వాగ్దానం ప్రకారం కతబల్లాహు లా అఘ్లిబన్న అనా వ రుసులిహీ అనగా నేను మరియు నా ప్రవక్తలు ఎల్లప్పుడు విజయాన్ని సాధిస్తాము అని తెల్పినట్లుగా అల్లాహ్ తాలా నేడు కూడ అహ్మదియ్య జమాఅత్కు హ|జత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి దృఢమైన ఆధ్యాత్మిక నాయకత్వంలో రాత్రింభవళ్ళు అభివృద్ధిని అనుగ్రహిస్తూనే ఉన్నాడు. హ|జత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఒక ఉపదేశాన్ని చదివి వినిపించి ఈ ప్రసంగాన్ని ముగిస్తున్నాను. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా తెలిపారు:

" నేడు మనం 5వ ఉత్తరాధికారిత్వంతో ఖిలాఫత్ యొక్క నూతన శతాబ్ధంలోకి ప్రవేశిస్తున్నాము. ఇన్షా అల్లాహ్ తాలా ఇది అహ్మదియ్యత్ విజయానికి, అభివృద్ధికి చెందిన కాలం. నేను మీకు నమ్మకంతో తెల్పుచున్నాను. అల్లాహ్ తాలా యొక్క సహాయ సహకారాల ద్వారాలు తెరుచుకుంటున్నాయి, ఇక ముందు కూడ తెరుచుకుంటాయి. రాబోవు ప్రతి రోజు జమాఅత్ను విజయానికి దగ్గర చేయును. ........నేను దైవ దృష్టితో చూస్తు మీకు తెల్పుచున్నాను. అల్లాహ్ తాలా ఈ కాలంలో అసంఖ్యాక సహాయ సహకారాలను అనుగ్రహించును. ప్రగతి పథములో జమాఅత్ను నడిపించును. ఇన్షా అల్లాహ్. నేటి కాలంలో అహ్మదియ ప్రగతిని అడ్డుకునేవారు ఎవరు లేరు. ఖలీఫాల పరంపర కొనసాగుతూనే ఉంటుంది. ఇన్షా అల్లాహ్ తాలా అల్లాహ్ తాలా అహ్మదియ్యత్ యొక్క పాదాన్ని ముందుకు తీసుకవెళ్ళుతూనే ఉంటాడు. "(హుజూర్ అన్వర్ ప్రసంగం, ఖిలాఫత్ శతాబ్ధి ఉత్సావాల సందర్భం, 27 మే 2008, ఎక్సల్ సెంటర్ ఇంగ్లాండ్)

అల్లాహ్ తాలా మనకు ఖిలాఫత్తో పటిష్టముగా అనుసంధానమయ్యే భాగ్యాన్ని కల్పించుగాకా!, ఖిలాఫతే అహ్మదియ్య శుభములను పొందు భాగ్యాన్ని కల్పించుగాకా!. ఆమీన్.

వ ఆఖరిద్దావాన అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

**నజారత్ నషర్ వ ఇషాఅత్ వారి ప్రకటన:**

హ|జత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణుల ప్రకారము అల్లాహ్ తాలా హ|జత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాంను వాగ్దాత మసీహ్ మౌవూద్, మహ్ది మౌవూద్ గా ప్రపంచ సంస్కరణ కొరకు అవతరింపజేశాడు. కావున వారు (అ) ప్రపంచ మతములు, ధర్మములను గూరించి సరియైన మార్గదర్శనము చేస్తూ సనాతన ధర్మము గురించి కూడ వారు పలు కీలకమైన సూచనలు చేశారు. ముగింపులో సత్య ధర్మ పరిశీలనకు మూడు మార్గములను సూచించారు. ఈ పుస్తకము తెలుగు భాషలో ప్రచురించబడుతుంది. ఇందులో మొత్తం 34 పేజీలు ఉన్నాయి.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz